

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తారకరత్నకు కన్నీటి వీడ్కోలు
మహాప్రస్థానంలో ముగిసిన అంత్య క్రియలు



epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

21-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 21, పేజీలు : 12 వెల : 6.50


## మోడీకి షాకిచ్చిన మేఘాలయ ముఖ్యమంత్రి



### ఎన్నికల ర్యాలీకి అనుమతి నిరాకరణ..

**షిల్లాంగ్, ఫిబ్రవరి 20:** ప్రధాని నరేంద్ర మోడీకి మేఘాలయ ప్రభుత్వం షాకిచ్చింది. ఫిబ్రవరి 24న టురలో పిఎం సంగ్మా స్టేడియంలో నిర్వహించే ఎన్నికల ర్యాలీకి అనుమతి నిరాకరించింది. ఈ స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కాలేదని, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ కూడా అక్కడే ఉందని పేర్కొంది. ప్రధాని సభకు జనం భారీగా తరలివస్తారు కాబట్టి ఈ స్టేడియానికి ఆ సమర్థ్యం లేదని, మెటీరియల్‌కు కూడా భద్రతా ఉండదని వివరణ ఇచ్చింది.
మోడీ సభకు వేదికను మార్చుకుంటే అనుమతి ఇస్తామని మేఘాలయ క్రీడా శాఖ చెప్పింది. అలోత్‌గ్రే క్రికెట్ స్టేడియంలో ర్యాలీ నిర్వహించు కోవచ్చని పేర్కొంది. ఈ వ్యవహారంపై బిజెపి జాతీయ కార్యదర్శి ఈశాన్య రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ రితురాజ్ సిన్హా స్పందించారు. మోడీ ఎన్నికల ర్యాలీ అనుకున్న తేదీనే జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. అయితే వేదిక ఎక్కడనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. మేఘాలయ ప్రజలతో మోడీ మాట్లాడాలని నిర్ణయం తీసుకున్నాక ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. అయితే రెండు నెలల క్రితమే ప్రారంభోత్సవం జరిగిన స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కకపోవడం ఏంటని రితురాజ్ ప్రశ్నించారు.
బిజెపిని చూసి సిఎం కోన్రాడ్ సంగ్మాకు భయమే స్తోందా? అని ఎద్దేవా చేశారు. సభన జరగకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని, ఈ సారి ఎన్నికల్లో బిజెపి వేవ్ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. మేఘాలయతో పాటు నాగలాండ్‌లో ఫిబ్రవరి 27న అసెంబ్లీ ఎన్నికలు జరుగను న్నాయి. మరో రాష్ట్రం త్రిపురలో ఫిబ్రవరి 16నే ఓటింగ్ పూర్తయింది. ఈ మూడు రాష్ట్రాల ఫలితాలు మార్చి 2న వెల్లడికానున్నాయి.

# 'గ్రామకంఠం' ఇళ్లకు పట్టాలు

## ● 2078 గ్రామాల్లో డ్రోన్ సర్వే ● 205 గ్రామాల్లో 8058 మందికి ఆస్తిహక్కు పత్రాలు ● వచ్చే నెలలోనే తొలివిడత పంపిణీ: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో గ్రామకంఠం పరిధిలో ఇంటి స్థలం, ఇల్లు ఉండి ఎటువంటి హక్కు పత్రాలు లేని యాజమానులకు సిఎం జగన్ ఇచ్చిన హామీని అను సరించి ప్రయోజనం కలిగించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.వాటికి కొత్తగా యాజమాన్య హక్కుతో కూడిన ఆస్తి హక్కు ధృవీకరణ పత్రాలను జారీ చేసేందుకు సంసిద్ధమవుతుంది. దశలవారిగా ఈ ఏడాది డిసెంబరునాటికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ కంఠాల్లో సర్వే ప్రక్రియను పూర్తి చేసి ఆ పరిధిలోని ఉండే ఇళ్లు, ఇళ్ల స్థలాలకు ఆస్తి ధృవీకరణ పత్రాలు ఇస్తారు.ఇందుకు అనువుగా పంచాయతీ రాజ్‌శాఖ సిఎం జగన్ కీలకాదేశాలను అనుసరించి ప్రణాళికను సిద్ధం చేసుకుంది. వచ్చే నెల నుంచి గ్రామకంఠం భూముల్లోని ఉన్న హక్కుదారులకు ఆస్తి ధృవీకరణ పత్రాలు అందజేస్తారు. తొలి విడతలో ఇప్పటి వరకు బాపట్ల మినహా25 జిల్లాల పరిధిలోని 205 గ్రామాల్లో 80,58 మంది ఇళ్ల యాజమానులకు ఆస్తి ధృవీకరణ పత్రాలను జారీ చేసేందుకు కార్యచరణ రూపొందించింది.
ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మో హనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఆయా అంశాల్లో పంచాయతీరాజ్ అధికారుల నుంచి సిఎం జగన్ అప్డేట్ సమాచారాన్ని తీసుకుం టున్నారు. గ్రామాల్లోని ఇళ్ల యాజమానుల వారిగా ఆర్ఓఆర్ నోటిఫికేషన్ జారీ ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు అధికారుల నివేదికను అనుసరించి సిఎం జగన్ వెల్లడించారు.ఆ వెంటనే తొలి విడుతగా ఆయా గ్రామాల్లోని సంబంధిత యాజమానులకు ప్రభుత్వ ఆస్తి సర్టిఫికేట్లు జారీ చేస్తుందన్నారు.వచ్చే నెల్లో సిఎం జగన్ చేతుల మీదుగా ఈ పట్టాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు స్పష్టమైన సమాచా రాన్ని అందించారు. వైఎస్సాఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్రమంలో భాగంగా సర్వే అనంతరం గ్రామ కంఠాల్లోని ఇళ్ల సంబంధించి వాటి యాజమానులకు స్థానిక తహసీల్దార్ ద్వారా ఆస్తి ధృవీకరణ పత్రాల జారీకి గత ఏడాదే రాష్ట్ర ప్రభుత్వం సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కొత్త చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.ఈ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా 2,078 గ్రామాల్లోని గ్రామ కంఠాల్లో డ్రోన్ సర్వే పూర్త యింది. ఇందులో 987 గ్రామాల్లో డ్రోన్ సర్వే మ్యాప్ ఆధారంగా క్షేత్రసాయి పరిశీలన(గ్రౌండ్ ట్రూతింగ్) ప్రక్రియ కుడా ముగిసింది.
ఒక్కో ఆస్తికి సంబంధించి సంబంధిత యాజమాని ధృవీకరణ, తదితర ప్రక్రియలన్ని పూర్తియినట్లు సిఎం జగన్‌కు ఇచ్చిన నివేదికల్లో అధికారులు వివరించారు. సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు



(మొబైల్ ట్రైబ్యునల్స్)ను తక్షణం అమలులోకి తీసు కుని రావాలని అధికారులను ఆదేశించారు. వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రి జగన్ ఆదేశించారు. సర్వేకి సంబంధించిన ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికా రులను అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి, సంచార న్యాయశాలలు, గ్రామాల సచివాల యాల్లోనే అందుబాటులో రిజిస్ట్రేషన్లు తదితర అంశాలపై అధికారుల నుంచి ≫2

# ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం

## ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రాధాన్యం : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనమండలి అభ్యర్థుల ఎంపికలో సమతూకం,సామాజిక న్యాయం పాటించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీల ఎంఎల్‌సీ అభ్యర్దుల ఎంపికలో ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.మొత్తం 18 ఎంఎల్‌సి అభ్యర్థులకుగాను 14 మంది బిసి, ఎస్సీ, ఎస్టీల వర్గాలను ఎంపిక చేసామన్నారు.వారిలోను వర్గాల వారిగా న్యాయం చేసామన్నారు.నలుగురు ఒసి అభ్యర్దులకు ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. పదవులు పొందిన వారంతా బాధ్యతగా పనిచేయాల న్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో స్థానిక సంస్దలు, ఎంఎల్‌ఎలనుంచి, గవర్నర్ కోటాల నుంచి భర్తీ చేసేందుకు ఎంఎల్‌సి అభ్యర్థులను వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు.వారిలో 13 మంది బీసీ వర్గాలకు చెందిన వారు కాగా,ఒకరు ఎస్సీ వర్గానికి చెందిన వారు.మిగిలిన నలుగురు ఓసీ వర్గాల వారున్నారు. వారిలోను ఒక్కో సామాజిక వర్గానికి ఒక సీటు ఇచ్చారు. ఎంఎల్‌సీ అభ్యర్థులుగా ఎంపికైన వారంతా సిఎం జగన్‌ను ఆయన కార్యాల యంలో ఒక్కొక్కరుగా కలిసి ధన్యవాదుల తెలిపారు.
ఈ సందర్భంగా వారందరితో సమావేశమైన సిఎం జగన్ మాట్లాడుతూ ఎప్పుడు జరగనంతగా సామాజిక న్యాయాన్ని దేవుడి దయతో మనపార్టీలో మనం చేయ గలుగుతున్నామన్నారు.రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామ న్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతి వనాన్ని, అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు.
అంబేద్కర్ ఆశించినట్లుగానే మహిళాభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.పేద విద్యార్దులకు అక్షర సాయుధంగా ఉండే విధంగా విద్యను అంది స్తున్నామన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఉన్నత విద్యవరకు అత్యున్నత విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాముసాయిదాను తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఆరు కేటగిరీలుగా అమలు చేస్తున్న నూతన విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకుని వచ్చామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయరంగాల్లో మనం సంచలనాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు. వ్యవసాయం.వైద్యరంగాల్లో మనం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాం.గ్రామ సచివాలయ వ్యవస్థ గ్రామీణ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పు అన్నారు.ఎస్సీ,ఎస్సీ,బీసీ,మైనార్టీలకు,మహిళలకు ప్రభుత్వంలోను, మండలి ఎన్నికల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు.మరో 13,14 నెలల్లో ఎన్నికలు జరగున్నాయి. ఎంఎల్‌సి అభ్యర్థులంతా గెలిచిన తరువాత తమ నిర్దేశిత ప్రాంతాల్లో గడప,గడపకు వెళ్లి పార్టీ చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించాలన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో మనం ≫2

# 18 ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక



**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న శాసనమండలి ఎన్నికలకు పోటీ చేసే వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్దుల జాబితాను ప్రకటించారు. స్థానిక సంస్థల కోటా నుంచి 9 స్థానాలు, ఎమ్మెల్యే కోటా నుంచి 7, గవర్నర్ కోటా నుంచి రెండు స్దానాలకు పేర్లును వైరెస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామ కృష్ణారెడ్డి సోమవారం వెల్లడించారు.
సామాజిక సమీకరణలు, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్సీ అధినేత, సిఎం జగన్ ఈ పేర్లు వారిని అభ్యర్థులుగా ఖరారు చేసారని సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ సాధికా రత సాధించాలన్న లక్ష్యంతోనే జగన్ ముందుకు వెళ్తున్నారన్నారు.
వైఎస్సార్సీ నుంచి పోటీ చేసే అభ్యర్దుల వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక సంస్థల కోటా నుంచి నర్తు రామారావు (శ్రీకాకుళం), కుడిపూడి సూర్యనారాయణ (తూర్పు గోదావరి), వంకా రవీంద్రనాథ్ (పశ్చిమగోదావరి), కవురు శ్రీనివాస్ (పశ్చిమగోదావరి), మేరుగు మురళీధర్ (శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లా), సిపాయి సుబ్ర హ్మణ్యం (చిత్తూరు), పొన్నపు రెడ్డి రామసుబ్బా ≫2






## ఎస్పీ కార్యాలయం ముందే తల్లీ కుమారుల ఆత్మహత్యా యత్నం

**కడప క్రైం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తమను తమ కుటుంబ సభ్యులను తాళ్లప్రొద్దుటూరులో పనిచేస్తున్న హోంగార్డు తిరుపాల్ కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడడంతో పాటు మానసికంగా వేధిస్తున్నాడంటూ రైల్వే కొండా పురం బుక్కపట్నం గ్రామానికి చెందిన రొద్దంగాళ్ల చిన్న బాలయ్య(35), అతని తల్లి మేరి, భార్య, అతని పిల్లలు సోమవారం స్థానిక పోలీసు కార్యాలయం ఆవరణలో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలోకి సోమవారం ఓ కుటుంబానికి చెందిన ఆరుగురు సభ్యులతో పాటు వచ్చారు. కుమారుడు చిన్నబాలయ్య, అతని తల్లి మేరీ కిరోసిన్ శరీరంపై పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా అక్కడే విధులను నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది వారిని అడ్డుకున్నారు. నీళ్ల పోసి వారి ప్రయత్నాలను విరమింపజేశారు. వెంటనే వారిరువురిని ఎస్పీ అన్బురాజన్ వద్దకు తీసుకె ళ్లారు. ఆయన ఆదేశాల మేరకు మొదట కడప శివార్లలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తర లించారు. బాధితుడు చిన్న బాలయ్య మీడియాతో మాట్లాడారు. తాను కొండాపురం మంలం సుగుమంచిపల్లెలో నివాసం ఉంటా నని, తమకు కేటాయించిన స్థలాన్ని చూసుకు నేందుకు ఈనెల 12న తాను వెళ్లిన సమ యంలో ఆ ప్రాంతంలో విధులను నిర్వహిస్తున్న హోంగార్డు తిరుపాల్, ≫2

## టిడిపి కార్యాలయంపై వంశీ అనుచరుల వీరంగం

### రాళ్ల దాడిలో గన్నవరం సిఐకి గాయాలు



టిడిపి కార్యాలయం ఆవరణలో కారుకు నిప్పు పెట్టిన దృశ్యం

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉండే కృష్ణాజిల్లాలోని గన్నవరం పట్టణం సోమవారం సాయంత్రం వైఎస్సార్సీ శ్రేణుల దాడులతో ఒక్కసారిగా రణరంగంగా మారిపోయింది. సోమవారం సాయంత్రం కొందరు వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరులు టిడిపి కార్యాలయంపై దాడి చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేయటంతోపాటు కార్యా లయం అవరణలో నిలిపి ఉన్న కార్ల అద్దాలను పగులగొట్టి ఓకారుకు నిప్పుపెట్టారు. ప్రశాంతతకు మారుపేరైన గన్న వరంలో ఒక్కసారిగా జరిగిన ఈఘటనలతో ప్రజలు భయాందోళనలకు లోనయ్యారు. దీంతో గన్నవరంలో తీవ్ర ఉద్రిక్తపరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటి వరకు ఆరోపణలు ప్రత్యారోపణలు, దూషణలతో సాగుతున్న గన్న వరం రాజకీయం ఒక్కసారిగా టిడిపి కార్యాల ≫2



## యుద్ధభూమి ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన

**క్యీవ్, ఫిబ్రవరి 20:** రష్యా దండయాత్రతో రక్తమోడుతున్న దేశంలో హటాత్తుగా అగ్రరాజ్యం అధ్యక్షుడు జోబైడెన్ పర్య టించడం ప్రపంచ దేశాలను ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. హఠా త్తుగా ఉక్రెయిన్ అధ్యక్ష భవనంలో ప్రత్యక్షం అయిన జోబైడెన్ జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. అంతేకాకుండా 50కోట్ల డాలర్ల అమెరికా సాయం ప్రకటించారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి ఏడాది పూర్తయిన సంద ర్భంగా జోబైడెన్ పర్యటించి జెలన్‌స్కీకి తమ మద్ద తును ప్రకటించడంతోపాటు భవిష్యత్తులో కూడా ≫2



సోమవారం అరుణాచల్‌ప్రదేశ్‌లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు స్వాగతంపలుకుతున్న కళాకారులు

# వ్యూహాత్మకంగా వైఎస్సార్సీ అడుగులు

## స్థానిక సంస్థల కోటాలో మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మ ఎంపిక

**అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలో దివంగత నేత మాజీ ఎంపి గంగాధర్‌కు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంతో చరిత్ర ఉంది. బోయ సామాజిక వర్గానికి చెందిన గంగాధర్ పలు సార్లు హిందూపురం ఎంపిగా ఎన్నికై సంచలనమైన విజయాలు సాధించారు. ఎంపిగా ఒకవైపు అనంత కరువు నివారణకు పోరాడుతూ మరోవైపు టిడిపి నేత దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్రపై పోరాటాలు చేశారు. టిడిపి హయాంలో దౌర్జన్యాలను అడుగడుగునా ఎండగట్టేందుకు తన శక్తినంతా సమీకరించి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉద్యమాలు చేసి అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మ ఇతర కుటుంబ సభ్యులు ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపిలో ఉన్నారు. ఒకవైపు గంగాధర్ పోరాటాలను గుర్తిస్తూ రాయలసీమ జిల్లాల్లో వాల్మీకులకు అండగా నిలిచేందుకు మాజీ ఎంపి గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మను స్థానిక సంస్థల కోటాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన సానిపల్లి గంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్సీ ఎంపికచేయడంపట్ల ఆ సామాజికవర్గంలో ఆనందం వ్యక్తమవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూలు, కడప జిల్లాల్లో వాల్మీకుల బలమైన ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసిందని పరిశీలకులు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సానిపల్లి మంగమ్మ భర్త గంగాధర్ హిందూపురం లోక్ సభ స్థానం నుంచి పలు సార్లు కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర హవా జరిగిన సమయంలో కూడా గంగాధర్ తనదైన శైలిలో పోరాడి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. పెనుకొండ నియోజకవర్గం గుట్టూరు సింగిల్ విండో అధ్యక్షులుగా రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 1989, 1991, 1998లలో ఎంపిగా గంగాధర్ గెలుపొందారు. దివంగత ఎంపిలు గంగాధర్, అనంత వెంకటరెడ్డి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ హయాంలో అనంతపురం జిల్లాలో కరువు నివారణ పథకం అమలు అయ్యే విధంగా కేంద్రం నుంచి కోట్లాది రూపాయలు వచ్చే విధంగా గట్టిగా కృషి చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డితో మంచి సంబంధాలు పెట్టుకుని ఎస్.గంగాధర్ తదితర ప్రజా ప్రతినిధులు అనంత కరువు నివారణ కోసం ఇతర అభివృద్ధి పథకాలు అమలు అయ్యేందుకు గట్టిగా పని చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి గంగాధర్, ఎంతో ఘనచరిత్రను దృష్టిలో ఉంచుకుని వాల్మీకుల్లో ఆ కుటుంబానికి ఉన్న పేరును దృష్టిలో ఉంచుకుని ప్రసు_తం ఎమ్మెల్సీ కోటాలో స్థానిక సంస్థల తరుపున వైసీపీ తరుపున పోటీ చేసేందుకు సానిపల్లి మంగమ్మను ఎంపిక చేశారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుంచి గంగాధర్ భార్య మంగమ్మ, ఇతర కుటుంబ సభ్యులు చురుగ్గా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికచేయడంపట్ల వైఎస్సార్సీ నాయకులు, బోయ సామాజిక వర్గాల్లోనూ హర్షం వ్యక్తమవుతోంది.

# 'గ్రామకంఠం' ఇళ్లకు పట్టాలు

≫సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలు పూర్తయిన సంపూర్ణ న్యాయస్థానాలుగా భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు. దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి, వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు. సర్వేనంబర్లు జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు. వివాదాల పరిష్కారంలో కూడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు. సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందే నన్నారు. దీనివలన పక్షపాతం, వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుంద న్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కూడా వస్తోందన్నారు. సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మొత్తంగా భూసర్వే కోసం 150కిపైగా డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు. ఇప్పటి వరకు సుమారు 7500లకు పైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు. డ్రోన్లు వెళ్లడానికి ఇబ్బందులున్న ప్రాంతాల్లో హెలికాప్టర్లు, విమానాల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. దీని ద్వారా సుమారు 2000 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు ఖరారయినట్లు అధికారిక నివేదికలన్నారు. ప్రతినెలా 13,335 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణాన్ని లక్ష్యంగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహించిన వ్యవసాయ భూములు, ఆవాస ప్రాంతాలకు సంబంధించి నాలుగువేల వరకు ఛాయా చిత్రాలు తీసామన్నారు. ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోని రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక రెండో దశ సర్వేను వచ్చే ఏడాది 2023 ఈ నెలలో మొదలు పెట్టి 2023 అక్టోబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి ఏప్రిల్ 23 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు, సర్వేసిబ్బందికి కూడా సంప్రదాయానికి సర్వే, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. ఇందులో ఇప్పటికి 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తవుతుందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్ల సర్వేచేసి హద్దుల నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వ ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించిన మన్నారు. ఈసర్వే నిమిత్తం గ్రామ, వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వే యర్లు, ఒక వీఆర్‌ఓ, ఒక వీఆర్‌ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధులకొరత లేకుండా చూడాలన్నారు. సర్వే తరువాత అన్నింటికి పక్కాగా హద్దులు చూపాలన్నారు. గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.
రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్‌ఓ, ఒక వీఆర్‌ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు ఐడీ నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, రీసర్వే తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఇంటి స్థలమైనా, ఇల్లు అయినా యజమానికి ప్రాణంతో సమానమేనన్నారు. తమ పిల్లలకు ఆస్తిగా ఇవ్వాలనుకుని రూపాయి రూపాయి కూడబెట్టి కష్టంతో సంపాదించిన భూమి, స్థలం వివాదాల్లోకి వెళితే, కబ్జాకు గురైతే యజమాని ఎలాంటి నరకాన్ని అనుభవిస్తాడో తాను పాదయాత్రలో చూశానన్నారు. యజ్ఞం చేస్తున్నపుడు రాక్షసులు, దెయ్యాలు అడ్డుకోవాలన్న వస్తాయని, అలాగే ఈభూయజ్ఞంను సాగనివ్వకుండా చేసేందుకు కొన్ని శక్తులు వస్తాయని అవి ఏమిటో మీకు వివరంగా చెప్పనవసరం లేదంటూ చమత్కరించారు. ఈ ఏడాది జూలైనాటికి 51 గ్రామ సచివాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ సేవలు అందుబాటులోకి చర్యలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.26లక్షల కిలో మీటర్ల ఏరియా రాష్ట్రంలో 17,460 గ్రామాలు, 47,861 ఆవాసాల(హ్యాబిటీషన్స్)కు సంబంధించి సమగ్ర సర్వేకు ప్రామాణిక యాజమాన్య విధానం(ఎస్ఓపీ)ని రూపొందించినట్లు అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ వెల్లడించారు.



నాగ్‌పూర్‌లో సోమవారం పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

# జోబైడెన్ పర్యటన

≫ అగ్రరాజ్యం అండదండలుంటాయని వెల్లడించారు. అంతేకాకుండా అమెరికా మద్దతుతోపాటు ఇతర మిత్రదేశాలనుసైతం ఉక్రెయిన్‌కు మద్దతిచ్చేలా బైడెన్ చేసిన కృషితో జెలెన్‌స్కీతన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉక్రెయిన్ నేలపై జెలెన్‌స్కీతో కలిసి నడవడం రష్యాకు ఎంతమాత్రం మింగుడుపడనిఅంశం. రష్యా దండయాత్ర ప్రారంభం అయిన తర్వాత గడచిన ఏడాదిలో వేలాదిగా ఉక్రెయిన్ దళాలు పౌరులు చనిపోయారు.
లక్షలాదిమంది శరణార్థులుగా ఇతర దేశాలకు తరలిపోయారు. అంతేకాకుండ ఆఉక్రెయిన్‌కు వేల కోట్ల డాలర్ల మౌలికవనరుల నష్టం జరిగిం దని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. యుద్ధం ఆరంభం అయిన తర్వాత మొదటిసారిగా అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్‌నేలపై అడుగు పెట్టడం ఉక్రెయిన్‌కు నైతికమద్దతును ఇచ్చినట్లయింది.
క్యీవ్ నగరాన్ని సత్వరమే స్వాధీనంచేసుకోగలమన్న రష్యా అధ్యక్షుడి పుతిన్ వ్యాఖ్య లకు ధీటుగా పోరాటంచేసేందుకుగాను ఇపుడున్న వనరులతోపాటు నిరంతరం వనరులు అందించేందుకు అమెరికా సంసిద్ధత వ్యక్తంచేస్తోంది. అగ్రరాజ్యాల్లోని బూమినుంచి గగనతలానికి ప్రయోగించే వ్యవస్థలను ఉక్రెయిన్‌కు అందిస్తున్నా యుద్ధం జరుగుతున్న ప్రాంతంలో అమెరికా అధ్యక్షుడు స్వయంగా పర్యటించడం ఎంతో ఆశ్చర్యానికి గురిచేయ డంతోపాటు తీవ్ర చర్చలకు తావిస్తోంది. ఎలాంటి ముందస్తుప్రకట నలు లేకుండా ఉక్రెయిన్‌లో ఆకస్మిక పర్యటనకు వచ్చిన బైడెన్ అక్కడిపరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకున్నారు.

### సంక్షేమ హాస్టళ్లు,గురుకుల ఆశ్రమాల

# విద్యార్థులకు మెస్ చార్జీలు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:**సంక్షేమ హాస్టళ్ళు,గురుకుల ఆశ్రమాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ,ఎస్సీ.ఎస్టీ సంక్షేమ హాస్టళ్ళ. గురుకుల ఆశ్రమాల్లో విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారం తీసుకోవాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ డైట్‌పెంపు చార్జీల ఉత్తర్వులను జారీ చేసారు. 3,4 తరగతుల డైట్‌చార్జీలు నెలకు రూ.1150కి పెంచారు. 5 నుండి 10వ తరగతివిద్యార్థులకు రూ.1400లకు పెంచారు. ఇంటర్ ఆపై విద్యార్థులకు డైట్ చార్జీలు రూ.1600లకు పెంచారు. డైట్ చార్జీలతో పాటు విద్యార్థులకు నెల,నెల ఇచ్చే కాస్మోటిక్ చార్జీలను పెంచారు.

# అభ్యర్థుల ఎంపిక

≫ రెడ్డి (కడప), ఎ.మధుసూదన్ (కర్నూలు), ఎస్.మంగమ్మ(అనంతపురం)లను అభ్యర్థులుగా ప్రకటించారు. ఎమ్మెల్యే కోటా నుంచి పెన్మత్స సూర్యనారాయణ (విజయనగరం),పోతుల సునీత (బాపట్ల),కోలా గురువులు(విశాఖపట్టణం),బొమ్మి ఇజ్రాయిల్(బీఆర్ అంబేద్కర్ కోనసీమ),జయమంగళ వెంకటరమణ (ఏలూరు), చంద్రగిరి ఏసురత్నం (గుంటూరు), మర్రి రాజశేఖర్(పల్నాడు) అభ్యర్థులుగా ప్రకటించారు, గవర్నర్ కోటా నుంచి కుంభా రవిబాబు(అల్లూరి సీతారామరాజు), కర్రి పద్మశ్రీ (కాకినాడ)లను నామి నేట్ చేస్తారు.

## వారం - వర్జ్యం

21-2-2023 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
పాడ్యమి ఉ.11-15; శతభిషం ఉ.11-14
వర్జ్యం సా.05-17 ల 06-47
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సౌఖ్యం. శారీరక, మానసిక అలసట ఉంటుంది.

**వృషభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ ఉంటుంది. ఆకస్మిక ధన లాభ సూచన.

**కర్కాటకం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వానుభవంతో తెలుసుకుంటారు.

**సింహం:** చిరకాల కోరిక తీరుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. తీర్థ యాత్రలు చేస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**తుల:** భూ తగాదాలు మరింత తీవ్రమవుతాయి. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృశ్చికం:** స్త్రీలకు స్థిరాస్తి యోగం. వాహన రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. వృథా ఖర్చులుంటాయి. ఓర్పు అవసరం.

**మకరం:** కుటుంబ ఖర్చులు అధికం. ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మీనం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ధర్మ రక్షణకై కృషి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సామాజిక న్యాయం

≫175కి 175 స్థానాల్లో గెలవాలన్నారు. మనమంతా కలిసి పనిచేస్తే ఇది సాధ్యమన్నారు. ప్రజలు మనతో ఉన్నారన్నారు. ఎంఎల్‌సీ అభ్యర్థులుగా ఎంపికైన నర్తు రామారావు(శ్రీకాకుళం), కుడిపూడి సూర్యనారాయణ (తూర్పుగోదావరి), వంకా రవీంద్రనాథ్( పశ్చిమగోదావరి), కవురు శ్రీనివాస్(పశ్చిమగోదావరి), మేరుగు మురళీధర్(శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లా), సిపాయి సుబ్రహ్మణ్యం(చిత్తూరు), పొన్నపు రెడ్డి రామసుబ్బారెడ్డి (కడప), ఎ.మధుసూదన్(కర్నూలు), ఎస్.మంగమ్మ(అనంతపురం), పెన్మత్స సూర్యనారాయణ (విజయనగరం), పోతులసునీత(బాపట్ల), కోలా గురువులు(విశాఖపట్టణం), బొమ్మి ఇజ్రాయిల్(బీఆర్ అంబేద్కర్ కోనసీమ), జయమంగళ వెంకటరమణ(ఏలూరు), చంద్రగిరి ఏసురత్నం(గుంటూరు), మర్రి రాజశేఖర్(పల్నాడు), కుంభా రవిబాబు(అల్లూరి సీతారామరాజు), కర్రి పద్మశ్రీ(కాకినాడ) తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# తల్లీ కుమారుల ఆత్మహత్యా యత్నం

≫ ఇంకా ఇద్దరు డిపార్ట్‌మెంటు వారు వచ్చి తనపై దాడి చేశారన్నారు. పోలీసు వారు తన సెల్‌ఫోన్‌ను లాక్కొని దాడి చేయడమే కాక తమను బెదిరించారన్నారు. తనకు, తన కుటుంబానికి జరిగిన అన్యాయంపై తట్టుకోలేక కడపకు వచ్చి ఉన్నతాధికారులతో చెప్పుకుందామని ఆవేదన చెందాననీ, ఈనెల 13న తన భార్యతో పాటు కొండాపురం నుంచి రైలులో కడప రైల్వేస్టేషన్‌కు వచ్చి అక్కడ తాను వాస్మాల్ సేవించి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డానని తన భార్య గమనించి రిమ్స్‌కు 108 వాహనంలో తీసుకెళ్లి చేర్పించిందన్నారు. తరువాత ఈనెల 17న పోలీసు అధికారులు రిమ్స్‌కు వచ్చి విచారించుకుని వెళ్లారన్నారు. తరువాత తాళ్ల ప్రొద్దుటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారన్నారు. తిరుపాల్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేయాల్సింది ఉండగా కేవలం హోంగార్డు తిరుపాల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. తమకు అన్యాయమే జరుగుతుందని భావించి తాను, తమ కుటుంబ సభ్యులతో పాటు వచ్చి కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసుకునేందుకు ప్రయత్నించామన్నారు. సంఘటన జరిగిన వెంటనే వారిని రిమ్స్‌కుతరలించారు. రిమ్స్‌కు కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్‌విచ్చేసి వార్డులో చికిత్స పొందుతున్న చిన్న బాలయ్య, అతని తల్లి మేరీ కుటుంబసభ్యులను విచారించి విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# వంశీ అనుచరుల వీరంగం

≫యంపై దాడుల వరకు వెళ్ళింది. ఈగొడవల్లో ఇరువర్గాలు రాళ్లదాడికి దిగటంతో గన్నవరం సిఐ కనకరావు తలకు గాయం కాగా మరో పాత్రికేయునికి గాయాలు అయ్యాయి. గత మూడు నాలుగు రోజులుగా టిడిపి నాయకులు ఎమ్మెల్యే వంశీమోహన్‌ల మధ్య రాజకీయ విమర్శలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఆదివారం టిడిపి నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి వంశీమోహన్‌పై పలు ఆరోపణలు చేసారు. దీంతో సోమవారం ఉదయం గన్నవరంలోని టిడిపి రాష్ట్రకార్యదర్శి దొంతు చిన్నా ఇంటిపైకి కొందరు వైఎస్సార్సీ కార్యకర్తలు, వంశీ అనుచరులు వెళ్లి తమ నాయకుడిపై ఆరోపణలు చేస్తావా అంటూ కేకలు వేసి, బూతులు తిట్టి వెళ్లిపోయారు. ఈఘటనపై సోమవారం మధ్యాహ్నం టిడిపి నాయకులు పట్టాభి, కొల్లు రవీంద్రలు టిడిపి కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టి వంశీ అనుచరుల అగడాలను సహించేది లేదని, రాజకీయ విమర్శలకు వ్యక్తిదాడులకు దిగటం సరికాదంటూ ఖండించారు. అనంతరం కొల్లు రవీంద్ర వెళ్లిపోగా, ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పట్టాభి ఇతర నాయకులు గన్నవరం పోలీస్‌స్టేషన్‌కు బయలుదేరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళగానే సుమారు 50మందికి పైగా వంశీ అనుచరులు కర్రలు, రాళ్లు చేతపట్టుకుని వచ్చి టిడిపి కార్యాలయంపై దాడి చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేస్తుండగా గన్నవరం సిఐ కనకారావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని విధ్వంసకాండకు పాల్పడుతున్న వారిని సముదాయించేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న మూడు కార్ల అద్దాలను పగులగొట్టడంతోపాటు, సందీప్ అనే నాయకుడికి కారుకు నిప్పు పెట్టి వెళ్లిపోయారు. పార్టీ కార్యాలయంపై దాడులు జరుగుతున్న విషయం గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పట్టాభి తదితర నాయకులకు తెలియటంతో తిరిగి టిడిపి కార్యాలయానికి చేరుకుని కార్యాలయాన్ని పరిశీలిస్తుండగా గన్నవరం డిఎస్పీ విజయపాల్ వచ్చారు. దీంతో పోలీసులు డౌన్ డౌన్ అంటూ ఆయనను కార్యాలయంలోకి రావద్దంటూ నినాదాలు చేసారు. అనంతరం టిడిపి కార్యాలయం ఎదురుగా జాతీయరహదారిపై భైటాయించి నిరసన తెలిపారు. పోలీసులు టిడిపి నాయకులను కార్యకర్తలను అక్కడి నుండి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తుండగా వై.సి.పి కార్యకర్తలు, వంశీముఖ్య అనుచరులు, ఇతర అనుచరులు రాడ్లు, కర్రలు, రాళ్లు తీసుకుని రోడ్డుపై ధర్నా చేస్తున్న టిడిపి నాయకులపైకి రాళ్ల దాడికి దిగారు. ఈరాళ్ల దాడిలో గన్నవరం సిఐ కనకారావు తలకు గాయం కావటంతో పోలీసులు మోటారు సైకిల్‌పై ఆయనను వైద్యశాలకు తరలించారు. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు పట్టాభిని బలవంతంగా కారులో ఎక్కించి ఎస్కార్టు సాయంతో విజయవాడ తరలించారు. ఈతతంగం జరుగుతుండగానే పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న పట్టాభి కారుని కొందరు ధ్వంసం చేసారు. కాగా పోలీసుల సమక్షంలోనే టిడిపి కార్యాలయం ధ్వంసం చేయటం దారుణమని పలువురు టిడిపి నాయకులు పోలీసుల వైఖరిని ఖండించారు. విధ్వంస కారులు కార్యాలయంలోని ఫర్నిచర్, అద్దాలు పగుల గొడుతుంటే పోలీసులు వారిపై లాఠీచార్జ్ చేయకుండా బతిమలాడి పంపించటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరావు విమర్శించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఆయన గన్నవరం చేరుకుని వంశీ అనుచరుల ఆగడాలను ఖండించారు. పెనమలూరు మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ జరిగిన విధ్వంసం సంగతి తెలిసిన వెంటనే హుటాహుటిన గన్నవరం చేరుకున్నారు. వంశీ అనుచరుల ఆగడాలను సహించేది లేదన్నారు. పోలీసుల తీరును ఖండించారు. గన్నవరం నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు జరగటం ఇదే తొలిసారి.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:20/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 667114
2nd Prize Rs.7000/- 38641
3rd Prize Rs.3500/-
12701 13430 21623 21691 47989
48337 60080 67808 80297 98889
4th Prize Rs.200/-
0520 2200 3576 4363 5039 6564 7032
7279 7850 9145
5th Prize Rs.100/-
0376 1055 1641 1938 2052 2352 3219
3973 4206 4343
6th Prize Rs.50/-
0086 1665 3597 4909 5836 7587 9227
0093 1924 3635 4922 5862 7863 9327
0216 1928 3700 4976 6008 7982 9515
0346 1952 3842 5024 6042 8191 9637
0648 2233 4050 5072 6406 8423 9769
0659 2260 4080 5319 6630 8456 9801
0665 2502 4163 5379 6745 8527 9830
0754 2642 4229 5426 6803 8572 9884
0823 2844 4342 5487 7196 8649 9904
0910 2865 4451 5504 7229 8810 9965
0937 3130 4555 5524 7278 8856
1076 3292 4725 5570 7318 9074
1255 3347 4745 5649 7354 9108
1355 3485 4892 5670 7569 9192
1634 3586 4902 5817 7583 9197

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 329697
2nd Prize Rs.7000/- 88499
3rd Prize Rs.3500/-
25761 28495 37455 45408 45416
59417 76810 79303 85778 95823
4th Prize Rs.200/-
1930 2565 2714 5088 5413 5598 6866
6924 7299 9325
5th Prize Rs.100/-
1135 1624 2557 3858 5151 5203 7618
8404 8618 9216
6th Prize Rs.50/-
0035 1371 3189 4898 6398 7213 8938
0047 1446 3228 5020 6462 7246 9137
0049 1593 3240 5234 6491 7255 9195
0055 1659 3432 5244 6548 7314 9226
0078 1879 3471 5317 6566 7507 9333
0440 2092 3565 5322 6576 7546 9370
0736 2115 3589 5535 6609 7567 9432
0800 2279 3739 5648 6676 7596 9763
0942 2570 3783 5729 6790 7687 9972
0960 2664 4023 5868 6848 7757 9995
1084 2768 4273 5908 6925 7888
1299 2853 4283 5917 6935 7904
1325 2938 4429 5966 6974 8158
1335 3030 4628 6006 6988 8373
1355 3075 4892 6327 7193 8379

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:20/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 878529
2nd Prize Rs.7000/- 27626
3rd Prize Rs.3500/-
08430 14690 24156 34231 50063
53346 57736 92055 92346 92600
4th Prize Rs.200/-
0894 1242 1693 2203 3012 3446 3920
3988 4212 6957
5th Prize Rs.100/-
0275 0326 0765 3450 6767 6959 7066
7106 7318 7895
6th Prize Rs.50/-
0078 1617 2603 3816 5731 7749 8826
0195 1746 2659 3859 5820 7782 8679
0218 1761 2749 4009 6329 7903 9074
0450 1774 2762 4084 6346 8184 9175
0478 1782 2812 4188 6464 8204 9224
0626 1861 2873 4221 6734 8252 9378
0716 1904 2892 4423 6748 8260 9393
0730 2011 3042 4440 6754 8290 9742
0794 2067 3059 4692 6869 8351 9859
0823 2297 3266 5197 6883 8368 9931
0830 2404 3387 5230 7003 8532
1045 2476 3497 5435 7015 8563
1197 2488 3571 5499 7020 8611
1438 2502 3604 5573 7253 8638
1614 2519 3671 5669 7331 8733

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 645172
2nd Prize Rs.7000/- 72977
3rd Prize Rs.3500/-
10832 29816 35915 40600 42776
60650 70111 73454 84391 86439
4th Prize Rs.200/-
1236 1969 2990 4266 4416 5162 6425
6572 6903 9024
5th Prize Rs.100/-
1195 1509 1909 2775 4563 5153 6788
6812 7337 9876
6th Prize Rs.50/-
0205 1429 2783 4423 6369 7551 9258
0371 1540 3044 4522 6394 7618 9287
0374 1606 3249 4570 6418 7863 9443
0499 1642 3273 4634 6422 8069 9495
0528 1668 3404 4636 6604 8106 9544
0657 1741 3537 4824 6749 8162 9564
0719 1934 3548 5042 6758 8299 9618
0799 1957 3727 5123 6770 8320 9620
0980 2045 3802 5209 6781 8510 9836
1020 2065 3824 5420 6828 8554 9957
1113 2107 3896 5621 6913 8640
1134 2201 3931 5720 7087 8799
1190 2308 4122 5907 7251 8942
1229 2568 4207 6260 7468 9034
1235 2748 4396 6347 7531 9068

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:20/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 234781
2nd Prize Rs.7000/- 74621
3rd Prize Rs.3500/-
01896 12441 21470 27112 27589
38952 54254 78983 79726 93443
4th Prize Rs.200/-
2977 3845 4675 5126 6783 8096 9037
9452 9782 9940
5th Prize Rs.100/-
0229 1605 2718 3165 4958 5464 6143
6507 9232 9985
6th Prize Rs.50/-
0038 1383 2794 4527 5349 7476 9171
0045 1409 2820 4699 5485 7503 9207
0115 1526 3076 4790 5567 7565 9218
0130 1575 3399 4832 5610 7795 9296
0371 1634 3558 4837 5866 7942 9392
0626 1707 3614 4918 6100 7944 9511
0713 1733 3690 4933 6184 7954 9543
0747 1767 3737 4985 6541 8054 9775
0757 1987 3818 5008 6579 8307 9923
0791 2114 3972 5009 6721 8499 9937
0935 2174 3990 5093 6800 8626
1002 2258 4125 5122 6937 8665
1210 2303 4191 5254 7222 8826
1244 2591 4292 5325 7253 8861
1255 2645 4436 5331 7361 9046

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 457936
2nd Prize Rs.7000/- 53109
3rd Prize Rs.3500/-
12108 33318 60548 61673 68137
72376 75520 84165 95204 95501
4th Prize Rs.200/-
1634 1796 1868 3850 3923 3943 7610
7836 9495 9516
5th Prize Rs.100/-
2284 2655 5868 6132 6270 6637 6840
8119 8718 9418
6th Prize Rs.50/-
0067 1153 2559 4323 6038 7417 8648
0137 1371 2725 4449 6245 7532 8672
0440 1376 2759 4537 6266 7579 8721
0684 1426 2863 4582 6371 7602 9027
0696 1435 3158 4717 6376 7704 9157
0701 1441 3360 4751 6523 7770 9165
0803 1457 3377 4896 6656 8029 9273
0882 1674 3544 4923 6671 8045 9347
0907 1778 3553 5070 6904 8152 9994
0926 1783 3576 5321 6997 8214 9997
0947 1851 3939 5567 7070 8438
1025 1931 3950 5630 7082 8487
1045 2213 4001 5754 7228 8624
1060 2394 4197 5796 7249 8633
1106 2521 4207 5967 7303 8644

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:20/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 251912
2nd Prize Rs.7000/- 48462
3rd Prize Rs.3500/-
14610 26946 33935 38244 39202
52787 70416 74311 76212 85196
4th Prize Rs.200/-
0667 0890 1744 2392 2662 3872 4058
8253 8820 9567
5th Prize Rs.100/-
0065 1874 2017 2865 6084 6698 7839
8038 8214 9235
6th Prize Rs.50/-
0052 1890 3774 5400 7013 8618 9273
0225 2070 3850 5410 7173 8696 9353
0231 2089 3851 5431 7249 8705 9389
0250 2113 3984 5519 7378 8892 9410
0355 2261 3997 5660 7459 8953 9415
0433 2368 3999 5702 7465 8973 9516
0499 2735 4252 5727 7682 9006 9547
0668 2847 4421 5785 7959 9047 9837
0745 3066 4456 5907 7993 9070 9848
0762 3097 4544 6042 8028 9095 9870
0769 3127 4786 6175 8181 9129
0849 3182 4821 6380 8202 9150
1223 3185 4844 6649 8233 9190
1486 3275 5128 6709 8495 9221
1879 3631 5235 6981 8605 9239

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 679983
2nd Prize Rs.7000/- 84050
3rd Prize Rs.3500/-
06702 09284 24050 25339 50682
51997 73781 82577 92233 95533
4th Prize Rs.200/-
1271 4077 4983 6252 6948 7778 7852
9124 9784 9916
5th Prize Rs.100/-
1007 1817 1927 1948 3171 4183 5324
5672 6041 8268
6th Prize Rs.50/-
0035 1841 3810 5052 6867 7819 9457
0335 1918 3892 5064 6954 8049 9536
0365 2103 4006 5252 6988 8110 9649
0491 2146 4011 5390 7007 8151 9753
0695 2347 4040 5461 7052 8181 9863
0766 2615 4255 5731 7163 8214 9886
0801 2846 4302 6138 7323 8256 9891
0930 2890 4320 6192 7385 8273 9904
1207 3142 4359 6210 7479 8293 9915
1391 3236 4427 6298 7609 8350 9925
1648 3241 4430 6347 7631 8372
1660 3305 4567 6429 7644 8433
1689 3443 4722 6559 7710 8628
1706 3532 5009 6583 7795 8864
1787 3739 5021 6795 7814 9349

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:20/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 946719
2nd Prize Rs.7000/- 35207
3rd Prize Rs.3500/-
21991 33591 37559 38136 45937
50711 55614 69442 72165 80365
4th Prize Rs.200/-
1085 1767 1795 2300 3626 4265 6410
7717 7868 8722
5th Prize Rs.100/-
0801 0860 0927 1568 3842 3850 5589
5891 6107 9668
6th Prize Rs.50/-
0089 1468 2606 3776 4983 7378 8594
0293 1540 2648 3971 5049 7474 8629
0357 1590 2661 4037 5766 7498 8881
0381 1665 2671 4079 5912 7646 9032
0402 1700 2729 4118 6133 7660 9136
0501 1721 2774 4172 6294 7809 9453
0523 1883 2860 4191 6390 7860 9657
0770 2013 2883 4299 6508 7968 9779
0874 2024 2964 4322 6523 7971 9888
1124 2151 3051 4331 6541 8046 9977
1128 2242 3075 4433 6678 8057
1217 2316 3429 4561 6939 8173
1291 2347 3619 4582 7113 8273
1341 2370 3638 4667 7201 8520
1444 2378 3653 4906 7298 8591

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 965813
2nd Prize Rs.7000/- 42103
3rd Prize Rs.3500/-
00997 10148 16500 18527 23894
47211 71948 76470 94229 97604
4th Prize Rs.200/-
0104 1527 1546 2119 5365 5962 6452
6935 8149 9381
5th Prize Rs.100/-
0592 0619 0885 1166 1273 1753 3659
4632 4735 7416
6th Prize Rs.50/-
0059 1654 3076 5082 6591 7331 8823
0091 1688 3212 5166 6619 7629 9139
0128 1732 3503 5191 6623 7713 9211
0251 1751 3597 5228 6634 7761 9236
0326 1858 3623 5565 6704 8056 9258
0510 1892 3626 5578 6759 8140 9304
0533 2029 3767 5618 6767 8151 9429
0800 2144 3922 5624 6809 8253 9662
0841 2405 4043 5682 6873 8270 9838
1177 2537 4494 5772 6954 8334 9891
1251 2543 4517 5900 6960 8366
1262 2690 4533 6091 7007 8388
1422 2823 4761 6134 7255 8553
1511 2980 4799 6517 7313 8564
1579 3071 4875 6577 7328 8694

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:20/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 527744
2nd Prize Rs.7000/- 62826
3rd Prize Rs.3500/-
16110 27210 38423 49341 49563
51644 73700 84896 84976 95763
4th Prize Rs.200/-
0512 0788 3122 4586 5078 6339 7668
7837 8563 9965
5th Prize Rs.100/-
0227 0694 1196 2958 3061 3617 5101
5981 7394 7935
6th Prize Rs.50/-
0004 1543 3199 4158 5837 7496 8829
0061 1709 3261 4358 5908 7529 9096
0417 1776 3343 4450 6045 7671 9138
0434 1931 3381 4459 6177 7735 9143
0456 1958 3518 4461 6229 7751 9164
0606 1983 3546 4635 6267 7774 9180
0651 2138 3550 4704 6290 7778 9263
0667 2145 3585 4733 6498 7852 9346
0668 2336 3720 4806 6573 7993 9881
0843 2350 3799 4823 6774 8051 9920
1123 2514 3826 4901 6779 8122
1151 2566 3827 4949 6931 8584
1191 2800 3961 5375 7317 8699
1292 2804 3975 5611 7427 8748
1394 3179 4038 5646 7442 8791

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 126128
2nd Prize Rs.7000/- 94910
3rd Prize Rs.3500/-
15230 15879 26538 37295 48621
59838 61521 72250 83544 94218
4th Prize Rs.200/-
0804 4185 4339 5639 6210 7300 7589
7804 8449 9808
5th Prize Rs.100/-
0150 0205 1270 2155 2476 3095 6007
7050 8456 9148
6th Prize Rs.50/-
0003 1507 3781 5057 6621 7861 9258
0177 1533 3803 5092 6626 7976 9449
0183 1709 3858 5102 6885 8054 9655
0355 1794 3980 5277 6891 8117 9667
0415 1825 4051 5293 6897 8318 9676
0577 2515 4195 5294 7292 8359 9726
0619 2614 4292 5644 7318 8384 9821
0825 2701 4311 5741 7356 8395 9875
0846 2937 4404 5796 7366 8417 9923
0894 3201 4501 5853 7430 8484 9958
0991 3241 4616 6101 7440 8582
1249 3381 4658 6250 7518 8611
1262 3427 4853 6330 7577 8812
1362 3463 4866 6349 7620 8990
1374 3717 4930 6365 7746 9042



## త్రిశూలస్నానంతో ముగిసిన కపిలేశ్వర బ్రహ్మోత్సవాలు

### భక్తులు పుణ్యస్నానాలు

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం వైభవంగా త్రిశూలస్నానంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ పవిత్ర సమయంలో పెద్దసంఖ్యలో భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు.

బ్రహ్మోత్స వాల్లో చివరగా శాస్త్రోక్తంగా స్వామి వారికి త్రిశూలస్నానం చేయడం సాంప్రదాయం. ఉదయం 7గంటల నుంచి 9వరకు శ్రీనటరాజ స్వామి సూర్యప్రభ వాహనంపై నగరంలోని అన్నారావు కూడలి వరకు వెళ్ళి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులిచ్చి పూజలు చేశారు. ఉదయం 9గంటలకు త్రిశూలస్నానం చేయించారు. ఇక్కడ త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు.

పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కళశాభిషేకం నిర్వహించారు. చివరగా రాత్రి రావణాసుర వాహనసేవలో సోమస్కంద మూర్తి ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలత రెడ్డి, ఆలయ ఎఇఒ పార్థసారధి, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, భక్తులు పాల్గొన్నారు.



## కొండపై రాజకీయాలు మాట్లాడను!

### హోంమంత్రి డాక్టర్ వనిత

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని, ఆశీస్సులందుకోవడానికి వచ్చానని హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఆధ్యాత్మికక్షేత్రంలో కొండపై రాజకీయాలు మాట్లాడబోనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నారన్నారు. ఎంతోమంది పేదలు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, జగనన్న ప్రభుత్వానికి మరింత సహకారం అందించాలని స్వామివారిని ప్రార్ధించినట్లు మంత్రి తెలిపారు. పూర్తిగా రెండురోజులు తన పర్యటన దైవదర్శనానికేకేటాయిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఉదయం వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి చేరుకున్న హోంమంత్రి డాక్టర్ వనితకు టిటిడి అధికారులు,పోలీసు అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న ఆమె తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆమె వేకువజామున స్వామివారి సుప్రభాతసేవలోనూ పాల్గొని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## షార్ నుంచి మార్చిలోనే

# ఒన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగం

### ఇది రెండవ ఎల్‌వీఎం3 వాణిజ్య రాకెట్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మార్చి నెలలో 36 ఒన్‌వెబ్ సంస్థకు చెందిన ఉపగ్రహాల ప్రయోగం జరపడానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎల్‌విఎం3 భారీ రాకెట్ ద్వారా ఈ కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగించనుంది. గత ఏడాది అక్టోబర్ 23న మన ఎల్‌విఎం3 ద్వారా 36 ఒన్‌వెబ్ ఇంటర్నెట్ ఉపగ్రహాలను మొదటి విడతగా విజయవంతంగా కక్ష్యకు చేర్చారు. ఆ ఉత్సాహంతో మరో 36 ఉపగ్రహాల శ్రేణిని ప్రయోగించనున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన నెట్‌వర్క్ యాక్సెస్ అసోసియేట్ లిమిటెడ్ (ఒన్‌వెబ్) సంస్థ లోఎర్త్ ఆర్బిట్‌లోకి ఏకంగా 648 ఉపగ్రహాలను ప్రవేశపెట్టాలని కంకణం కట్టుకుంది. అందులోభాగంగా ఇప్పటికి పలు అంతరిక్ష ప్రయోగ కేంద్రాలనుంచి తమ ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించి ఉంది. ఆ మధ్య ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పలు దేశాల నుంచి రష్యా ఆంక్షలను ఎదుర్కొన్న కారణంగా యుకెకు రష్యావారి అంతరిక్ష ప్రయోగ సేవలు నిలిచిపోయాయి. అనంతరం 72 ఉపగ్రహాలను యుకె వారి కక్ష్యలోకి ప్రవేశ



పెట్టేందుకు ఒన్‌వెబ్ సంస్థ ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు వెయ్యి కోట్ల రూపాయలు చెల్లించే విధంగా, తద్వారా ఇస్రో, ఎన్ఎస్ఐఎల్‌కు వాణిజ్య లాభాలు అందేలా ఈ ఒప్పందం ఉంది. ఇందులో భాగంగా గత అక్టోబర్‌లో ప్రయోగించిన 36 ఉపగ్రహాల ప్రయోగ విజయంతో మరో 36 ఉపగ్రహాలను మన ఎల్‌విఎం3 ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక ద్వారా మార్చిలో ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఇటీవల ఎస్ఎస్ఎల్‌వి సిరీస్‌లో తొలి విజయాన్ని అందుకున్న ఇస్రో రెట్టించిన ఉత్సాహంతో భారీ రాకెట్ ఎల్‌విఎం3 ప్రయోగాన్ని చేపట్టనుంది. ఈ ప్రయోగ విజయం తర్వాత షార్ నుంచి ఈ ఏడాది మరిన్ని ఉపయోగాత్మక ఉపగ్రహాల ప్రయోగాలు వెంటవెంటనే జరగనున్నాయి. ఇప్పటికే చంద్రయాన్-3 ల్యాండర్‌కి సంబంధించిన కీలక పరీక్షలను ఇస్రో విజయవంతంగా కొనసాగిస్తోంది. బెంగళూరులోని యుఆర్ఎస్‌సిలో చంద్రయాన్-3 ల్యాండర్‌కు సంబంధించిన పరీక్షలను విజయవంతంగాపూర్తిచేసినట్లు ఇస్రోప్రకటించింది. మరిన్ని భూస్థిర పరీక్షలుకూడా జరిపి చంద్రయాన్-3ని ప్రయోగానికి సిద్ధం చేయడంతో పాటు గగన్‌యాన్ ముందస్తు పరీక్షలకు రీయూజబుల్ రాకెట్ల ప్రయోగాలకు ఇస్రో వడివడిగా అడుగులు వేస్తోంది.



జనసంద్రంగా మారిన వంశధార నదీతీరం

## వైభవంగా శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్ధ స్నానం

### జనసంద్రంగా మారిన వంశధార నదీతీరం

### అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

**శ్రీకాకుళం/ఎల్ఎన్‌పేట, ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం భక్తులతో పులకించింది. ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా నుంచి సుమారు రెండు లక్షల మంది పైగా భక్తులతో వంశధార నదీతీరం, మిరియాపల్లి జనసంద్రంగా మారింది. మహా శివరాత్రి ముగింపు ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 1.45ని॥లకు శ్రీముఖలింగేశ్వరుడు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఆలయ గర్భగుడి నుంచి మంగళ వాయిద్యాలతో ఉత్తర దిశగా తిరువీది కార్యక్రమం చేస్తూ మిరియాపల్లి రేవుకు 2.15గం॥ల సమయానికి చేరుకుని విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు చక్రతీర్థ స్నానమాచరించారు. చక్రతీర్ధ స్నానాలను ఆచరిస్తే సర్వ పాపహరణ జరుగుతుందని భక్తుల విశ్వాసం...

చక్రతీర్ధ స్నానాలకోసం హిరమండలం గొట్టా బ్యారేజీ నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందని వంశధార అధికారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. చక్రతీర్ధ స్నానాలకు వచ్చే భక్తులకు దబ్బపాడు, వాడవలస గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

ఎల్ఎన్‌పేట, మిరియాపల్లి, పెద్దకోట, ధనుకువాడ తధితర గ్రామాల వద్ద భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు అన్నదాన సంతర్పన కార్యక్ర మాలు, సీతలపానీయాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డిఎస్పీలు శివరామరెడ్డి, ఎం.మహేంద్ర, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ హరిసూర్యప్రకాష్, ఆలయ నిర్వాహణాధికారి పి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న గవర్నర్ దంపతులు

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ దంపతులు సోమవారంనాడు శ్రీశైలంకు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ముందుగా ఉదయం 9.54 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుండి రోడ్డుమార్గంన వాహనంలో శ్రీశైలంలోని భ్రమరాంబా అతిదిగృహం వద్ద కాసేపు సేదతీరిన అనంతరం శ్రీశైలభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనార్ధం ఆలయం వద్దకు చేరుకున్నారు. కాగా గంగధర మండపం వద్ద గవర్నర్‌కు, సతిమణి సుప్రభ హరిచందన్‌కు, కుమారుడు ప్రశంజిత్ హరి చందన్‌కు, కొడలు సరోజిని హరిచందన్‌కు మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఆలయ ఇఒ ఎస్.లవన్న, మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ వెంట నంధ్యాల జిల్లా సర్వోన్నతాదికారి డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఏస్పీ రఘువీర్‌రెడ్డిలు ఉన్నారు. అనంతరం రత్నగర్బ గణపతిస్వామి వారిని దర్శించుకోని హారతిని స్వీకరించారు. తదుపరి మల్లికార్జున స్వామివారిని దర్శించుకోని రుద్రాబిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం గవర్నర్ కుటుంబానికి అర్చక స్వాములు, వేదపండింతులు, ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు. తదుపరి శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూప్రసాదాలను మరియు శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దేవస్థానం ఈఓ లవన్నలు అందజేసారు. అనంతరం వారు శ్రీశైలం నుండి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకోని తిరుగుప్రయానం అయ్యారు.



గవర్నర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం

## దళారుల ఏరివేతకు ఇకపై ముఖగుర్తింపు



### ముందే చెప్పిన 'వార్త'!

### మార్చి 1నుంచి అమలు

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు వసతి పొందడంలో, దర్శనం, లడ్డూప్రసాదాల్లో ఎక్కడా దళారుల బారిన పడకుండా సులభంగా సేవలందుకునేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ విధానం పనితీరు, వసతి కల్పన విషయంలో డిపాజిట్ చెల్లింపులు, గది ఖాళీచేసిన తరువాత రీఫండ్ నగదు అందుకునే విషయాల్లో మరింత పారదర్శకంగా తిరుమల తిరుపతి దేవస్థానం సేవలందించేందుకు వీలుగా ముఖగుర్తింపు సాంకేతికత వినియోగం (ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ) అమలు చేసే దిశగా అడుగులేస్తోంది. ఈ విధానం అందుబాటులోకివస్తే భక్తులు గదినిపొందినపుడు గుర్తింపు ఫోటో తీసుకున్నవారే ఖాళీచేసే సమయంలో కూడా ఫోటో తీయడం వల్ల గదులు ఎక్స్‌టెన్షన్ (పొడిగింపు) ఇతరులకు కేటాయించే అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఈ నూతన సాంకేతికతను అమలుచేస్తు న్నారు. దళారీవ్యవస్థ నిర్మూలించేందుకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగం అమలుచేస్తున్నట్లు ఇప్పటికే పదిరోజుల క్రిందట 'వార్త' ప్రచురించింది. ఈ సాంకేతికతను రానున్న మార్చినెల 1వతేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలుచేయాలని ఆదేశించారు. సర్వదర్శనం కాంప్లెక్స్‌లో ఒకే భక్తుడు అధిక లడ్డూ టోకెన్లు పొందకుండా నివారించడానికి ,గదులకేటాయింపు కేంద్రాల వద్ద, కాషన్ డిపాజిట్ కౌంటర్ల వద్ద ఈ టెక్నాలజీని వినియోగిస్తారు. ఇది అందూబాటులోకి వస్తే భక్తులకు మరింత పారదర్శకంగా సేవలందుకునే వీలుంటుంది. ప్రస్తుతం తిరుమలలో గదులు పొందేసమయంలో ఆయా కౌంటర్ల వద్ద భక్తుడి ఫోటోను తీసుకుంటున్నారు. తిరిగి ఖాళీ చేసేసమయంలో ఎస్ఎంఎస్ కోడ్‌నంబర్‌తో సరిపెట్టేస్తున్నారు. ఇలా కొన్ని సమయాల్లో గదులు తిరిగి వేరే భక్తులకు కేటాయిస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఈ విధానం అమలుచేస్తున్నారు.

# సంప్రదాయాలకు పెద్దపీట



అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

### శివయ్యకు పట్టు వస్త్రాలు

### ఇది పూర్వజన్మ సుకృతం

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** టిటిడి సంప్రదాయాలకు, సంస్కృతికి, ధార్మికతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని టిటిడి ఇఒ ధర్మారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన వేదపండితులు, పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్‌తో కలసి శివయ్య పట్టు వస్త్రాలు అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టిటిడి కళ్యాణోత్సవానికి సారెఅందించే సంప్రదాయం ఉంది. ఈ నేపధ్యంలో సోమవారం టిటిడి ఇఒ దంపతులు సంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలను తెచ్చారు.

**మేళ తాళాలతో స్వాగతం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలకమైన ఉత్సవం కళ్యాణోత్సవం. ఈ కార్యక్రమాలకు టిటిడిచే పట్టువస్త్రాలను అందించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో టిటిడి వేదపండితులు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ సతీమణి వెంటరాగా పట్టువస్త్రాలను తెచ్చారు. వారికి ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఒ విక్ సాగర్‌బాబు రాజగోపురం ఎదురుగా ఉన్న వాహనాల మండపం వద్ద స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు తాళాలు తప్పెట్లతో స్వాగతం ఏర్పాటు చేసారు. మండుటెండలో కూడా భక్తులు ఈ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టువస్త్రాలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్‌లు తట్టల్లో పట్టు వస్త్రాలను తీసుకోగా బిక్షాల గాలిగోపురం నుంచి ఊరేగింపుగా రంగుల గోపురం, పాతాళవినాయకుడు ఆలయం నుంచి కంచుగడప నుంచి అలంకార మండపం వద్దకు తీసుకొచ్చారు. అక్కడ ఆలయ అర్చకులు, అలంకార గురుకుల్స్‌కు పట్టు వస్త్రాలను అందించారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

**పూర్వ జన్మ సుకృతం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి పట్టు వస్త్రాలను అందించిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి విజయస్థంభం వద్ద మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అందించటం పూర్వజన్మ సుకృతమన్నారు. ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ఉన్నంత సేపు ప్రశాంత అనుభూతి కల్గుతుందన్నారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం. దీని ప్రకారం నేడు పట్టు వస్త్రాలు అందించామన్నారు. రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భోళాశంకరుని ప్రార్ధించామన్నారు. భక్తుల సేవల్లో నిమగ్నమై సుపరిపాలన అందిస్తున్న ఛైర్మెన్‌కు అభినందించారు.

## అధికారనంది, కామధేనువు వాహనాలపై స్వామిఅమ్మవార్లు



అధికార నందిపై స్వామి,కామధేనుపై అమ్మవారు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం భోళాశంకరుడు అధికార నందివాహనంపై, అమ్మవారు కామధేను వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాధారణంగా ఉదయం 10 గంటలకు ఉత్సవం ప్రారంభం అయ్యింది. సుమారు మూడు గంటలపాటు పట్టణంలో ఉత్సవం సాగి భక్తుల పూజలు అందుకుంది. ఆదివారం రాత్రి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించిన అధికారులు సోమవారం అధికార నంది, కామధేను వాహనాలపై ప్రతిష్టించి ఉత్సవం జరిపారు. త్రినేత్రుని ఎంతో చక్కగా అలంకరించారు. శాస్త్రోక్తంగా మేళతాళాలు మంగళవాయిద్యాలతో శివయ్యగోపురంగుండా స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు తెచ్చారు. దివ్యాలంకార భూషితురాలైన అమ్మవారిని కామధేనువాహనంపై ప్రతిష్టించి భక్తులకు దర్శనం కల్పించారు. మండుటెండలో వాహన సేవ సాగింది. అయితే ముందుగా దేవస్థానం ట్యాంకర్‌తో రోడ్లమీద నీటిని చల్లుకుంటూ ముందుకు సాగారు. ఉత్సవాల్లో ఏడవ రోజు స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో రాజేష్ గురుకుల్, సురేష్‌గురుకులు, ఎంతో చక్కగా అలంకరించారు.

ఉత్సవానికి ముందు వివిధ నాట్యబృందాలు, కోలాటాలు, గెరిగే, పంచవాయిద్యాలు, బ్యాండు మేళాలు వెళుతుండగా బాణసంచాను కాలుస్తూ ముందుకుసాగించారు. పట్టణంలో తన భక్తుల నుంచి నైవేద్యాలు, హారతులందుకుంటూ కైలాస నాధుడు సాగారు. ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం ముందుకు సాగింది. ఉత్సవంలో ఎన్నో మెలుకువలతో టెంపుల్ సూపరిటెండెంట్ లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ దఫేదారు సుబ్బయ్యలు పర్యవేక్షించుకుంటూ సాగించారు. ఉత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూఅగ్రహారం, నగరి వీధి, బజారువీదుల మీదుగా సాగింది.

# బందోబస్తు, పర్యవేక్షణ అద్భుతం



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పని చేస్తున్న పోలీసు అధికారులు ఎంతో జవాబుదారి తనంతో సేవే పరమావధిగా క్రమశిక్షణే విధి నిర్వహణగా ఆచరిస్తూ ఈ ఏడాది శివరాత్రికి జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి అదనపు సిబ్బంది రాకున్నా ఉన్న సిబ్బందితోనే డివైయస్‌పి విశ్వనాధ్, అర్బన్ సిఐ అంజూయాదవ్, ఎస్ఐ తిమ్మయ్యలు ఎలాంటి ఇబ్బందిలేకుండా నిర్వహించారు. వారిని దిశ నిర్దేశం చేయటంలో అర్బన్ ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, ఎఎస్‌పి సుప్రజ కృషి అభినందనీయం.

**విమర్శలను ఛాలెంజ్‌గా తీసుకొని**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గత ఏడాది పోలీసులు తమ బంధువుల దర్శనాలకే ప్రాధాన్యత ఇచ్చారని ఈ సారి అలా జరిగితే అంగీకరించేది లేదని ముక్కుసూటిగా వ్యాఖ్యానించారు. ఈ విమర్శలను స్థానిక పోలీసులు ఛాలెంజ్ తీసుకొని వ్యవహరించారు.

శివరాత్రి పర్వదినాన డివైయస్‌పి గత ఏడాది అనుభవంతో ప్రవేశం బయటకువెళ్లు దారులను వేర్వేరుగా ఉండాలని సూచించారు. అయితే శివరాత్రి పర్వదినాన నాల్గవ గేటువద్ద తాళాలు తగిలించారు. దాంతో సగం సమస్య పరిష్కారమైంది. ఆ రోజు ఎంతో పటిష్టంగా బందోబస్తును ఏర్పాటు చేసారు. దాంతో ప్రతి ఒక్కరు సుదర్శనం చేసుకున్నారు. పోలీసుల్ని అభినందించారు.

**ట్రాఫిక్ సిబ్బంది పని తీరు అద్భుతం:**

వారి విజయానికి క్రమశిక్షణతో పని చేసే ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ సిఐ వెంకటప్ప, ఎస్ఐ విజయ కుమార్, ఎఎస్ఐలు రియాజ్ జనార్ధన్‌నాయుడు వారి సహాచరులు బాలాజి, వెంకటేశ్వరరావులుసేవే పరమావధిగా, క్రమశిక్షణ, జవాబుదారి తనంతో వ్యవహారించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పోలీసు పని తీరు ఒక ఎత్తు అయితే ట్రాఫిక్ పని తీరు మరో ఎత్తు అని చెప్పవచ్చు. శివరాత్రి రోజు ఆలయంలోనే తిష్టవేసిన పోలీసులు పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించుటకు పట్టువదలని విక్రమార్కుల్లా పట్టుబట్టారు.

ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించారు. ఇక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అర్బన్ ఎస్‌పి ఆదేశాలతో డివైయస్‌పి విశ్వనాధ్ ప్రణాళికా బద్దంగా వ్యవహారించారు. వెయ్యిమంది అవసరమైన చోట ఎలాంటి వివాదాలు, విమర్శలు లేకుండా డివిజన్‌లో ఉన్న సిబ్బందితోనే పక్కాగా నిర్వహించారు. ఆయనకు సిఐలు అంజూయాదవ్, రూరల్ సిఐ అజయ్ కుమార్, విక్రమ్, ఆరోహణ రావు, శివరాముడు ఎంతో సహాకరించారు. ఇక కానిస్టేబుల్స్ రేయంబవళ్లు విధులను నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయ అధికారుల సమయపాలన భేష్‌గా సాగింది. ఇక మున్సిపాలిటి సహాకారం అద్భుతం అని చెప్పవచ్చు. వారం రోజులుగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో నాలుగురోజులుగా ప్రధాన ఉత్సవాలు జరుగుతున్నాయి. అయితే ఈ ఉత్సవాల్లో దేవస్థానం సహాయకుల్లో మొదటి జాబితాలో మున్సిపాలిటి ఉంది. ముఖ్యంగా నాలుగు మాడావీధులు, సన్నిధి వీధికి సంబంధించి మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్, రేయింబవళ్లు ప్రత్యేక శ్రద్ద వహించారు. ఆయన సూచనలతో శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బంది రేయింబవళ్లు పరుగులు తీసారు. రోడ్డు మీద ఒక్క చెత్తముక్క కూడా లేకుండా శుభ్రం చేసారు. శివభక్తులు ఒక్కరోజు జాగరణ చేస్తే కమిషనర్ బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచీ ప్రతి రోజూ జాగరణే. వారి సిబ్బందికి శివరాత్రి చూపించారు. క్రమశిక్షణను తాను ఆచరించి తన సిబ్బందికి మార్గదర్శకం కావాలనే లక్ష్యంతో ఆయన ప్రతి రోజూ వేకువ జామున 5గంటలకే వీధుల్లో హాజరై కార్మికుల్ని ఉత్తేజపరచారు. అంతేకాక ప్రణాళిక బద్దంగా వ్యవహారించారు. ఎక్కడ చెత్తగాని ప్లాస్టిక్ గ్లాసులు గాని కవర్లుకాని కనబడకుండా చర్యలు తీసుకున్నారు.

## ఆయుర్వేద వైద్యానికి ప్రపంచవ్యాప్త ఆదరణ

### ఇష్టపడి చదివితే మంచిభవిష్యత్తు: టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ అనంతర పరిణామాల నేపధ్యంలో ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని టిటిడి జెఇఒ సదాభార్గవి చెప్పారు. విద్యార్థులు ఆయుర్వేద వైద్యాన్ని ఇష్టపడి చదివి లోతైన పరిజ్ఞానం సంపాదిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో 2022-23బ్యాచ్ నూతన విద్యార్థులకు 15రోజుల శిక్షణా కార్యక్రమం కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర స్వామి పాదాలచెంత చదువుకోవడం విద్యార్థుల పూర్వజన్మ సుకృతమన్నారు. ఎంబిబిఎస్ సీటు రానందువల్ల ఆయుర్వేద వైద్యంలో చేరామనే అభిప్రాయం ఉంటే వెంటనే వదిలేయాలన్నారు. ఎంబిబిఎస్ సీటు వదలుకుని ఆయుర్వేద వైద్య కోర్సులో చేరుతున్న వాళ్లు చాలామంది ఉన్నారన్నారు. భారతీయ సనాతన వేదాలతో మిళితమైన ఆయుర్వేద వైద్యాన్ని ప్రపంచమంతా ఆదరిస్తోందన్నారు. కోవిడ్ సోకిన వారు, కోవిడ్ సోకకుండా ముందుజాగ్రత్తలు పాటించిన వారు ఆయుర్వేద కషాయాలు, మందులు వాడిన విషయం అందరికీ తెలుసునన్నారు. భారతీయుల వంటిల్లే పెద్ద ఔషధాలయం అని అమె చెప్పారు.

వార్త

మంచి పనిని మించిన పూజ లేదు,
మానవతను మించిన మతం లేదు

-అంబేద్కర్

# రాణాల్లో పెరుగుతున్న హింస!


ఆదుకోవాల్సిన చేతులే అరాచకానికి, హింసలకు పాల్పడుతూ అమాయకుల ప్రాణాలు తీస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? పోలీసుల్లో మార్పులు తీసుకురావాలని ముఖ్యంగా ఫ్రెండ్లీ పోలీసులుగా తయారు చేయాలని ఒకపక్క ప్రయత్నాలు చేస్తుంటే మరొక పక్క కొందరు పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పోలీసు శాఖప్రతిష్టకు మచ్చ తీసుకువస్తున్నది. పోలీసుస్టేషన్లలో పెరుగుతున్న హింసపట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం కొందరు పోలీసు అధికారులు, ఉద్యోగుల ప్రవర్తన, వ్యవహారశైలి కారణంగా మొత్తం పోలీసు శాఖే అప్రతిష్టపాలవుతున్నది. తాజాగా తెలంగాణలో మెదక్‌పట్టణ పోలీసు స్టేషన్‌లో ఖదీర్‌ఖాన్ అనే నిరుపేద కస్టడీ మరణం సంచలనం రేపింది. చైన్‌స్నాచింగ్ కేసులో పోలీసులు అనుమానంతో కస్టడీలోకి తీసుకొని అయిదు రోజులపాటు చిత్రహింసలకు గురిచేయడంతో అనారోగ్యం పాలై గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరణించాడు. పోలీసుల దెబ్బలవల్లనే మరణించాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌తోసహా మరో ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటువేశారు. దీనిపై సమగ్ర విచారణకు తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ఇది మొదటిదికాదు. ఎన్నో జరిగాయి.గడిచిన ఏడేళ్ల కాలంలో ఎనిమిదిచోట్ల ఇటువంటి సంఘటనలు జరిగితే అందులో నాలుగు లాకప్ డెత్‌లు, మరో నాలుగు కస్టడీ మరణాలు వెలుగుచూశాయి. 2020-21 జూన్‌లో యాదాద్రిజిల్లా అడ్డగూడూరు పోలీసుస్టేషన్‌లో దళిత మహిళ మరియమ్మ పోలీసు లాకప్‌డెత్‌లో మరణించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపగా దీనిపై స్పందించిన ప్రభుత్వం బాధ్యులైన అధికారులతోపాటు కానిస్టేబుల్స్‌పై కూడా చర్యలు చేపట్టింది. రెండు లక్షల రూపాయలు దొంగలించారనే కారణంగా తల్లీకుమారులైన మరియమ్మ, ఉదయ్‌కిరణ్‌పై కేసు నమోదు చేసి విచారణ కోసం పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి తీవ్రంగా కొట్టడంతో తల్లి మరియమ్మ మరణించింది.దీనిపై జాతీయ ఎస్సీకమిషన్ తీవ్రంగా స్పందించింది. ఆ సంఘటన మరువకముందే తాజాగా మెదక్ పట్టణంలో చోటు చేసుకున్న సంఘటన చర్చనీయాంశమైంది.తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పోలీసు కస్టడీ మరణాలు యేటా పెరుగుతూనే ఉన్నాయి. కేంద్ర హోంశాఖ 2020 ఏప్రిల్‌లో లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ 2019 ఏప్రిల్ ఒకటి నుంచి 2020 మార్చి 31వరకు 113 మంది పోలీసు కస్టడీలో మరణించినట్లు ప్రకటించింది. దోపిడీ, దొంగతనాలు, అఘాయిత్యాల కేసుల్లో చిక్కుకున్నవారే ఎక్కువగా పోలీసు హింసకు గురవుతున్నారు.కొందరు పోలీసులు అత్యుత్సాహంతో అతిగా ప్రవర్తించి చిత్రహింసలు పెడితే ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. పోలీసు స్టేషన్లలో పెరిగిపోతున్న హింసపై దేశవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని పాలకులు చెప్తున్నా ఆచరణలో కన్పించడం లేదు. వాస్తవంగా చూస్తే బ్రిటిష్‌పాలకులు భారత్‌ను వీడిపోయి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా పోలీసు వ్యవస్థలో వారి పాలన ఛాయలు నేటికీ కొనసాగుతున్నాయి.1857 నాటి ప్రథమ స్వాతంత్య్రం సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత సాధించేందుకు 1861లో పోలీసుచట్టాన్ని ప్రవేశపెట్టారు. నేటికీ అదే చట్టం కొనసాగుతుందని చెప్పొచ్చు. కొన్ని రాష్ట్రాల్లో ఈచట్టాన్ని కొంతమేరకు సవరించినప్పటికీ పూర్తిగా తొలిగించలేకపోయారు. స్వాతంత్య్రం తర్వాత మొదటిసారిగా పోలీసుశాఖలో సంస్కరణలకోసం1977లో కేంద్రం జాతీయ పోలీసు కమిషన్‌ను నియమించింది. పోలీసు సంస్కరణలకు సంబంధించి ఆ కమిషన్ పలు ప్రతిపాదనలు చేసింది.వాటిలో అనేక అంశాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. దీనిపై పదవీవిరమణ పొందిన ప్రకాశ్‌సింగ్,ఎన్‌కే సింగ్ ఇద్దరు ఉన్నతాధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించి విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఏడు ఆదేశాలను అమలు చేయాలని సూచించింది. ఆదేశాలను రాష్ట్రాలు పాటిస్తున్నాయా? లేదా అని సర్వోన్నత న్యాయస్థానం 2008లో ముగ్గురు సభ్యులతో పరిశీలన కమిటీని నియ మించింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోసహా దాదాపు ఏ రాష్ట్రంలోనూ సుప్రీంఆదేశాలు అమలు కావడం లేదని తేలింది. ఆ తర్వాత కొన్నిరాష్ట్రాలు కొంతమేరకు అమలు చేస్తున్నా పూర్తిస్థాయిలో అమలు కాలేదని చెప్పొచ్చు. పోలీసు స్టేషన్లల్లో నిందితులు చిత్రహింసలకు గురి కాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని పోలీసు స్టేషన్లల్లో వాటి పరిసర ప్రాంతాల్లో పూర్తిగా కన్పించేలా సిసిటివీ కెమె రాలను ఏర్పాటు చేయాలని పరమవీర్‌సింగ్ సైనీవర్సెస్ బల్వీర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు 2020లో ఆదేశాలు ఇచ్చింది. అంతేకాదు జిల్లా రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. నేటికీ దేశంలోని అనేక పోలీసుస్టేషన్లల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లు కాలేదనే చెప్పొచ్చు.అధికశాతం ఈ హింసలు నిరుపేదలు, దళితులు, గిరిజనులు, బిసిలు, రాజకీయ అండలేని వారిపైనే జరుగుతున్నాయి. సీఆర్‌పీసీ, ఐపీసీ ఎవిడెన్స్‌యాక్ట్ తదితర చట్టాల్లో సంస్కరణలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతున్నదని మొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. కనీసం ఆ సంస్కరణలు అయినా అమ లైతే కొంతలోకొంత మార్పు వస్తుందేమో. ఏదిఏమైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

జరిగిన దానికై వెనక్కి చూడక, జరగబోయే దానికై ముందుకు నడువు. చదరంగంలో వలెనే జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజిమిన్ డిజ్రాయలి

పశుత్వం నుండి రావటం, మానవత్వంతో జీవించడం, దివ్యత్వంతో అంతమొందటమే మానవ లక్షణం.



సత్యసాయిబాబా

# ప్రజావాక్కు



## మాతృభాషను బతికించండి

మాతృభాషను విద్యార్థులకు దూరంచేస్తే ఆజాతికి సంబంధించిన సంస్కృతీ సాంప్రదాయాలు సైతంవారికి చేరవని పాలకులు గ్రహించాలి. పలురాష్ట్రాల్లో ప్రాథమికస్థాయిలో మాతృభాషకే పట్టం కడుతున్నారు. ఆంగ్లభాష అవసరమే అయినా మాతృభాషను విస్మరించరాదు.మన మాతృభాష అయిన తెలుగు భాషకు పూర్వపు వైభవం రావాలంటే తెలుగు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఒకప్పుడు వెలుగు జిలుగులు విరజిమ్మిన తెలుగు భాషకు పరభాషా వ్యామోహమనే గ్రహణం పట్టి మబ్బులు కమ్మేస్తున్నాయి.దాంతో మనసంస్కృతీ సాంప్రదాయాలుమరుగునపడుతున్నాయి. మాతృభాషను ప్రోత్సహించే తెలుగు పత్రికలు కనుమరుగవుతున్నాయి.ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలముఖ్యమంత్రులు మాతృభాషలోచదివిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే, మాతృభాష పట్లమక్కువ ఏర్పడుతుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## పోలీసులు ఆత్మవిమర్శ చేసుకోవాలి

తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సభకుముందుగా అనుమతిచ్చిన పోలీసులు ఆ తర్వాత ఆయన కుఅనుమతి లేదనిరోడ్డులపై బైఠాయించి అడ్డుకోవడం సరి కాదు. ఏ కారణాలతో అనుమతి నిరాకరించారో ఆ కారణాలు సహేతుకం కాదని ఆయన సభ విజయవంతంగా నిర్వహించి నిరూపించారు. మరి తప్పు పోలీసులదా లేక చంద్రబాబుదా? ఈ విపరీత పోకడలను ప్రజాస్వామ్య ప్రియులందరూ ముక్తకంఠంతోఖండిస్తున్నారు.రాజకీయపార్టీల, ప్రజాసంఘాల ప్రజాస్వామ్య హక్కులను పోలీసులుహరించలేరు.రేపటి నాడు ఇదే అంశంపై పోలీసులు న్యాయస్థానం ముందు దోషులుగా నిలబడవలసి వస్తుంది. అప్పుడు ఈ పాలకులు వారిని కాపాడలేరు.ఇప్పటికేతమ దురుసుప్రవర్తనతోన్యాయస్థానం చివాట్లు తింటున్న వైనాన్ని పోలీసులు గుర్తెరిగి విధులు నిర్వహించాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

## అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగర పాలక సంస్థలు స్మశానాల్లో శవం దహనానికి మూడు నుండి ఐదు వేల దాకా పేద, గొప్ప అన్న బేధం లేకుండా అధికారికంగావసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నా పాలకులు వెనుకడుగు వేయకపోవడం ఆందోళనకరం.పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి.

-ఎన్.సురేష్‌కుమార్,విజయవాడ

## ఉపాధి పరిశ్రమలు

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడిదారీ సంస్థలు పరిశ్రమల స్థాపనకు ఆలోచిస్తున్నాయి.పరిశ్రమల స్థాపననిరుద్యోగ నిర్మూలనకు, యువతకు, విద్యావంతులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉండాలి. ప్రభుత్వరంగంతోపాటుగా ప్రైవేట్ రంగంలో కూడారిజర్వేషన్లు కల్పించే విధంగా ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వడం. సబ్సిడీలు ఇవ్వడం, రుణాలు ఇవ్వడం జరుగుతుంది. కనుక ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించడంకోసం పరిశ్రమలలో యంత్ర పరికరాల ఉపయోగం తగ్గించి నిరుద్యోగులకు ఉపాధి చూపి ఆర్థిక సామాజిక అభివృద్ధికి పరిశ్రమల స్థాపన కృషి చేయాలి. స్థానిక యువతకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. రెండవ ప్రపంచవర్షప్రణాళికలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత కల్పించడం జరిగింది.ఈ ప్రాంత నిరుద్యోగులు ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఘరానా పెద్దలు!

దేశవ్యాప్తంగా కేంద్ర నేరపరిశోధకసంస్థలు చేపట్టిన దర్యాప్తులు, కేసుల విచారణ నత్తనడకన కొనసాగుతుండడం పాలకులకు దోషులను శిక్షించాలన్న చిత్తశుద్ధి లేదన్న అభిప్రాయం సామాన్యులకు సైతంకలుగుతుంది.నిజం బయటకు రావాలంటూ చిలకపలుకులు పలుకుతూ దర్యాప్తులు ముందుకు సాగకుండా అవాంతరాలు సృష్టిస్తున్నారు. కోర్టులు ఆదేశించినా దర్యాప్తు సంస్థలు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం లేదంటే దీనివెనుక రాజకీయ అధికారం చెలాయిస్తున్న ఘరానా పెద్దల హస్తం ఉందని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇక వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుంది?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## హిందూ ధర్మాలను వక్రీకరించరాదు

ప్రాచీన భారతదేశంలో హిందూ ధర్మాలు విలసిల్లుతున్నాయి. అయితే కొంత మంది మన సనాతన ధర్మాలను వక్రీకరిస్తున్నారు అది తప్పు. అన్ని మతాలకు, కులాలకు దిశానిర్దేశం చేసేది మన హిందూమతం. హిందూ పూజారులు సర్వేజనా సుఖీనోభవంతు, లోకా సమస్త సుఖినోభవంతు అని ఆశీర్వదిస్తారు. సర్వజనులంటే అన్నిమతాలు, కులాలు అందులో ఉంటాయి. లోకాలు అంటే భూగోళంలో ఉండే ఇతర దేశాలు ఉంటాయి. అన్ని మతాల వారిని ఆశీర్వదించినట్లే కదా. మరి హిందూ మత ధర్మాలను వ్యతిరేకించడం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

# మాతృభాషల అంతర్ధానం, చరిత్రకు తీరని ద్రోహం

**తెలుగు పదానికి ఎన్నోఅర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం లేవికి దర్పణం. తెలుగు ఒక మనోజ్ఞమైన పూలవనంలో విరిసిన అరుదైన భాషాపుష్పం. తెలుగు వ్యాకరణం భాషకు అలంకారం. తెలుగుభాష ఉప్పునీటి సంద్రంలో కలిసిపోతున్న జాడలుఅగుపిస్తున్నాయి. తెలుగుభాషా ఔన్నత్యం గతచరిత్రాల మిగిలిపోతున్నది. తెలుగుభాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి,కూలిపోయి, కన్నీటి ప్రవహమై కదలిపోతున్నది.ఇకనైనా తెలుగుభాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. భాషల పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

మాతృభాషల పరిరక్షణ విషయంలో మొద్దునిద్ర పనికిరాదు. ఆంగ్లభాష ఆధిపత్యం చెలాయిస్తున్న వర్తమాన చరిత్రలో అంతరిస్తున్న ప్రపంచభాషలను పునర్జీవింప చేయాలి. భాషల పరిరక్షణకు కృషిచేయాలి. తమకుంటూ ఒక గుర్తింపు, తమ దేశానికి, తమ ప్రాంతానికి ఒక విశిష్టతను చేకూర్చి, తమ ఉనికిని కాపాడుకోవడానికి చేసే ప్రయత్నాల్లో భాగంగా వివిధ రూపాల్లో ప్రపంచంలో అనేక ఉద్యమాలు జరిగాయి. అలాంటి ప్రయత్నాల్లో భాగంగా సాగిన మహా ఉద్యమమే బంగ్లా భాషోద్యమం. తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణి పౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లాప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపందాల్చింది.1952వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుత బంగ్లాదేశ్) సాగించిన మహోధృతమైన భాషాపోరాటం రక్తపాతానికి దారితీసింది. తదనంతరం జరిగిన పరిణామాల గురించి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. మాతృభాషలను పరిరక్షించవలసిన అవశ్యకతలను, అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్టాపన కోసం యునెస్కో ప్రతీ యేటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది. దీనికి అప్పట్లో సాగిన బంగ్లాప్రజల భాషోద్యమం స్ఫూర్తి. అంతర్జాతీయ భాషల విషయం ప్రస్తావించే ముందు మన తెలుగు భాషా ప్రస్థానం గురించి విశ్లేషించాలి. తెలుగుఅక్షరాలు ప్రపంచ భాషావనంలో విరబూసిన పరిమళసుమాలు. తెలుగు పదాలు తెలుగు భాషా వినీలాకాశంలో మెరిసే అందమైన నక్షత్రాలు. అరవిరిసిన మందారాలు. తెలుగు పలుకు అందమైన హరివిల్లు. కవ్వంతో చిలికిన వెన్నలా గోచరించే తెలుగుభాషా రసాస్వాదనం తెలుగు నాలుకల పూర్వజన్మ పుణ్యఫలం. పొలాల్లో, హలాల్లో, కవుల కలాల్లో, గాయకుల గళాల్లో కదం తొక్కే భాష తెలుగు. అయితే ఇది ఒకప్పటి మాట. దినదిన ప్రవర్ధమానంగా సాగవలసిన తెలుగు పరభాష పరభాషావ్యామోహ ఫలితంగా తెలుగు గొంతులకు గరళ సదృశంలా మారింది. అవహేళనలకు గురవుతున్నది. ప్రపంచ భాషలను పరిరక్షించుకోవాలనే లక్ష్యం భాషల అంతర్థానంతో నీరుగారి, నిస్సహాయంగా మిగులుతున్నది. ఇతర భాషల విషయం అలావుంచి తెలుగుభాష గురించి, తగ్గిపోతున్న తెలుగు వాడకం గురించి ఆలోచిస్తే భాషాభిమానులకు భేదం కలుగక మానదు. ఆంగ్లభాషా ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా అంతరిస్తున్న మాతృభాషలను పరిరక్షించవలసిన తరుణం ఏర్పడింది. జనని, జన్మభూమి స్వర్గంకంటే అత్యంత ప్రధానమైనవి. దేశభక్తిని, మాతృభక్తిని వదిలేసి, జీవించడం మానసిక మరణం లాంటిది. విశ్వసౌభ్రాతృత్వ భావన సదా వాంఛనీయమే. ఇదే సందర్భంలో మనల్ని మనం అవమానించుకుంటూ, కేవలం స్వలాభం కోసం ఇతరులపై చూపించే కృత్రిమ మమకారాన్ని వదిలిపెట్టాలి. భాష విషయంలో కూడా ఇదేసూత్రం అన్వయించాలి. ఉపాధి కోసమో, ఉద్యోగం కోసమో వివిధ దేశాల సంస్కృతీ సాంప్రదాయాలను అవగతం చేసుకోవడం కోసమో, విజ్ఞాన సముపార్జనకోసమో, పరభాషలను నేర్చుకోవడం తప్పనిసరి. పరభాషలను నేర్చుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇదే సందర్భంలో మన మాతృభాషలను గౌరవించి, మాతృభాషల మనుగడను కొనసాగించవలసిన చారిత్రక అవసరాన్ని మరువరాదు. దురదృష్టవశాత్తూ పరభాషా వ్యామోహంతో మాతృభాష గొంతు నులిమేయడం మాతృగర్భ విచ్ఛేదనం లాంటిది. భ్రూణహత్యా సదృశ్యమైన అవాంఛనీయమైనచర్య. ప్రపంచంలో ఎన్నో భాషలు మనుగడ సాగించాయి. మరికొన్నిభాషలు పరభాషాధిక్యతతో అంతరించిపోయాయి. వేలాది సంవత్సరాల చరిత్ర గల వేలాది భాషలు కేవలం వేళ్ల సంఖ్యలో లెక్కించే దీనస్థితికి చేరుకున్నాయి. వివిధ దేశాల,ప్రాంతాల ప్రజల సంస్కృతిని, అస్థిత్వాన్ని కొనసాగించాలంటే వారివారి మాతృభాషలను కూడా గుర్తించి గౌరవించి, పరిరక్షించవలసిన బాధ్యత




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ఎంతైనా ఉంది. అంతరించిపోతున్న మాతృభాషలను రక్షించి, వాటి మనుగడను కొనసాగించాలనే లక్ష్యంతో యునెస్కో 2020వ సంవత్సరం నుండి ప్రతి యేటా ఫిబ్రవరి 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా 'మాతృభాషా దినోత్సవం' నిర్వహిస్తున్నది. ప్రపంచంలో ప్రస్తుతం సుమారు 190 కోట్లమంది ప్రజలు ఆంగ్లభాషను మాట్లాడుతున్నారు. సుమారు 60 దేశాల్లో ఆంగ్లం అధికారభాషగా చెలామణిలో ఉంది.బలమైన దేశాలు, ఇతర దేశాలను ఆక్రమించుకొని, ఆయా దేశాల భాషలను, సంస్కృతిని నాశనం చేయడం వలన వలస పాలన, సామ్రాజ్యవాద శక్తుల ప్రభావం వలన ఆంగ్లభాషా ప్రాభవం పెరిగింది. ఆంగ్లభాషతో పాటు, స్పానిష్ అరబిక్, ఫ్రెంచ్, రష్యన్, పోర్చుగీసు,రష్యన్ భాషలు ప్రపంచంలో తమ ఆధిక్యతను కొనసాగిస్తున్నాయి. మనదేశంలో హిందీ అత్యధికులు మాట్లాడే జాతీయ భాష. ప్రపంచంలో వంద కోట్లకుపైగా హిందీ మాట్లాడతారు. మరికొన్ని ఇతర దేశాల్లో కూడా హిందీ అధికార భాషగాఉంది. హిందీభాష తర్వాత మనదేశంలో బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ భాషలు అత్యధికంగా మాట్లాడే ప్రాంతీయ భాషలు. ఒకప్పుడు ఎంతో వైభవాన్ని చవిచూసిన తెలుగుభాషా వైభవం క్రమేపీ క్షీణిస్తున్నది. భారతదేశంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు మూడవ స్థానానికి దిగజారింది. తెలుగుభాష మాట్లాడేవారి సంఖ్య 8.11 కోట్లు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతో పాటు యానాం, అండమాన్ నికోబార్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ వంటి ప్రాంతాల్లోను, ఇతర దేశాల్లోను కూడా తెలుగు తన అస్థిత్వం కొనసాగిస్తున్నది. అయితే తెలుగు భాష ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యానికి గురికావడం, తెలుగు మాట్లాడడం నామోషీగా భావించడం దురదృష్టకరం.భావదారిద్ర్యంతో మనం మన మాతృభాష తెలుగుకు తెగులు అంటిస్తున్నాం. ఆంగ్ల భాషా పైత్యంతోతెలుగుభాషను అంధకారంలోకి నెట్టడం హృదయ శల్యం. తెలుగును విస్మరించి,ఉపాధికి పనికిరాదని అనుమానించి, అవమానించడం తెలుగు నేలపై తెలుగుపరాయి భాషగా పరిగణింపబడడం ఆవేదనకు గురిచేసే అంశం. సుమనోహరమైన అక్షరాల అల్లికతో, తేనె లాంటి పదాల పొందికతో ప్రవాహ సదృశ్యంలా సాగే అతి ప్రాచీనమైన మన తెలుగు భాష అత్యంత మనోహరమైనది. గ్రాంథికమైనా, వ్యవహారికమైనా, పొగడ్తలకైనా, తెగడ్తలకైనా, ముచ్చటైన, ఒద్దికైన ముదిపాల భాష మన ముంగిటనుండగా ఆంగ్లభాషావ్యామోహంతో అమ్మభాషను తృణీకరించడం దారుణం. ఆంగ్లేయులు వారి భాషపై మమకారంతో మనదేశంలో ఆంగ్లాన్ని ప్రవేశపెట్టినా, బ్రౌన్ లాంటి మహామహులెందరో తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని గుర్తించి, గౌరవించారు. తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని కొనియాడడానికి కొలబద్దలు లేవు. శతాబ్దాల చరిత్రగల ప్రాచీన భాషమన తెలుగు.ఏ భాషకూ అందనంత శిఖరాగ్రభాగాన కొలువైయున్న తెలుగుభాషను నిర్లక్ష్యంచేయడం మనంకూర్చున్న కొమ్మను మనం నరుక్కున్న చందంగా ఉంది. మన రాష్ట్రాలన్నీ భాషా ప్రతిపదికనే విభజింపబడ్డాయి. ఈ విషయాన్ని మనం మరువకూడదు. మన భాషను అణగద్రొక్కడానికి ఇతర రాష్ట్రాలు అనేక ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ తెలుగుభాష ప్రాచీనభాష హోదాను సొంతం చేసుకుంది. తెలుగుభాషా వికాసమంటూ హోరెత్తించిన వారంతా నేడు మౌనముద్రలోకి జారుకున్నారు. బతుకుదెరువుకు ఆంగ్లభాష ఎంత అవసరమో ఎలా బతకాలో నేర్పిన మాతృభాష కూడా అంతే అవసరం. అలాంటి మాతృభాష 'మృతభాష'గా మారుతుంటే తెలుగు భాషాభిమానుల ఘోష కంఠశోషగానే మిగిలిపోవడం మన భావదారిద్ర్యానికి నిదర్శనం. తేనెలొలుకు తేటతెలుగు నిస్తేజంగా మారడం అత్యంత బాధాకరం. మాతృభాష మనసులో నుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పుట్టుకొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ, మాతృభాషను కాపాడుకోవాలి. తెలుగుభాష మన మాతృభాష కావడం మన అదృష్టం. అలాంటి తెలుగుభాషకు తెగులు పుట్టించడం మన భావదారిద్ర్యం. తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం లేవికి దర్పణం. తెలుగు ఒక మనోజ్ఞమైన పూలవనంలో విరిసిన అరుదైన భాషాపుష్పం. తెలుగు వ్యాకరణం భాషకు అలంకారం. తెలుగుభాష ఉప్పునీటి సంద్రంలో కలిసిపోతున్న జాడలు అగుపిస్తున్నాయి. తెలుగుభాషా ఔన్నత్యం గతచరిత్రాల మిగిలిపోతున్నది. తెలుగుభాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి, కన్నీటి ప్రవహమై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగుభాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. భాషల పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలి. భాషలు అంతర్థానమైతే ఆయా ప్రాంతాల చరిత్ర, నాగరికత, సాంస్కృతిక సంపద కూడా అదృశ్యమయినట్టే. ఇకనైనా మేల్కొనాలి. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింపచేయాలి. ●

# వివక్షత నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

రామకిష్టయ్య సంగనభట్ల

ఐక్యరాజ్యసమితి 2007 నవంబర్ 26 నాటి సర్వ సభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలందరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజికన్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధదేశాల మధ్యస్నేహ బాంధవ్యాలు ఏర్పాటు చేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాల మధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడం, విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయానికి సంబంధించిన సూత్రాలను రూపొందించింది. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక అవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటుపడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజికన్యాయపాలన గురించికలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగిఉండడం వారిజన్మహక్కు. అయితే అలాంటిహక్కులను అధికశాతం పొందలేకపోతున్నారు. ప్రపంచ జనాభాలో 80శాతం మందికి సామాజిక భద్రతవర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తియుక్తులను వినియోగించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహదపడేందుకు అనేక రూపాల్లో ఉన్నవివక్షత అవరోధంగా మారుతున్నది. పర్యవసానంగా అధికసంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యోగులుగా ఉంటున్నారు. శ్రామికజనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీచాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్లలేకపోతున్నారు. అత్యధిక సంఖ్యా కులైన యువజన,స్త్రీ పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగిపోతున్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకులోనై తమ బంగారు జీవితాలను బలిపెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు,సమానత్వం అనేభావనలపై ఆధార పడింది.సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమానత్వం, ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపనజరగాలి.అన్నిరకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచివేయాలి.యువజన స్త్రీ,పురుషుల ఉపాధి లేమితోపాటు నానాటికీ పెరిగిపోతున్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలుగైకొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారిద్ర్యం, ఉచ్చుల నుండి విముక్తి కలిగించాలి.ప్రతిపౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి.ఉపాధి అవకాశాలు కల్పించాలి.పని ప్రదేశాల్లో మౌలికహక్కులను పరిరక్షించాలి. సామాజిక న్యాయం సాకారం కావాలంటే పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తిఉపాధి, మంచి పనిని అందించడానికి స్త్రీపురుషులకు సమాన హక్కులనుసాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం, సామాజిక న్యాయాన్ని అందించడానికి పాలకవర్గాలు కృషి సల్పాలి.●

# అంతరిక్షరంగంలో సత్తా చాటనున్న భారత్



యేచన్ చంద్రశేఖర్

ఒకప్పుడు సాధారణ సైకిల్ పై రాకెట్‌ను అంతరిక్ష ప్రయోగ కేంద్రానికి తీసుకువెళ్లిన స్థాయి నుండి అంతరిక్ష రంగంలో భారతదేశం నేడు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ అద్వితీయమైన ప్రగతి సాధిస్తోంది. దేశీయ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో గణనీయ అనుభవం గడించిన భారత్ విదేశీ ఉపగ్రహాలను సైతం అతి తక్కువ ఖర్చుతో కక్ష్యలోకి పంపుతూ అంతర్జాతీయ ఖ్యాతినార్జించడంతోపాటు విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్జిస్తోంది. మన శాస్త్రవేత్తల మేధాసంపత్తి, అకుంఠిత దీక్షతోపాటు శాస్త్ర సాంకేతిక రంగానికి పెద్దపీట వేస్తూ భారత ప్రభుత్వం తీసుకుంటున్న విధాన నిర్ణయాలు ఈ ఘనత సాధించడానికి దోహదపడుతోంది.అంతరిక్షరంగంలోమరింత పురోగతి సాధించేందుకు ప్రైవేట్ స్టార్టప్ కంపెనీలకు సంయుక్తంగా ఊతమిచ్చేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో, అంతర్జాతీయదిగ్గజం మైక్రోసాఫ్ట్‌లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి.అంతరిక్షరంగంలో పురోగతి సాధించే ఉద్దేశంతో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన భారత ప్రభుత్వం జూన్ 2020లో ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్‌ని స్థాపించింది. ప్రైవేట్ కంపెనీలు ఇస్రో మౌలిక సదుపాయాలను ఉపయోగించుకునేలా వెసులుబాటు కల్పించింది. ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేయడానికి భారత అంతరిక్ష సంస్థ వాణిజ్య విభాగంగా 'న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్'ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రైవేట్ రంగానికి ఊతమివ్వాలనే ఉద్దేశంతో ఇస్రో 'స్కైరూట్ ఏరోస్పేస్' ద్వారా అభివృద్ధి చేయబడిన దాదాపు 550 కిలోగ్రాముల బరువుగల ఒకే దశ,స్పిన్ స్టెబిలైజ్డ్ సాలిడ్-ప్రొపెల్లెంట్ రాకెట్ విక్రమ్-ఎస్‌ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ రాకెట్ ద్వారా రెండు దేశీయ, ఒక విదేశీ పేలోడ్‌లు కక్ష్యలోకి ప్రవేశపెట్టబడ్డాయి. 2022లో ప్రప్రథమంగా ప్రైవేట్ సంస్థ ద్వారా రాకెట్‌ను ప్రయోగించడంతోపాటు బహుళ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి భారతీయ అంతరిక్ష సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ఉపఖండంలోనే కాక ప్రపంచ దృష్టిని ఆకర్షించి చరిత్ర సృష్టించింది. 2023లో ఈ పరిశ్రమ మరింత పురోగతి సాధించి దాదాపు 300 మిలియన్ డాలర్ల ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు బహుళ కక్ష్యలలోకి రాకెట్‌లు ఉపగ్రహాలను ఉపయోగించే అవకాశం ఉంది. ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ 5 పోలార్ శాటిలైట్ లాంచ్ వాహనాలను అభివృద్ధి చేయడానికి లార్సెన్ అండ్ టూబ్రో, హెచ్‌ఏఎల్‌లతో ఏర్పాటు చేసిన అంతరిక్ష సమ్మేళనానికి అనుమతి ఇవ్వడంతో సరికొత్త మైలురాళ్లను చూసింది. వన్‌వెబ్



భారతదేశం నుండి తక్కువ భూకక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఎన్ఎస్ఐఎల్‌తో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. అలాగే టెలికమ్యూనికేషన్స్ శాఖతో మొదటి ఉపగ్రహ బ్రాడ్‌బ్యాండ్ లైసెన్స్ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. ఇస్రో, మైక్రోసాఫ్ట్‌ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం ఇరు సంస్థలు దేశవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ప్రవేశించాలనే ఉత్సాహం గల తొలితరం సంస్థలకు సాంకేతిక సాధనాలు సమకూర్చుకోవడం, పరిశోధనా స్థాయి నుండి వాణిజ్య ఉత్పత్తి వరకు మార్గదర్శనం చేయడం, వారి ఉత్పాదనలకు మార్కెట్ వసతులు కల్పించడంతోపాటు ఈ రంగంలో నిలదొక్కుకునేలా సంయుక్తంగా చేయూత నందిస్తాయి. తొలుత ఇస్రో గుర్తించిన సంస్థలు మైక్రోసాఫ్ట్ ఫర్ స్టార్టప్స్ ఫౌండర్స్ హబ్ వేదిక ద్వారా స్థాపించబడతాయి. ఈ సంస్థలకు మైక్రోసాఫ్ట్ సాంకేతిక ఆలోచన నుండి యూనికార్న్ స్థాయికి చేరే వరకు అడుగడుగునా తోడ్పాటునందిస్తుంది.ఈ వేదిక ద్వారా ఆ సంస్థ వ్యాపారాభివృద్ధి కోసం అవసరమైన సాంకేతిక సాధనాలు, వనరులతోపాటు అత్యాధునిక పరిజ్ఞానాన్ని విస్తారమైన ఉపగ్రహ సమాచార విశ్లేషణకు వినియోగించుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఇస్రో చైర్మన్ ఎస్ సోమయ్య అభిప్రాయపడ్డారు. మైక్రోసాఫ్ట్ ఇండియా అధ్యక్షుడు అనంత్ మహేశ్వరి మాట్లాడుతూ భారత్‌లోని అంతరిక్ష స్టార్టప్ కంపెనీలు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో దేశ అంతరిక్ష సామర్థ్యాన్ని తారాస్థాయికి తీసుకువెళ్లడంలో కీలక భూమిక పోషిస్తున్నాయని అన్నారు. మా సాంకేతిక సాధనాలు, వసతులు, నైపుణ్య శిక్షణ అవకాశాలు అత్యాధునిక ఆవిష్కరణలకునాంది పలకాలని దేశంలోని స్పేస్ టెక్ స్టార్టప్‌లను శక్తివంతం చేయడానికి మేము ఇస్రోతో కలిసికట్టుగా ముందుకు సాగడానికి కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. సాధారణ సాంకేతిక పరిజ్ఞాన లభ్యతతోపాటు స్పేస్ ఇంజినీరింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తి, డిజైనింగ్,నిధులసేకరణ, విక్రయాలు, మార్కెటింగ్ సదుపాయలకల్పనలో స్పేస్ టెక్ వ్యవస్థాపకులకు మైక్రోసాఫ్ట్ మార్గదర్శక మద్దతు, కొనుగోలుదారులతో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకోవడంలో వారికి సహాయపడే విధంగా స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన శిక్షణ సమాచారం, ప్రోగ్రామ్‌లు కూడా వారికి అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. పనిలో పనిగా మైక్రోసాఫ్ట్ ఈరంగంలో వాణిజ్యపరంగా దక్షిణాసియాలో బలోపేతం చేసుకోవాలనుకుంటోంది. మైక్రోసాఫ్ట్, ఇస్రోలు సంయుక్తంగా అంతరిక్ష పరిశ్రమ నిపుణులతో స్టార్టప్‌ల కోసం విషయ పరిజ్ఞాన మార్పిడి, మేధోమథన సదస్సులుకూడా నిర్వహిస్తాయి. అంతేకాక తమ ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశపెట్టడానికి కావలసిన పథకాల రూపకల్పనలో సహాయపడడం, సాంకేతిక మద్దతు అందించడం, తమ మాధ్యమాలు, మార్కెట్ ప్లేస్‌ద్వారా వారి ఉత్పాదనలను విక్రయించే అవకాశాలను మైక్రోసాఫ్ట్ వారికి కల్పిస్తుంది. భారతదేశానికి యేడాదిపాటు జి-20 అధ్యక్షపదవి దక్కడం అంతరిక్ష రంగ పరిశ్రమకు అనుకూలాంశం. ఈ కూటమి క్లైమేట్ ఫైనాన్స్, డిజాస్టర్ రెస్పాన్స్ అంశాలపై దృష్టి కేంద్రీకరించనుండడం వల్ల భారతదేశం ప్రభావవంతమైన అంతరిక్ష ఆధారిత పరిష్కారాలను అందించి భూగ్రహంపై ప్రజల జీవితాల మెరుగుదలకు కృషిచేయనుందని ధృవ స్పేస్ వ్యవస్థాపకుడు సంజయ్ నెక్కంటి అన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఉపగ్రహాల కోసం భారీ డిమాండ్ ఉండబోతోందని, ఇది ఉపగ్రహ ఆధారిత సేవల వృద్ధికి దోహదపడుతుందని భారత అంతరిక్ష పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



సోమవారం గుంటూరులో ఏపిఎఫ్ఆర్ఎస్ యాప్‌పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

విజయవాడ వార్త

# 'స్పందన' అర్జీలకు తక్షణ పరిష్కారం

**గుంటూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలకు తప్పకుండా రశీదులుఇవ్వాలని సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారంకలెక్టరేట్‌లోని ఎస్ఆర్‌శంకరన్ సమావేశ మందిరలో జెసి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి జిల్లాలోవివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజల నుంచి ఉదయం 11 గంటలనుంచి మధ్యాహ్నం 2 వరకు 126 అర్జీలను స్వీకరించారు.. ఈసందర్భంగా జెసి రాజకుమారి మాట్లాడారు. ప్రజల నుంచి అందిన

## అన్నింటికీ రశీదులు ఇవ్వాలి: జెసి ఆదేశం

అర్జీలను సబంధిత శాఖల అధికారులకు పంపటం జరుగుతుందని అన్నారు. నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.. అంతకుముందు జిల్లా అధికారులతో స్పందన అర్జీలపై సమీక్షిస్తూ, స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వమే పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమానికి ముందు డ్రాయింగ్అండ్ డిస్బర్సింగ్ అధికారులు , మండల అధికారులతో మాట్లాడుతూ, గ్రామ, వార్డుసచివాలయాల్లో మధ్నాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే స్పందన కార్యక్రమంలో అ ందే ప్రతి అర్జీ ముట్టినట్టుగా రశీదుతప్పక ఇవ్వాలన్నారు. జిల్లాస్థాయిలో వచ్చిన అర్జీల పరిష్కారంకోసంవాటిని క్రిందిస్థాయి అధికారులకు పంపటం జరుగుతుందన్నారు. ఇలాంటి సందర్భంలోజిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో స్పందన అర్జీలు ఇవ్వటం సరికాద్నఅన్నారు. క్షేత్రస్థాయిలో జరిగేస్పందన కార్యక్రమంలోనే అర్జీలు స్వీకరించి పరిష్కరించాల్సి ఉందన్నారు. గ్రామస్థాయిలో పరిష్కరింపబడకుండా మండల స్థాయిలో ఇచ్చే అర్జీలకు, అలాగే మండలస్థాయిలోపరిష్కరించక జిల్లాస్థాయిలోఅందించే స్పందన అర్జీలు సంబంధిత క్రిందిస్థాయిలోఇచ్చిన రశీదును పురిశీలించిన పిదపమాత్రమే అర్జీలనుజిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో ఇకపై స్వీకరించటం జరుగుతుందన్నారు. కావున క్షేత్రాధికారులు వారిస్థాయిలోనే అర్జీలను స్వీకరించి సకాలంలో పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



సోమవారం గుంటూరులో స్పందన కార్యక్రమలో ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న జెసి రాజకుమారి

డిఆర్డీఏ , డ్వామా, మెప్మా పీడీలు హరిహరనాథ్,యుగంధర్‌కుమార్, వెంకటనారాయణ, హౌసింగ్ పీడీ సాయినాథకుమార్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ మధుసూదనరావు, డిపిఒ కేశవరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారిణి శైలజ, డిఎస్ఓ పద్మశ్రీ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్పందన...కు 66 ఫిర్యాదులు

- సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు
- నడవలేని వారి వద్దకు వెళ్ళి స్వయంగా ఫిర్యాదులను అందుకున్న వైనం

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

సోమవారం నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో సిపి క్రాంతి రాణా టాటా ప్రజల నుండి 66 ఫిర్యాదులను అందుకున్నారు.



స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

వీటిలో నగదు లావాదేవీలకు సంబంధించి-17, భార్యాభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించి-10,సివిల్ వివాదాలకు సంబంధించి-9,వివిధ మోసాలకు సంబంధించి-7,దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని-3,చోరీలకు సంబంధించి-1,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలు,సంఘటనలకు సంబంధించి-19 ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. నేరుగా భాధితులతో ఆయన మాట్లాడటమే కాక,నడవలేని వికలాంగులు,వృద్ధుల వద్దకు తానే స్వయంగా వెళ్ళి వారి నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జూం కాన్ఫరెన్స్ ద్వారా వాటిని త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి ఆయన ఆదేశాలిచ్చారు.

# సైనికుల సంక్షేమానికి చేయూత అభినందనీయం

**విజయవాడ,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

సైనికుల సంక్షేమానికి చేయూతను అందించడం అభినందనీయమని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారిణి సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ (రిటైర్డ్) కె.కళ్యాణ వీణ ఎంబిబిఎస్ సమక్షంలో



జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారిణి సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ (రిటైర్డ్) కె.కళ్యాణ వీణకు విరాళము అందిస్తున్న మారుతీ శంకర్

కార్యాలయానికి జిఎన్‌వివి ప్రసాద్, జెవిఎం రావు, టి.రాంబాబు, వీరమాచినేని సాయిప్రసాద్, సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది సమక్షంలో ఈశ్వరరావు కుమారుడు, సెవెన్ సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత లింగమనేని మారుతీ శంకర్ ఒక హైఎండ్ కంప్యూటర్‌తో పాటు ఇరవై ఐదువేల నగదును సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని అందచేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ నా భాల్యమంతా చండీఘడ్, చెన్నయ్‌లో గడిచిందని, తన తండ్రి ఈశ్వరరావు తల్లి ఉషాకుమారి నేర్పించిన విలువలతోనే ఈ రోజు ఈస్థానంలో ఉన్నానన్నారు. భవిష్యత్తులో తండ్రి పేరుతోనే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని మారుతీ శంకర్ స్పష్టం చేశారు.

# బాలల రక్షణ చట్టాలపై రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం

**గుంటూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:**

బాలల రక్షణకై చట్టబద్ధంగా ఏర్పాటుచేసిన వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులకు రెండు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రామన్ని మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖసంచాలకులు, గుంటూరు ఆధ్వర్యంలో



సోమవారం గుంటూరులో శిక్షణా కార్యక్రమాన్నిప్రారంభించిన రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర

సోమవారం ప్రారంభించారు.. స్థానిక నగరంపాలెంలోని రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో బాలల రక్షణకై పనిచేస్తున్న జిల్లాస్థాయి అధికారులు, జిల్లాస్త్రీ, బాలల సంక్షేమం, సాధికారత అధికారిణిలు, జిల్లా బాలల పరిరక్షణా విభాగం అధికారులు, బాలల సంక్షేమ సమితిలు, బాలల న్యాయమండలి సభ్యులు, ప్రత్యక్ష దత్తత సంస్థల నిర్వాహకులు, వన్‌స్టాప్‌కేంద్రాల నిర్వాహకులు తదితరులుపాల్గొన్నారు.. ఈసందర్భంగా బాలల రక్షణకై ఉద్దేశించబడిన చట్టాలు, విధి విధానాలు, నిర్దేశకాలు అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, సందేహాలు, సమన్వయల లోపాలు, వివిధస్థాయి అధికారులు, సిబ్బంది పాత్ర, బాలల న్యా చట్టం, మిషన వాత్సల్య పథకం, పరిహార పథకం, బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, చట్టంతో విబేధింపబడిన బాలల పునరావాసం, బాలల్లోమత్తు పదార్థాల వాడకం నివారణ చర్యలు, అక్రమ రవాణా నిరోధక చర్యలువంటి అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.. ఈ శిక్షణా కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖకుచెందిన జిల్లా అధికారులు, ఆ శాఖకు చెందిన వివిధ కమిటీల చైర్‌పర్సన్లు, సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంతులేని కథగా మారుతున్న ఏపి రాజకీయాలు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :**

ఏపి రాజకీయాలు అంతులేని కథగా మారాయని అంతకంతకు అవే విషయాలు చుట్టూ మునిగి తేలుతున్నాయని అవగాహన సంస్థ విశ్లేషిస్తుంది.రాజధాని కేసులు,ప్రభుత్వ విభిన్న ప్రకటనలు,ప్రతిపక్షాల విమర్శకు కారణం అవుతూనే మార్పును మింగించే విన్యాసాలుగా గోచరిస్తున్నాయని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.అప్పులపై వాదనలు,ఉద్యోగుల ఉద్యమాలు,ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో పాలక వైసీపీ పోకడలు,ప్రతిపక్ష టిడిపి పాదయాత్రలపై ఆంక్షలు,నిందారోపణలు,దూషణ భూషణలు దుర్భరంగా మారుతున్నాయని అవగాహన సంస్థ విశ్లేషిస్తుంది.ఈ రాజకీయ ప్రహసనంలో ప్రయోజనం కోసం కులమతాలను కూడగడున్న తీరు కూడా ఆందోళనకరంగా మారుతుందని,రాష్ట్ర ప్రజలందరూ ఈ పార్టీల వైఖరిని గమనిస్తూ రెచ్చిపోకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# గృహ సారధులే వైకాపా రథసారధులు

- సచివాలయాల కన్వీనర్లు, గృహసారథుల సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** సచివాలయ సమన్వయకర్తలు, గృహసారథులు సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేస్తే అధికారం మళ్ళీ మనదేనని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు, న్యాయం



జరుగుతుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నందిగామ గ్రామంలో జరిగిన నందిగం, గుడిపూడి, కట్టావారిపాలెం, కొమెరపూడి గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటినుంచే ఎన్నికలకు సిద్ధమయ్యేందుకు, పార్టీ పరిపుష్టికి గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించారన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయికి అందేలా చూడాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. కార్యక్రమంలో వైకాపా సత్తెనపల్లి మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి చిలకా జైపాల్, పలు గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు,సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.సోమవారం కాన్ఫరెన్స్ హాల్లో స్పందన, సచివాలయ కార్యదర్శులతో జూమ్ మీటింగ్ నిర్వహించి వారితో మాట్లాడుతూ జాబు చార్ట్ ప్రకారం ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని స్పష్టంచేశారు.అనంతరం గతవారం స్పందన ఫిర్యాదుల పరిష్కారం,స్పందన పోర్టల్,ఈఆర్‌పి,వాట్స్‌యాప్,కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సంబంధిత కార్యదర్శులతో సమీక్షించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.సోమవారం నిర్వహించిన స్పందనలో 35ఫిర్యాదులు అందాయని వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమీషనర్ పి.రోజా,డిప్యూటీ కమీషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ బాస్కర్ ,సిటీ ప్లానర్ మూర్తి,పాల్గొన్నారు



# స్పందన...కు 9 అర్జీలు

- సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్న మేయర్,కమీషనర్

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో సోమవారారం మేయర్




స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

భాగ్యలక్ష్మి,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు ప్రజల నుండి 9 అర్జీలను స్వీకరించారు. వీటిలో పట్టణ ప్రణాళిక-3,ఇంజనీరింగ్-2,రెవిన్యూ-1,ప్రజారోగ్యశాఖ-1,ఎస్టేట్ విభాగం-1,జెడి అమృత్-1 అర్జీలను స్వీకరించారు.వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్(జనరల్) యం.శ్యామల,అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి,సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతల,మేనేజర్ బి.శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిఎంని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సిఅభ్యర్థి మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని సోమవారం ఎమ్మెల్సి అభ్యర్థి,మాజీ శాసనసభ్యుడు, కృష్ణ,ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైఎస్ఆర్‌సిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ సిఎం నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియచేశారు.



కెనరా బ్యాంక్ Canara Bank

నాగార్జున నగర్ బ్రాంచ్ (6080)
48-13-1/4A, శ్రీరామచంద్రనగర్, నాగార్జుననగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత(లు): శ్రీమతి పువ్వుల ఆషాలత మరియు కోటిపల్లి నాగ సత్య ప్రభాకర్ వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. 34,10,508.59 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల పదివేల ఐదు వందల ఎనిమిది రూపాయలు మరియు యాభై తొమ్మిది పైసలు) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది 20.08.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 15-02-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి తేది. 15.02.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.34,62,226.59 + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, గుణదల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సమీప డోర్ నెం. 10-20/1, ఆర్.ఎస్.నెం. 81/4, మొత్తం 486.66 చ॥గ॥ లేదా 406.911 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు 34.92 చ॥గ॥ లేదా 29.197 చ॥మీ॥ వాటా స్థలంతో 2వ అంతస్తులో ప్లింత్ ఏరియా 825.00 చ॥అ॥, ఉమ్మడి ఏరియా 170 చ॥అ॥, కారు పార్కింగ్ 100 చ॥అ॥ గల ఫ్లాట్. హద్దులు: తూర్పు: కాట్రగడ్డ నాంచారయ్య వగైరా ఆస్తి, దక్షిణం: సుక్రమనేని ఉమాపతి వగైరా వారి ఆస్తి, పడమర: బెల్లం వెంకటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: 18 అ॥ వెడల్పు రోడ్డు.

షెడ్యూల్-బి: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ గ్రామం, సమీప డోర్ నెం. 43-106/1-40, ఫ్లాట్ నెం. 53, ఆర్.ఎస్.నెం. 29 నందు 103.25 చ॥గ॥ లేదా 86.330 చ॥మీ॥ ఖాళీ రెసిడెన్షియల్ స్థలం, 2వ అంతస్తులో ప్లింత్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియాలతో కూడిన ఫ్లాట్ నెం. S.F-3. హద్దులు: తూర్పు: డి. కోటం రాజు ఇతరులకు అమ్మిన ఆస్తి-52 అ॥, దక్షిణం: కె. చంద్రశేఖర్ ఆస్తి - 18.3 అ॥, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు - 52 అ॥, ఉత్తరం: తిరుమలరాజు మూర్తి రాజు ఆస్తి -17.5 అ॥.

తేది: 15-02-2023
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# బాపట్ల ఏరియావైద్యశాల వైద్యుల నిర్లక్ష్యం

- కుటుంబ నియంత్రణ అపరేషన్ చేస్తూ యూరిన్ బ్లాడర్‌ను కత్తిరించిన వైద్యులు -ఇది ప్రభుత్వ వైద్యశాలల వైద్యుల పనితీరు -అగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.,బాదితులు

**బాపట్లరూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** వైద్యోనారాయణ హరి . వైద్యుడు అంటే దేవుడుతో సమానం అనే విధంగా రోగులు కోలుస్తారు.కాని బాపట్ల ప్రభుత్వ వైద్యశాల వైద్యుల పనితీరు ఇందుకు విరుద్దంగా ఉంది.బాపట్ల జిల్లా కేంద్రంగా మారటంతో స్థానికంగా ఉన్న ఏరియా వైద్యశాల కూడా గుర్తింపు వచ్చింది.బాపట్ల లోని పోట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో వైద్యులు పనితీరు పై ప్రజలు,స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనికి కారణం వైద్యుల నిర్లక్షమే.రోగికి చేయాల్సిన అపరేషన్‌తో పాటు నిర్లక్ష్యధోరణితో మరోక అపరేషన్‌కూడా చేశారు.చేసింది తప్పును కప్పిబుచ్చుకోవడానికి కనీసం తప్పు చేశామనే విషయాన్ని బాదితురాలికి గాని బందువులకు గాని తెలియజేయకుండా వైద్యశాలలోనే ఉంచి గుట్టుచప్పుడు కాకుండా వైద్యం అందిస్తున్నఘనత ఏరియావైద్యశాల వైద్యులకే దక్కుతుంది.వివరాల్లోకి వెలితే చీరాల మండలం కావూరి వారిపాలెం మండలానికి చెందిన తాళ్లూరి శ్రావణి ఇటివల కుటుంబ నియంత్రణ అపరేషన్ చేయించుకోసం బాపట్ల ఏరియావైద్యశాలలో చేరింది.వైద్యులు బాదితురాలికి కుటుంబ నియంత్రణ అపరేషన్ చేయడంతోపాటు



బాధితులరాలు తాళ్ళూరి శ్రావణి

యూరిన్‌బ్లాడర్‌ను కూడా కత్తిరించారు.ఈ విషయాన్ని బాదితురాలికి గాని బందువులకు గాని తెలియజేయకుండా గత 15 రోజుల నుంచి వైద్యశాలలోనే ఉంచి వైద్యాన్ని అందిస్తున్నారు. గత 15 రోజులుగా వైద్యం అందిస్తూ డిస్‌చార్జ్ చేయకపోండంతో మాములుగా కుటుంబ నియంత్రణ అపరేషన్ చేయించుకుంటే రెండు,లేదా మూడు రోజుల్లో బాదితులురాలిని డిచార్జ్‌చేసి ఇంటికి పంపుతారు.కానీ తాళ్ళూరి శ్రావణీని 15 రోజులు గడుస్తున్నా డిచార్జ్ చేయక పోవడం పట్ల అనుమానం వచ్చి బందులు వైద్యులను నిలదీయడంతో అసలు విషయం బయటపడింది.విషయం తెలుసుకున్న బాదితురాలి బందువులు తమ బిడ్డకు ప్రాణాప్రాయం అయితే ఏమిటని వైద్యుల నిర్లక్ష్యం పట్ల అగ్రహం వ్యక్తంచేస్తున్నారు. యూరిన్‌బ్లాడర్ కత్తిరించటం వలన తమ బిడ్డకు ఏవిధమైన ఇబ్బంది తలెత్తుతాయేనని అవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డకు సరైన న్యాయం చేయాలని,విదినిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వైద్యుల పట్ల కఠినచర్యలు తీసుకోవాలని బందువులు డిమాండ్ చేస్తున్నారు.

# 23వ తేదిన జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన

## - పది పరిక్షలకు 17,439 మంది విద్యార్థులు

**బాపట్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన ఈనెల 23వ తేదిన నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు తెలిపారు.స్థానిక జిల్లావిద్యాశాఖ అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఈవో రామారావు మాట్లాడుతూ విద్యాశాఖ అధ్వర్యంలో విద్యావైజ్ఞానిక ప్రదర్శన ఈ నెల 23వ తేదిన స్థానిక పబ్లిక్ స్కూల్ అవరణలో నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలోని 25 మండలాల నుంచి మొత్తం 125 ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో ప్రదర్శించటం జరుగుతుందన్నారు. ప్రతి మండలం నుంచి 5 ప్రాజెక్టులు కేటాయించటం జరిగిందన్నారు. ఈ



ప్రాజెక్టులను ముఖ్యంగా 5 రకాల అంశాలకు సంబందించి పరిదిలో ప్రదర్శించాలన్నారు. పర్యావరణ హిత పదార్థములు ఆరోగ్యం పరిశుభ్రత, సాఫ్ట్‌వేర్ యాప్,పర్యావరణ వాతావరణ మార్పులు,గణిత నమూనాలు అనే అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు.అదే విధంగా జిల్లాలోని 9 అటల్‌టింకరింగ్ ల్యాబ్‌లనుంచి కూడా 18 ప్రాజెక్టులు ప్రదర్శించబడతాయన్నారు.వీటన్నిటిలో 10 ప్రాజెక్టులను ఎంపికచేసి రాష్ట్ర స్థాయికి పంపించటం జరుగుతుందన్నారు.విద్యావైజ్ఞానిక ప్రదర్శన నిర్వహాణకు ప్రత్యేక కమిటీలను కూడా ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలతో పాటు,కళాశాల విద్యార్థులు కూడా ఈ ప్రదర్శనను తిలకించవచ్చునన్నారు.జిల్లాలోని కోన్ని మండలాల్లో ఎని న్నకల కోడ్ అమలులో ఉన్నందున జిల్లా స్థాయి అదికారులు జెసి,ఆర్‌డీవో వంటి అధికారులే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొంటారన్నారు.జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న 125 ప్రాజెక్టుల నుంచి 10 ప్రాజెక్టులను ఎంపిక చేసేందుకు 5గురుతో కూడిన న్యాయనిర్ధాణ కమిటికూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే మండల స్థాయిలో ఎంపిక చేసిన ప్రాజెక్టులు మాత్రమే జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనటం జరుగుతుందన్నారు.

**పది పరిక్షలకు రంగం సిద్ధం:**2022-23 విద్యాసంవత్సరానికి సంబందించి పది పరిక్షలకు రంగం సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావుతెలిపారు.ఈ విద్యాసంవత్సరానికి మొత్తం 17,439 మంది విద్యార్థినీ,విద్యార్థులు పది పరిక్షలకు హారజరవుతున్నారన్నారు.ఏప్రియల్ 3వ తేది నుంచి 18వ తేది వరకు పది పరిక్షలు జరుగుతాయన్నారు. దీని సంబందించి జిల్లాలో మొత్తం 103 పరిక్షా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పదవ తరగతి పరిక్షలు ఉదయం 9.30 నుంచి 12,45 వరకు జరుగుతాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి పరిక్షలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. దీనిలో భాగంగా జనవరి 19వ తేది నుంచి విజయాస్ఫూర్తి కార్ధయక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజూ ఉదయం 8.15 నుంచి 9.15 వరకు అదే విధంగా సాయిత్రం 4.15నుంచి 5.15 వరకు సబ్జెక్టుల వారిగా పరిక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సబ్జెక్టులో 20 మారు క్కలకు పరిక్షలు నిర్వహించి వాటిలో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ విజయాస్ఫూర్తి కార్యాక్రమం 25 మండలాల్లో జరుగుతుందన్నారు.దీని వలన విద్యార్థులలో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి గల్లా వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీ వికాశానికి మూలం భాష

**బాపట్లరూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** జాతీ వికాశానికి మూలం భాష అని బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి సిహెచ్ సువార్త తెలిపారు.అంతర్జాతీయ మాతృభాష ధినోత్సవం సందర్భంగా సోమవారం కధానిక చూపు అనే పుస్తకాన్ని బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఫోరంఫర్ బెటర్ అధ్వర్యంలో అవిష్కరించారు.ఈ సందర్భంగా అమె మాటా ్లడుతూ ఏ జాతీ వికాశానికైనా



మాతృబాష అనేది తల్లివేరు వంటిదన్నారు.మాతృభాష అంతరిస్తే మానవాళి మనుగడే ప్రశ్నార్ధకమవుతుందన్నారు.మాతృభాషలు ఉనికిని కోల్పోతే అ జాతీ సంస్కృతి.సంప్రదాయాలు కూడా మరుగున పడతాయన్నారు.భాష సౌందర ్యం,సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచంలో తోలిసారిగా మాతృబాష కోసం నల్గురు ఉద్యమ కారులు ప్రాణాలు అర్పించారన్నారు. భాషా చరిత్రలో ఇది అరుదైన సంఘటన అని అన్నారు.మాతృబాష ఉద్యమ నేపద్యంలో బంగ్లాదేశ రచయిత అనుసుద్దమాన్ రచించిన కధానిక చూపు అనే పుస్తకాన్ని మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోరంఫర్ బాపట్ల వెలుగులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు,రేపల్లె డివిజన్ అభివృద్ధి అధికారి బాలమ్మ,చీరాల డివిజన్ అభివృద్ధి అదికారి ఎస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టండి

**తాడేపల్లి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** మంగళగిరి బ్రహో ్మత్సవాలకు వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి సూచించారు.ఈనెల 26నుంచి జరగనున్న మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం దేవస్థ్థాన అవరణలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆలయ ఈవో రామకోటిరెడ్డి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం తరుపున కల్పించనున్న వసతులను వివరించారు.ఈ సమావేశానికి తహసీల్దార్ జి.వి.రామ్‌ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఆర్కే మాట్లాడుతూ మెయిన్‌బజార్ మిద్దె సెంటర్ వరకు రహదారిపై ఉన్న గుంతలు పూడ్చాలన్నారు.బ్యాండ్



మేళం బృందంలోని కొందరు మద్యం సేవించి వస్తున్నట్లు ఫిర్యాదు ఉన్నందు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.భక్తులకు ప్రసాదాల పంపిణీ,త్రాగునీటి సరఫరా,వైద్య శిబిరం వంట తదితర వసతుల కల్పనపై దృష్టి పెట్ట ాలన్నారు.నగరపాలక సంస్థ ఎలక్ట్రికల్ పోలీస్,ఎకై ్సజ్,వైద్య ఆరోగ్య,ఏపిఎస్ ఆర్టీలకు చెందిన అధికారులు తమ శాఖల తరుపున బ్రహో ్మత్సవాలకు చేసే ఏర్పాట్లను వివరించారు.అనంతరం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీపతి మంగళగిరి పట్టణ సీఐ బి.అంకమ్మరావు,ఎలక్ట్రికల్ ఏడీఇ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో సంక్షేమానికి రూ.2లక్షల కోట్లపైగా కేటాయించారు

## తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్

**తెనాలి, ఫిబవరి 20, ప్రభాత వార్త :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నాటి నుండి ఇప్పటి వరకు 2లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించారని సక్రమంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఫిరంగిపురంలో మండల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లతో సోమవారం నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అని తెలుసుకునేందుకు సక్రమంగా అందేలా చూసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని



ప్రవేశపెట్టార న్నారు. వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను సక్రమంగా ప్రజలకు చేరువ చేస్తున్న అంశాన్ని తెలియజేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను తీసుకువస్తుందన్నారు. ప్రజలు వైఎస్ఆర్ పాలన పట్ల తమ హర్షాన్ని ప్రకటిస్తున్నారన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలతో మమేకమయ్యే కార్యాచరణలో భాగస్వాములు కావాలని కోరారు. తాడికొండ నియోజకవర్గ పరిశీకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాలనే ఉద్దేశ్యంతో కరోనా లాంటి విపత్తుకర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి సేవ చేసే దిశగా వాలంటీర్ వ్యవస్థ పని చేసిందన్నారు. రైతుల కోసం రైతు భరోసా, ప్రజల కోసం ఆరోగ్యశ్రీ అర్హులైన పేదలందరికి జగనన్న ఇళ్ళు, పంపిణీకి తగు ప్రాధాన్యం ఇస్తున్నారని కొనియాడారు. రీజనల్ కో ఆర్డినేటర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 5.27వేల మంది గృహసారథులు ఉన్నారని, వాలంటీర్లతో వారితో సమన్వయ పరచి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించే కార్యచరణకు పటిష్టమైన విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దాసరి కత్తి రేణమ్మ, ఎంపిపి షహీలనర్గిస్, ఎం.శ్రీనివాసిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, చిట్టి బాపురెడ్డి, ఎం.సుధాకర్‌రెడ్డి, బత్తుల శ్రీనివాసరెడ్డి, బి.అంజిరెడ్డి, ఎం.సుధాకర్‌రెడ్డి, జేమ్స్, చిన్నయ్య, వివిధశాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**బాపట్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ



జిల్లాలో స్పందన కార్యక్రమంలో ప్రజా సమస్యల పై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రభుత్వం విదించిన సమయంలోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పదే పదే వచ్చే అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో అర్జీను పునరావృతం కాకుండా అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.లక్ష్మిశివజ్యోతి,వ్యవసాయశాఖ జెడి అబ్దుల్‌సత్తార్,పశుసంవర్ధక శాఖ జెడి హానుమంతరావు,జిలా రవాణాశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి,ఫౌరసరఫరాలశాఖ డిఎస్‌వో విలియమ్స్,డిఎం శ్రీలక్ష్మీ,డిఎంఅండ్‌హెచ్ఓ విజయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# స్పందన పిర్యాదు దారుల పట్ల సహృదయబావంతో వ్యవహరించాలి

## -స్పందనకు 34 పిర్యాదులు

**బాపట్లరూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** స్పందన పిర్యాదుదారుల పట్ల అధికారులు సహృదయంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన పిర్యాదులను నిర్ధేశించిన గడుపులోగా పరిష్కరించాలన్నారు.ప్రజలు ఎంతో బాదతో వారి సమస్యల పరిష్కారం కోసం పోలీసు కార్యాలయాలకు



వస్తుంటారన్నారు. వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సమస ్యను పరిష్కారం చేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. స్పందన పిర్యాదులను చట్టపరిదిలో విచారణ జరిపి నిర్ణిత గడుపులోగా పిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించాలన్నారు.స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు ఆర్ధిక లావాదేవీలు,భూవివాధాలు ఇతర సమస్యలపై మొత్తం 34 మంది పిర్యాదు దారులు తమ సమస్యను విన్నవించుకున్నారన్నారు. వీటన్నిటిని సంబందిత పోలీసు స్టేషన్‌ల అధికారులకు పంపటం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ వి.మాలకొండయ్య,పిర్యాదు దారులు,తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**కర్లపాలెం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** గ్రామీణప్రాంతాల్లో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని గృహనిర్మాణ శాఖ ఏఈ అన్వర్‌భాష తెలిపారు,కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో సోమవారం గృహనిర్మాణ



శాఖపై సమీక్షా సమావేశాని ్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బ ందితో గ్రామాల్లో చేపట్టాల్సిన గృహనిర్మాణాలపై ఆయనసమీక్షించారు.ఒక్కొక్క లబ్ధిదారులకు ప్రభుత్వం 1లక్షా80వేలు ఇస్తుందన్నారు. డ్వాక్రా తరుపున రూ.35000 మంజూరు చేస్తుందన్నారు. ఇసుక,సిమెంట్ కొంతమేర ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఈ విదంగా లబ్ధిదారులను ప్రోత్సహించి గృహనిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేశవనారాయణ,ఎంపిడివో ఎలిషాబాబు,తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన వైఎస్ విగ్రహాన్నితిరిగి అదేస్థానంలో ఏర్పాటు చేయాలి

**బాపట్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్దగల దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించటం హేయమైన చర్యఅని వైసిపి నాయకులు,ఎంపిటీసి తాండ్ర సాంబశివరావు అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 11 వ తేదిన వైఎస్ఆర్ పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్ విగ్రహాన్ని తొలగించిన స్థానంలో ఆయన చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం



వద్దగల వైఎస్ విగ్రహాన్ని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులు మీదుగా అవిష్కరించటం జరిగిందన్నారు. బాపట్లలో నడిబోడ్డున తెలుగుదేశం పార్టీకి చెందిన దివంగతనేత ఎన్టీఆర్ విగ్రహాలు ఉన్నాయన్నారు. ఒకే ఒక్క విగ్రహం ఉన్న వైఎస్ విగ్రహాన్ని తొలగించి ఊరి బయట ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తొలగించిన స్థానంలోనే వైఎస్ విగ్రహాన్ని తిరిగి మరళా నిర్మించాలన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం వద్దనుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ పాదాలకు వినతిపత్రాన్ని అందిచటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు,జగనన్న అభిమానులు పాల్గొనాలని ఆయనకోరారు.

# గృహ సారధులు..వాలంటీర్లు సమిష్టిగా పనిచేయాలి

## --ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లివర,పిబ్రవరి 20 ప్రభాతవార్త:** గృహ సారధులు..వలంటీర్లు సమిష్టిగా పనిచేసి జగనన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళాలని అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో వార్డు..గ్రామ వలంటీర్లు..సచివాలయం కన్వినర్లు..గృహ సారధుల అవగాహానా సదస్సులో



ఆయన పాల్గొని ప్రసంగించారు.అవుతు శేఖర్‌రెడ్డి అద్యక్షతన జరిగిన సభలో శివకుమార్ మాట్లాడుతూ కులం..మతం..పార్టీ జెండా చూడకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో 86.5 మంది ప్రజలకు సంక్షేమం..లబ్ధి చేకూరిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏదైనా లోపంతో పేదవారికి అందకపోతే వారికి అందించాలన్నారు.సదస్సులో మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి,ఎంపిపి భీమవరపు పద్మావతి,తెనాలి మార్కెట్ యార్డు చైర్మన్ అవుతు సీత,మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి,వంగా సుధాకరరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,జొన్నల శివారెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,బొమ్ము శ్రీనివాసరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనో దోపిడీ తప్ప అభివృద్ధి, సంక్షేమం లేదు

## - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో దోపిడీ తప్ప ఎక్కడా అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 14వ వార్డులో బీసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా ఆగిపోయిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ నాలుగేళ్ళలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.



జగన్మోహనరెడ్డి నుంచి, ఎమ్మెల్యే స్థాయి వరకు దోపీడీకి పాల్పడడం తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు.పురపాలక సంఘంలో పన్నుల బాదుడు ఎక్కువైందన్నారు. ఇంటి ముందు చిన్న బడ్డీ కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నా పురపాలక సంఘం సిబ్బంది వదలడం లేదన్నారు. చెత్త పన్నుకింద రూ.250,. రోజు వారీ ట్యాక్సు రూ.20, ఇలా అనేక విధాలుగా ప్రతి ఒక్క చిరు వ్యాపారి వద్ద నుంచి సుమారు రూ.13వేల నుంచి రూ.15వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. పైస్థాయిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దోపీడీ చేస్తుంటే...కిందిస్థాయిలో ఇక్కడ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దోపీడీ చేస్తునా ్నరన్నారు. జగన్మోహనరెడ్డికి అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే సమయం లేదు. ఇక్కడ ఎమ్మెల్యే కిలారికి ప్రజల సమస్యలు అసలు పట్టవన్నారు. కట్టెంపూడి గ్రామంలో ఓసీ రైతులకు రైతు భరోసా అందించకుండానే రైతు భరోసా అందించినట్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా ఇళ్ళ స్థలాలు ఇచ్చినట్లు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇదేనా జగన్మోహనరెడ్డి పాలన అంటే అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రభుత్వ మద్యం దుకాణాని తీసేయించి అక్కడ ప్రైవేటు మద్యం దుకాణాన్ని నెలకొల్పేందుకు,దాన్ని అయిన వాళ్ళకు కట్టబెట్టేందుకు, వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున సొము ్మ చేసుకొనేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి దందాలపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల పరిష్కరించడంలో ఎమ్మెల్యేకి లేకపోవడం విచాకరమన్నారు. అధికారులే ఎమ్మెల్యేకి వసూలు రాజాలుగా పనిచేస్తున్నారంటే ఈ పాలన ఎలా ఉందో అర్థం అవుతుందన్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి నియోజకవర్గంలోకి రావాలంటే వారు ఎమ్మెల్యేకి కప్పం కట్టాల్సిందేని, వారు ఏమో ప్రజల నుంచి వసూలు చేసుకోవడం...ఇదేనా వీరి అభివృద్ధి అని ప్రశ్నించారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో నన్నపనేని మధుకర్, మల్లంపాటి జనిత్, నన్నపనేని మహే ంద్ర, నన్నపనేని బాలకృష్ణ, ఆకుల సాంబశివరావు, చలమశెట్టి సీతారామయ్య, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, జాగర్లమూడి సుధీర్, ఎద్దు సోంబాబు, బుడ్డా వెంకట శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## - అర్బన్ సిఐ మాతంగి బాబి

**పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని అర్బన్ సిఐ మాతంగి బాబి హెచ్చరించారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. కొంతమంది తమ వాహనాలపై నెంబరు ప్లేటు లేకుండా, సదరు నెంబరు ప్లేటుపై సినీ, రాజకీయ నాయకుల ఫోటోలు వేసుకొని తిరుగుతున్నారని, అలాంటి వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తామన్నారు. అదే విధంగా



మైనర్లు వాహనాలను నడిపిట్లయితే వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని, వారిలో మార్పురాకపోతే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఆటోలు నడిపేవారు కెపాసిటీకి మించి ప్రయాణీకులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణమవుతున్నారని, వారిపై కూడా చర్యలు తీసుకొంటామన్నారు. ఆటోలో ముగ్గురిని మాత్రమే ఎక్కించుకొని ప్రయాణించే విధంగా ఆటో నిర్వాహకులు చూడాలన్నారు. ఆటోల్లో పెద్ద పెద్ద స్టీరియో బాక్సులు పెట్టి ధ్వని కాలుష్యానికి కారణమవడమే కాకుండా ఇతరులకు ఇబ్బంది కరంగా మారుతున్నారని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి వారి వాహనాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**చైన్ స్నాచింగ్‌తో అప్రమత్తమైన పోలీసులు:**ఈ నెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం బాపట్ల బస్టాండ్‌లో ఓ మహిళ మెడలో గొలుసు లాకెళ్ళడంతో అర్బన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. అంతకు ముందు పట్టణంలోని ట్రాఫిక్‌ను అసలు పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. పట్టణంలో ట్రాఫిక్ రద్దీగా ఉండే ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీసులు గస్తీని అసలు మరిచిపోయారు. దీంతో యూత్ ద్విచక్రవాహనాలపై ముగ్గురు, నలుగురు ప్రయాణీస్తూ గోల చేస్తున్నప్పటికీ పోలీసులు అసలు పట్టిచుకోకపోవడంతో వారి సంఖ్య మరీ ఎక్కువైంది. పోలీసుల గస్తీ లేకపోవడంతో దొంగలకు కూడా ఛోరీలు చేసేందుకు సులభతరమైంది.గతంలో అర్బన్ సిఐగా పనిచేసిన పేర్లి ప్రేమయ్య పట్టణంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పట్టణంలో ఐలాండ్ సెంటర్, ఎస్పీపీపీరోడ్డు, కసుకర్రు రోడ్డు, కూరగాయల మార్కెట్, రేపల్లె బస్టాండ్, బాపట్ల బస్టాండ్ సెంటర్, ఓవర్ బ్రిడ్జి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యకు కొంత వరకు చొరవ చూపారు. ఆ తర్వాత ప్రేమయ్య బదిలీపై వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని పట్టణ పౌరులు చెప్తున్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమయ్యే సమయంలో, వదిలిపెట్టే సమయంలో పట్టణంలోని వివిధ కూడళ్ళల్లో గతంలో పోలీసులు గస్తీ తిరుగుతూ ఎప్పటిప్పుడు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ఉండేవారు. అయితే ఇటీవల కాలంలో పోలీసులకు పని ఒత్తిడి ఎక్కువ కావడమో, సరిపడా సిబ్బంది లేకపోవడమో కానీ గస్తీని పూర్తిగా మారిచిపోయారని పట్టణ ప్రజలు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఓ మహిళ మెడలో గొలు ఛోరీకి గురికావడంతో అర్బన్ పోలీసులు అప్రమత్తమై ఐలాండ్ సెంటర్, గాంధీబొమ్మ సెంటర్ తదితర చోట్ల గస్తీ తిరుగుతూ, వాహన చోదకులను అప్రమత్తం చేస్తూ, నిబంధనలు అతిక్రమించినవారికి జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నారు. సంఘటన జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేస్తే సరిపోదని, సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ప్రజానీకం కోరుతున్నారు. ఇకనైనా పోలీసులు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు, ఛోరీలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొంటారని ఆశిద్దాం.

# భక్తిశ్రద్ధలతో రథోత్సవం

**పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేబ్రోలులో వేంచేసియున్న శ్రీ నాగేశ్వరస్వామివారి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం శ్రీ నాగేశ్వరస్వామివారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపైకి వేంచేపుచేసి చేబ్రోలు గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రథోత్సవంలో పాల్గొని



రథాన్ని ముందుకు లాగారు. స్వామివారి రథోత్సవంలో పాల్గొని సర్వసుఖాలు, శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. రథోత్సవానికి అవసరమైన పూజాధికార్యక్రమాలను అర్చకస్వాములు నిర్వహించారు. చేబ్రోలు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# మట్కాతో జీవితాలను పాడుచేసుకోవద్దు

**పొన్నూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** మట్కా ఆడినా, ఆడించినా చట్టరీత్యా నేరమని డిప్యూటీ తహశీల్దార్ నలబొట్ల వాసు హెచ్చరించారు. పట్టణంలో మట్కా ఆడుతున్న, ఆడిస్తున్న నిర్వాహకులను



పోలీసులు సోమవారం తహశీల్దార్ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ పోలీసులు తీసుకొచ్చిన వారిని పేరు పేరున అడిగి మీరు ఏమి చేస్తుంటారని అడిగారు. అందుకు ఒకరు పండ్ల వ్యాపారమని, మరొకరు బట్టికొట్టు అని, ఇంకొందరు కూలికి వెళ్తామని సమాధానం ఇచ్చారు. మాట్కాలు, జూదాలు ఆడి మీ జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. ఎంతో మంది ఇలాంటి జూదాల వల్ల వారి జీవితాలను నాశనం చేసుకొన్నారని చెప్పారు. ఇలాంటి జూదాలు ఆడడం వల్ల డబ్బు దుర్వినియోగం అవడంతోపాటు సమాజంలో గౌరవం పోతుందన్నారు. అంతేకాకుండా జైలుకు కూడా వెళ్ళాల్సి వస్తుందన్నారు. ఒకసారి జైలుకు వెళ్ళి వస్తే సమాజం చులకనగా చూస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. పోలీసులు మొత్తం 42మందిని ఈ కేసులో నమోదు చేయగా వీరిలో ఇరువురు అందుబాటులో లేకపోవడంతో వారికి నోటీసులు అందించలేకపోయినట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన ఇద్దరికి కూడా నోటీసులు జారీ చేసి శనివారం రోజు అందరినీ హాజరుపరచాలని డిప్యూటీ తహశీల్దార్ ఆదేశించారు.

# అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**మాచర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం దుర్గి మండలంలోని అడిగొప్పులలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవ రత్నాలతో అన్ని సామాజిక వర్గీయులు లబ్ధిపొందారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి



ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కేకు వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# వైభవంగా నగరేశ్వరస్వామి రథోత్సవం

**మాచర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో ఆదివారం రాత్రి శ్రీగంగా పార్వతి సమేత నగరేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా జరిపారు. ముందుగా స్వామి వారి కల్యాణాన్ని కన్నుల పండువగా జరిపారు. దంపతులు పీటలపై కూర్చొని స్వామి వారి కల్యాణం జరిపించాఉ. కల్యాణాన్ని వీక్షించేందుకు వందలాదిగా భక్తులు తరలివచ్చారు. హర నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తి పారవశ్యంతో ఊగిపోయారు. రాత్రి వేళ స్వామి వారి



ఊరేగింపుగా రాగా భక్తులు దర్శించుకున్నారు. ఆలయ పూజారి వంశీ ప్రత్యేక పూజలు జరిపారు. ఈ రథోత్సవాన్ని మారం వాసు, కనకంటి లక్ష్మీనారాయణ, కొప్పవరపు చంద్రం, పోలూరి నరసింహారావు, కటకం శ్రీనివాసరావు, రామశంకరరావు, కంభంపాటి చిన సైదయ్య, కాళంగి అప్పారావు, చుండూరి శ్రీనివాసరావు, మేడం శ్రీనివాసరావు, పోలుశెట్టి లింగేశ్వరరావు, కొత్త విశ్వనాథకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోని పాతసామాగ్రిని తొలగించాలి

**కారంపూడి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉన్న పాత సామాగ్రిని వెంటనే తొలగించి మండల కేంద్రానికి తీసుకురావాలని ఇన్‌ఛార్జి ఎంఈవో నాగయ్య ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశమయ్యారు.



జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు మిషన్ సుభకృత్ కింద మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో దీర్ఘకాలంగా ఉన్న పాత ఫర్నీచర్, కలప, ఇనుప సామాగ్రిని కారంపూడికి తరలించి టెండర్ల ద్వారా వేలంపాట నిర్వహించనున్నట్లు చెప్పారు. గదులను పరిశుభ్రంగా ఉంచాలని, పనిదినాల్లో ఎప్పుడు గదులు తెరిచి ఉంచాలన్నారు. పరిశుభ్రత పాటిస్తూ కార్యాలయాలు, పాఠశాలలు ఉండాలన్నారు. నాడు, నేడు ఫేజ్ 2 కింద పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఘంటా శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎంలు రామారావు, శ్రీనివాసరావు, యాకసిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 22న తిరునాళ్ళ ఏర్పాట్లపై సమీక్ష

**దుర్గి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి తిరునాళ్ళ ఏర్పాట్లపై ఈ నెల 22న సమిక్ష నిర్వహించనున్నట్లు తహశీల్దారు రమేష్‌కుమార్, ఆలయ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. మార్చి 12న జరిగే తిరునాళ్ళలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లపై అన్నిశాఖల అధికారులతో సమీక్ష జరుగుతుందన్నారు. దేవాలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరు కానున్నారన్నారు. సమావేశానికి అన్నిప్రభుత్వ శాఖల మండలస్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని వారు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మాచర్ల క్రైం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలోని గుండ్లపాడు సమీపంలో జరిగింది. మర్రి సైమాన్ (20), బరిగెల వరప్రసాద్‌లో ద్విచక్ర వాహనంపై వస్తుండగా లారీ ఢీకొంది. ఈ సంఘటనలో సైమాన్ మృతిచెందగా, వరప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కోటప్పకొండ ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్‌కు మాతృవియోగం

నరసరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : నరసరావుపేట జమిందారు, కోటప్పకొండ ఆలయ ధర్మకర్త రాజామల్రాజ్ రామకృష్ణ కొండలరావు బహదూర్‌కు మాతృ వియోగం కలిగింది. వారి మాతృమూర్తి శిరీషదేవి (84) మహాశివరాత్రి రోజున కనుమూశారు. వారికి పలువురు రాజకీయ, వ్యాపార, ప్రభుత్వ అధికారులు నివాళులర్పించారు. రామకృష్ణకొండలరావుకు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరసరావుపేట జమిందార్ కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు సేవలందిస్తూ వస్తున్నారు. వారి కుటుంబానికి సంబంధించి శిరీషదేవి దాన ధర్మాలు చేయడంలోనూ ఎప్పుడూ ముందుండేవారు. త్రికోటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తగా కొనసాగుతున్న వారి కుటుంబానికి ఆలయ ఈఓ వేమూరి గోపి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తదితరులు సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.



శిరీషదేవి (ఫైల్ ఫోటో)

# తారకరత్న మృతి బాధాకరం

**నకరికల్లు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** తారకరత్న మృతి బాధాకరమని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. నందమూరి తారకరత్న సినిమాల్లో ఎంతో భవిష్యత్తు ఉన్నవారని, యువకుడని ఆయన తెలిపారు. ఆయన అకాలమరణం వారి కుటుంబసభ్యులను, పార్టీ నాయకులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. సినీరంగంతో పాటు అటు రాజకీయాల్లోనూ ఆయన చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్‌లు తారకరత్నాను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని తెలియజేశారు. అదే విధంగా బాలకృష్ణకు ఆయన ఎంతో ఇష్టమైనవాడని తెలిపారు. నందమూరి కుటుంబంలో అందరికీ తలలో నాలుకలా ఉండి సినీ, రాజకీయ రంగాలలో ఎదుగుతున్నారని నాగోతు శౌరయ్య తెలియజేశారు. తారకరత్న 23 రోజుల పాటు మృత్యువుతో పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు.

# స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటు చేయాలి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నుంచి పిడుగురాళ్ళ వెళ్లే వైపు చెక్‌పోస్ట్ వద్ద ఇటీవల వరుస ప్రమాదాలు జరిగిన కొన్ని సంఘటనలలో వ్యక్తులు మరణించడంతో పాటు తీవ్ర గాయాలపాలవుతున్నారని బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# సమిష్టి కృషితో త్రికోటేశ్వర జాతర విజయవంతం

### ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**నరసరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ప్రభుత్వశాఖల అధికారులు, త్రికోటేశ్వరస్వామి దేవాలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావుబహదూర్, ఆలయ ఈఓ వేమూరి గోపి, మీడియా సమిష్టి కృషితో శివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వద్ద నిర్వహించిన తిరునాళ్ళ విజయవంతమైందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్ధానిక కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరునాళ్ళకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 17 లక్షల మంది యాత్రికులు, భక్తులు రావడం రికార్డు అని తెలిపారు. అదే విధంగా నాలుగు నుండి ఐదు లక్షల మంది భక్తులు త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు. విఐపి, ప్రోటోకాల్‌కు సంబంధించి క్యూలైన్లను వేర్వేరుగా ఏర్పాటు చేయడంతో ఎక్కడా ప్రముఖులు ఇబ్బంది పడలేదన్నారు. సామాన్య భక్తులను సైతం అవసరమైన సమయంలో ఇబ్బంది లేకుండా విఐపి, ప్రోటోకాల్



క్యూలైన్లలో పంపడం జరిగిందన్నారు. అదే విధంగా గత ఏడాది ఆదాయం కన్నా ఈ ఏడాది రూ.5 లక్షలకు పైగా రికార్డు నమోదు చేస్తూ రూ.కోటి 75 లక్షలు ఆదాయం వచ్చింది. అదే విధంగా రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. కోటప్పకొండకు రూ.2 కోట్ల నిధులను ఆయన మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. పెట్లూరివారిపాలెం మార్గంలో మాత్రమే 30 నిమిషాల నుండి గంట వరకు వాహనాలు నిదానంగా నడిచాయన్నారు. అదే విధంగా కాలువకట్ట మార్గంలోనూ సమీప గ్రామాల నుండి వాహనాలు ఎదురు రావడంతో ట్రాఫిక్‌కు కొంత ఇబ్బంది కలిగిందన్నారు. స్వయంగా జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అదనపు ఎస్పీ బిందుమాధవ్‌లు ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంలో ఎంతో శ్రమించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాలువపై ఏర్పాటు చేసిన చప్టా శాశ్వితంగా రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ప్రశాంతంగా 17 లక్షల మందికి పైగా భక్తులతో తిరునాళ్ళ జరగడం ఎంతో సంతోషమన్నారు. అదే విధంగా రొంపిచర్ల మండలంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఏవైనా జరిగితే వాటిపై కేసులు నమోదు చేయాలని పోలీస్‌శాఖకు సూచించామని తెలిపారు. తిరునాళ్ళను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే గోపిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పన్ను బకాయిలు చెల్లించాలి

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని పన్ను బకాయిదారులు గడువులోగా పన్ను చెల్లించాలని మున్సిపల్ ఆర్వో అబ్దుల్ జబ్బార్ అన్నారు. సోమవారం పన్ను వసూళ్ళకు సంబంధించి తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా బకాయి ఉన్నవారు



మున్సిపల్ కార్యాలయంలో 24 గంటల్లోపు బకాయిలు చెల్లించాలన్నారు. పన్నుల వసూళ్ళ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. కొందరు బకాయిదారులు అక్కడికక్కడే పన్నులు చెల్లించడం జరిగిందని ఈ సందర్భంగా జబ్బార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్.ఐ. సూర్యనారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### : ఎస్పీ ఆదేశాలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో వచ్చే అన్ని సమస్యలను తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చినటువంటి ఫిర్యాదులను ఆయన స్వీకరించి మాట్లాడారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి నిర్ణీత



గడువులోగా వారికి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో పాటు అదనపు ఎస్పీ బిందుమాధవ్, దిశ డిఎస్పీ రవిచంద్ర, సి.ఐ.సుభాషిణి, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం

నరసరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వివరాలను జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు సంబంధించి 27 సంక్షేమ పథకాలను విడుదల చేసిందన్నారు. వాటిని తిరిగి పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా అంబేద్కర్ ఎస్సీలకు సంబంధించిన 57 కులాలకు అనేక పథకాలను లబ్ది చేకూర్చే విధంగా కార్యక్రమాలను రూపకల్పన చేశారని తెలిపారు. అది అమలు కావడం లేదని వారు పేర్కొన్నారు. ఎస్సీ కార్పోరేషన్ రుణాలు ఇవ్వాలన్నారు. తక్షణమే ఎస్సీలకు సంబంధించిన పథకాలకు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతిరాల మీరయ్యతో పాటు నాయకులు నాగరాజు, రాధ, రమణయ్య, సురేష్ పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో సెమినార్

నరసరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సెమినార్ నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు బ్రహ్మేష్ మాట్లాడుతూ ఈ నెల 20 నుండి 25 వరకు వారం రోజుల పాటు వర్క్‌షాప్ జరుగుతుందన్నారు. ఆర్కిటెక్చరల్, మోడలింగ్, యూజింగ్, రివేట్, సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. త్రీడిలో భవనాల ఆకృతిని ఏ విధంగా తయారుచేయాలో వివరించారు. ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా ఆధునిక పద్ధతులను ఉపయోగించి భవనాల ఆకృతులను నిర్మించడం, సునాయాసంగా వాటిని అభివృద్ధి చేసుకోవచ్చని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ షేక్.మీరావలి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో నిరసన

**నరసరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రంగిశెట్టి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అదే విధంగా జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు హిందూ మతానికి వ్యతిరేకంగా ఉందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ముఖ్యమంత్రిని పరమశివునిగా చూపడం తగదన్నారు. శివుని వేషంలో ఉన్న ముఖ్యమంత్రి ఒక బాలునికి పాలు త్రాగిస్తున్నట్లు కార్టూన్ వేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. ప్రభుత్వ



తీరు హిందూ మత సాంప్రదాయాలను అవమానం చేస్తుందన్నారు. దీనికి తగిన పరిహారం తప్పదన్నారు. రాష్ట్ర ప్రజలకు అధికారపార్టీ క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

# ప్రాధమిక దశ నుంచే విద్యార్ధులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**శావల్యాపురం, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** ప్రాధమిక దశ నుంచే విద్యార్ధులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రముఖ గిన్నీస్ బుక్ రికార్డు హోల్డర్, సైకాలజిస్ట్ మొగిలి సుభాష్ అన్నారు. సోమవారం మండలంలోని వేల్పూరు జెడ్పి స్కూల్ నందు బీ.ద.చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఐదు జెడ్పి స్కూల్స్ నందు 10వ తరగతి విద్యార్ధులకు పరీక్షలు రాయడంపై పాటించాల్సిన మెలకులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా సుభాష్ జ్ఞాపకశక్తి పెంపు, చదవడం, రాయడం, వినడం వంటి అంశాలపై విద్యార్ధులకు పలు సూచనలు చేశారు. అనంతరం సంస్థ తరుపున సుభాష్‌కు చిరు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో సాంబశివరావు, ఎంపిడివో సీతారామయ్య, పంచాయితీ సెక్రటరీ అశోక్, హెచ్‌ఎం, సంస్థ సభ్యులు పాపసాని సురేష్, మల్లికార్జునరెడ్డి, చుండూరి హేమంత్‌కుమార్, తమ్మినేని బ్రహ్మారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**వినుకొండ, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** నేడు మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు సభ్యులందరూ తప్పక హాజరుకావాల్సిందిగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ దస్తగిరి ఒక ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. సమావేశంలో అజెండాలోని అంశాలపై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# విద్యార్ధులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**నూజెండ్ల, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** విద్యార్ధులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదినట్లయితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎంపిపి మేడం జయరామిరెడ్డి అన్నారు. మండలకేంద్రమైన నూజెండ్ల జెడ్పి స్కూల్, ములకలూరు జెడ్పి స్కూల్ నందు 10వ తరగతి విద్యార్ధులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి, జెడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్యలు



మాట్లాడుతూ విద్యార్ధులు బాగా చదువుకొని గ్రామానికి, స్కూల్‌కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. న్యూట్రిషన్ ఫుడ్‌ను ప్రతి విద్యార్ధి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో జిలానీభాషా, తహశీల్దార్ మధుబాబు, మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, ములకలూరు గ్రామ సర్పంచ్ కంచర్ల బాబు, నూజెండ్ల సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, హెచ్‌ఎం అన్నపూర్ణమ్మ, శ్రీలతాదేవి, పిఎంసి ఛైర్మన్ వంగూరి ప్రసాద్, సురాబత్తిన వీరయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బొల్లా జన్మదిన వేడుకలు

**వినుకొండ, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** స్థానిక వైకాపా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కారంపూడి రోడ్డులోని బ్రహ్మానాయుడు కళ్యాణ మండపం నందు నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బొల్లా పాల్గొన్నారు.



నూజెండ్ల, వినుకొండ, శావల్యాపురం, బొల్లాపల్లి, వినుకొండ పట్టణంకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బొల్లాకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, అభిమానుల మధ్య ఎమ్మెల్యే బొల్లా పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. వినుకొండ ప్రాంత అభివృద్ధే తన ధ్యేయమని అన్నారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

**నూజెండ్ల జెడ్పి స్కూల్‌లో.......**

మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి విద్యార్ధులకు పంపిణీ చేశారు. విద్యార్ధులకు



ప్రత్యేక భోజనం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి మేడం జయరామిరెడ్డి, జెడ్పిటిసి సుబ్బులు రామయ్య, స్కూల్ హెచ్‌ఎం ఎస్. అన్నపూర్ణమ్మ, పిఎంసి ఛైర్మన్ వంగూరి ప్రసాద్, ఎమ్మార్వో, ఎంపిడివో తదితర మండల స్థాయి నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు.

# ఫోరమ్ ఫర్ రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

**పిడుగురాళ్ళ, పిబ్రవరి 20, ప్రభాతవార్త:** పల్నాడు జిలవ్లా మండల కేంద్రమైన పిడుగురాళ్ళలోని పిల్లుట్ల రోడ్‌లో గల సిరి ప్లాజా నందు సోమవారం సమాచార హక్కు చట్టంపై అవగాహనా సదస్సును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.లలిత కుమారి అధ్యక్షతల నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా జాతీయ ప్రధాన కార్యదర్శి కామిరెడ్డి లలితాదేవి హాజరయ్యరు. ఈ సందర్భంగా



కామిరెడ్డి లలితాదేవి మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ చేతన్ ఆశయ సాధన కోసం కృషి చేస్తుందన్నారు. పాలనలో పారదర్శకత, జవాజుదారితనం పెంపొందించుటకు సంస్త అవగాహన కల్పిస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పిస్తుందన్నారు. ఆర్టికల్ 73-74 రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామాల్లో గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలలో ప్రజల పాత్ర పెరిగేలా వారిక అవగాహన కల్పిస్తుందన్నారు. సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా పరిచేసే ఈ చట్టాన్ని పౌరులు అంతా సద్దినియోగం చేసుకోవాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం, విద్యాహక్కు చట్టలపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందని అన్నారు. మార్చి నెల మొదటి వారంలో పల్నాడు జిల్లా నూతన కమిటి ఏర్పాటుతో పాటు సమాచార హక్కు చట్టంపై ఒక్కరోజు అధ్యయన శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో వై.మధుసూధనరావు, షేక్ కరీముల్లా, అక్కినపల్లి బాలయ్య, జి.రాజేష్, కె.రమేష్‌బాబు, షేక్ దస్తగిరి, జి.శంకర్‌రావు, టి.సురేష్, కె.క్రాంతికుమార్, యు.వెంకటేశ్వర్లు, వి.అనిల్, సి.హెచ్.ప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, నీలాద్రి రాంబాబు, కంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# దాచేపల్లిలో గడప గడపకు బ్రహ్మారధం పడుతున్న మహిళలు

**దాచేపల్లి ,పిబ్రవరి 20, ప్రభాతవార్త:** దాచేపల్లి పట్టణంలోని 3వ సచివాలయ పరిధిలోని 10వ వార్డులో సోమవాంర నిర్వహించిన గడప గడప కార్యాక్రమానికి అపూర్వ స్పందన లభిందింది. ఈ కార్యాక్రమానికి శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డికి మహిళలు అడుగడుగునా హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. బస్టాండ్ సెంటర్‌నుండి ప్రారంభమైన గడప గడపకు కార్యాక్రమం కేసానపల్లి



దారి మీదుగా సాగింది. నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గడప గడపకు కాసు మహేష్‌రెడ్డి వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొని పరిస్కారిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో నవరత్నాలను అన్నింటిని నేరుగా అర్హత కలిగిన వారి ఇండ్లకే సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఇంకా ఎమైనా సమస్యలు వుంటే వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తామన్నారు. ఎస్‌సి కమ్యునిటి హాలుకు పది లక్షలతో పనులు జరిగాయని ఇంకా పది లక్షలు మంజూరు చేస్తామన్నారు. అంకమ్మ తలి దేవాలయంలో కళ్యాణ మండపానికి ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య పది లక్షలు ఇచ్చారని ఎంపి నిధుల నుండి పది లక్షలు ఇప్పిస్తామన్నారు. ఇంకా వార్డులో ఏమైనా సమస్యలు వుంటే వాటిని కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో ఛైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య, తదితర వైకాపా నేతలు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 30మూవీ లాంచ్ వాయిదా

యంగ్‌టైగర్ ఎన్టీఆర్ కెరీర్‌లో30వచిత్రం లాంచ్ ఈవెంట్ వాయిదా పడింది. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ఈ చిత్రం షూటింగ్ ఈనెల24న ప్రారంభంకావాల్సి





ఉంది.. కాగా నటుడు తారకరత్న హఠాన్మరణంతో మేకర్స్ ఈ ఈవెంట్‌ను వాయిదా వేయటానికి నిర్ణయించారు.. త్వరలో కొత్త తేదీని ప్రకటిస్తామని తెలిపారు.కాగా మేకర్స్ నివేదిక ప్రకారం, బాలీవుడ్ నటి జాన్వీకపూర్ ఇందులో హీరోయిన్‌గా నటించనుందని తెలిసింది.. మృణాళ్ ఠాకూర్‌కూడ ఈచిత్రంలోనటించనుందని సమాచారం.. అనిరుధ్ సంగీతం అందించబోతున్నారు. యువ సుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందనుంది.. మరింత అధికారిక సమాచారం కోసం వేచిచూడాల్సిందే.


## పవర్‌ఫుల్ రోల్‌తో 'రామబాణం'



గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్‌కాంబినేషన్‌లో హ్యాట్రిక్ మూవీగా రాబోతోంది రామబాణం..ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో ఈచిత్రంరూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ , వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులోగోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది. జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రంలో గోపీచంద్ విక్కీ అనే పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. మహాశివరాత్రికానుకగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా, అనూహ్య స్పందన వస్తోంది.. ప్రత్యేక వీడియో ఆకట్టుకుంటోంది.. ఈసందర్భంగా దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, ఇది యాక్షన్‌ఫిల్మ్ కాదని, తమ గత చిత్రాలతరహాలో ఎంటర్‌టైన్‌మెంట్ కూడ ఉంటుందన్నారు.. వీడియోలో హీరోపాత్రను చూపించిన వ్యత్యాసానికి తగ్గట్టుగా మీక్కీ జే మేయర్ నేపథ్యం సంగీతం అందించారు.

## 'ధమ్కీ'యూనిట్ న్యూ ప్లాన్

ఫలక్‌నుమా దాస్ మూవీతో మాస్‌కా దాస్‌గా పేరొందిన యంగ్ హీరో విశ్వక్‌సేన్.. ఒకవైపు హీరోగానటిస్తూనే మరోవైపు దర్శకత్వం వహించిన చిత్రం ధమ్కీ.. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో విపరీతమైనక్రేజ్ ఏర్పడింది. ఈచిత్రాన్ని పాన్‌ఇండియస్థాయిలో రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.అంతేకాదు విశ్వక్ సేన్‌షూటింగ్ పనుల్లో బిజీగాఉన్నారు. ఈచిత్రంలో నివేధాపేతురాజ్



హీరోయిన్‌గా నటిసస్తోంది.. ఈచిత్రానికి సంబంధించి తాజా అప్‌డేట్ వచ్చింది. ఏడాది ఫిబ్రవరి 17న రిలీజ్ చేయాలని మొదట భావించారు. అయితే కొన్నికారణాలతో రిలీజ్ వాయిదా పడింది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించి ఒకపాట డబ్బింగ్ పనులు పూర్తికాలేదని, అందుకే సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈసినిమాను సమ్మర్‌లో అంటే ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలుచేస్తున్నారని తెలిసింది. అయితే అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.. విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్‌లో ఈచిత్రం నిర్మాణం జరుగుతోంది.. వివిధ భాషల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు.

## యాక్షన్ థ్రిల్లర్‌గా 'నో ఎంట్రీ'

కోలీవుడ్‌లోని మల్టీటాలెంటెడ్ హీరోయిన్లలోఆండ్రియా జెరెమియా ఒకరు. ఆమెఇప్పటి వరకు ఫ్యామిలీ, లవ్ కామెడీ చిత్రాల్లో నటించారు..అయితే ఈసారి ఆండ్రియా యాఓన్ హీరోయిన్‌గా



ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అటవీ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న నో ఎంట్రీ చిత్రంలో ఆమె సరికొత్త పాత్రలో అలరించనున్నారు. ఈమూవీలో ఆండ్రియా ఎంతో సాహసంతోకూడిన యాక్షన్‌థ్రిల్లర్ పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లకు మంచిస్పందన వచ్చింది. తాజాగా నోఎంట్రీ మూవీకి సంబంధించి ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే, దట్టమైన అటవీ ప్రాంతానికి విహార యాత్రకు వెళ్లిన కొంత మంది స్నేహితులు అడవిలో కొండ శిఖరంలో ఉన్న లగ్జరీ విల్లాలో బసచేస్తారు. ఆ ఇంటిని క్రూరమైన అడవి కుక్కలు చుట్టుము డతాయి.. ఆ కు క్కల బారినుంచి వారు ఏవిధంగా తప్పించుకున్నారనేది ఈచిత్రం కథగా ఉందని తెలుస్తోంది.. ఎంతోథ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో, రోమాలు నిక్కబొడుకునేలా ఇందులోని సన్నివేశాలు తెరకెక్కించినట్టు దర్శకుడు ఆర్., అళగు కార్తీక్ వెల్లడించారు.. జంబోసినిమాస్ బ్యానర్‌పై శ్రీధర్ అరుణాచలం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అదవ్ కణ్ణదాసన్, రన్యారావ్, మానస్,. జయశ్రీ, జాన్వీ ఇతర కీలక పాత్రల్లో నటించారు. త్వరలోనే ఈచిత్రం తెలుగు,తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# హీరోలోనే విలన్ తరహా పోరాటం

బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ తాజామూవీ 'పఠాన్'తో బ్లాక్‌బస్టర్ విజయం అందుకున్నారు.. కాగా ఆయన మరో తాజా చిత్రం 'జవాన్' చిత్రంలోదర్శకుడు అట్లీ ఆయన్ని ఎలా చూపించబోతున్నారనే విషయం ఆసిక్తికరంగా మారింది.. ఇదిలా ఉండగా షారూఖ్‌ఖాన్ అభిమానులకు అట్లీ మంచి సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నారు.. జవాన్ మూవీలో షారూఖ్‌ను పూర్తివిభిన్నంగా చూపించ




బోతున్నారని తెలిసింది. ఇది హాలీవుడ్ తరహా యాక్షన్ సన్నివేశాలతో కొన సాగినప్పటికీ పఠాన్ చిత్రంతో ఏమాత్రం పోలిక ఉండదని తెలిసింది.. ఇందులోహీరోనే విలన్‌తరహా పోరాటాలతో జవాన్ సినిమా ఆద్యంతం రక్తికట్టించనుందని తెలిసింది.. ఈసినిమాలో హీరోఒక్కడే విలన్ ఒక్కడే అన్నతరహాలో ఉండబోతోంది.. షారూఖ్‌ఖాన్ తనతో తానే పోరాడితే ఎలా ఉంటుంది? అనేది తెరపై విజువల్ ట్రీట్‌గా ఉండనుందని సమాచారం.




## ఇండియన్ స్టార్ డైరెక్టర్లు కలుసుకున్న వేళ

ఇండియన్ మూవీ నుంచి ప్రపంచవ్యాప్తంగా పేరొందిన చిత్రాలను అందించిన దిగ్గజ దర్శకులు రాజమౌళి, సంజయ్ లీలా బన్సాలీ... వీరిద్దరూ ఇండియన్ చలన చిత్ర పరిశ్రమ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌చిత్రాన్ని రాజమౌళి, పద్మావత్, రామ్‌లీలీ, బాజీరావ్ బస్తానీ



,గంగూభాయ్ వటి వంటి చారిత్రాత్మకచిత్రాలనుప్రేక్షకులకు అందించారు.. తాజాగా వీరిద్దరూ ఒకే ఫ్రేమ్ కన్పించారు.. ముంబైలో నెట్‌ఫ్లిక్స్ ఇండియా నిర్వహించిన ఓ భారీ ఈవెంట్‌లో ప్రముఖ బాలీవుడ్ ప్రముఖులు, సౌత్ ఇండియన్ స్టార్స్ పాల్గొన్నారు.. ఈసందర్భంగా వీరిద్దరూ కలిసి సందడి చేశారు.

## 'సార్'పై భారతీరాజా ప్రశంసల జల్లు

ప్రముఖ భారతీయ దర్శకుడు భారతీరాజా తాజాగా స్టార్ హీరో ధనుష్ నటించిన చిత్రం సార్(తెలుగు), వాతి(తమిళ) పట్ల అభిమానం వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన ఆయన ఈచిత్రాన్ని ఒక ప్రత్యేకమైన చిత్రంగా అభివర్ణించారు.. 'నా సినీ జీవితంలో ఎన్నోమైలురాళ్లుచూశాను.. కొన్ని విషయాలు నన్ను ఆశ్చర్యపరుస్తున్నాయి.. అలాంటి వాటిలో సార్ ఒకటి.. నేనుచాలా సినిమాలు చూస్తున్నాను. నేను



ఇందులో భాగమైందున ఇది ప్రత్యేకమైంది. సినిమాలు వినోదం పంచటం కంటే ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి.. అలాంటి సినిమాల్లో సార్ ఒకటి ఈ చిత్రంలో విద్య ప్రాధాన్యత గురించి నొక్కిచెప్పారు.. ' అని పేర్కొన్నారు.. ధనుష్ యొక్క బాధ్యతాయుతమైన దృష్టిని భారతీరాజా ప్రశంసించారు. ఈచిత్రానికి సంగీతం అందించే అవకాశం జివి ప్రకాష్‌కు రావటం ఆయనకు ఆశీర్వాదం అన్నారు. ఆయన ఈ ఏడాది అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈ ఏడాది ఆయన జాతీయ అవార్డు అందుకోవటం ఖాయం అన్నారు. నేను ఇపుడే సినిమా చూసి వచ్చాను.. ప్రేక్షకులు సినిమాను ఆదరిసుతన్న తీరు బాగుంది.. ఇటీవల కాలంలో వచ్చిన అత్యు త్తమ చిత్రాల్లో ఇదొకటి.. థియేటర్లలో తప్పక చూడాల్సిన సినిమా అన్నారు. కాగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్త సితార ఎంటర్‌టైన్‌మెంట్స, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. ఇందులో ధనుష్, సముద్రఖని,సంయుక్త మీనన్ ప్రధానపాత్రలు పోషించారు.

# 'విక్టరీ' వెంకటేష్ 'సైందవ్' ముచ్చట్లు

విక్టరీ వెంకటేష్ తాజాచిత్రం సైందవ్ టైటిల్‌తో ఓ సరికొత్త ప్రయత్నంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈచిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వైవిధ్యమైన థ్రిల్లర్ చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను తెచ్చుకున్న శైలేష్‌కొలను ఈచిత్రంలో వెంకటేష్‌ను సరికొత్తగా ప్రజెంట్ చేయబోతున్నారు. ఇప్పటికే భారీ తారాగణం ఈచిత్రంలోనటిస్తున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీని ఓ కీలక పాత్రకు ఎంపిక చేశారు. ఆయన ఎంట్రీతో సినిమాకు మంచి హైప్‌క్రియేట్ అవ్వబోతోంది..



తాజా సమాచారం ప్రకారం ఈచిత్రంలోతమిళస్టార్ హీరో ఆర్య కూ0డ చేశారని తెలిసింది. ఇందులో ఆయన ఓ కీలకపాత్రలోకన్పించనున్నట్టు సమాచారం.. ఈచిత్రంలో ఆయన పాత్ర చాలా శక్తివంతంగా ఉంటుందని ఇప్పటి వరకూ ఆర్య ఇలాంటి పా త్ర చేయలేదని తెలిసింది.. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన షూటింగ్ మార్చినెలాఖరు, ఏప్రిల్ తొలి వారంలో రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది.. వెంకటేష్ కెరీర్‌లోనేభారీ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. దక్షిణాది అన్ని భాషలతోపాటు హిందీలో కూడ చిత్రాన్ని రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.

## 'ఖుషీ' ఖుషీగా షూట్‌కు బిజీ

స్టార్ హీరోవిజయ్ దేవరకొండ హీరోగా ప్రముఖ దర్శకుడు శివనిర్వాణ దర్శకత లో తెరకెక్కుతున్న చిత్రం 'ఖుషీ'.. ఇప్పటికే 50శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. ఈచిత్రంలో స్టార్ హీరోయిన్ సమంత రూత్‌ప్రభు హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే..ఇటీవల ఆమె హెల్త్ ఇబ్బందులతో షూటింగ్ నిలిచిపోయింది..ఆ తర్వాత ఆమె కోలుకోవటం వేర్వేరు షూట్‌లో బిజీ అయినప్పటికీ ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ పున: ప్రారంభంకాలేదు.ఇదిలా ఉండగా, ఖుషీ



చిత్రం కొత్త షెడ్యూల్ ఫిక్స్ అయినట్టు సమాచారం. .ఈనెల 27 నుంచి విజయ్ సెట్స్‌కు హాజరుకానున్నారని వారంపాటు ఆయనతో ఏకధాటిగా షూటింగ్ జరుగుతుందని తెలిసింది. కాగా మార్చి 8 నుంచి సమంత సెట్‌కు హాజరుకానున్నారని తాజా సమాచారం.. ఈ షెడ్యూల్‌మొత్తం దాదాపు నెలరోజులపాటు హైదరాబాద్‌లోనే ఉంటుందని తెలిసింది.. విజయ్, సమంతపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారని తెలిసింది.. ఈచిత్రంలపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈ షెడ్యూల్ అనంతరం కేరళలోకొత్త షెడ్యూల్ ప్రారంభంకానుందని తెలిసింది..

## స్టైలిష్ లుక్‌లో సీత!

సీతారామం మూవీతో నటి మృణాల్ ఠాగూర్ యువత కలల రాణిగా మారింది..ఒక్క సినిమాతోనే స్టార్‌హీరోయిన్‌గా ఎదిగింది.. ఆన్ స్క్రీన్‌పై ఈ బ్యూటీ హోమ్లీ లుక్ ఆఫ్ స్క్రీన్‌లో ట్రెండీగా కన్పిస్తుందనే విషయం తెలిసిందే.అయితే బయట మాత్ర మోడరన్ లుక్‌లో అదరగొడుతుంది.. తాజాగా ఈ భామ ట్రెండీ లుక్‌లోకన్పించింది. గన్‌ను చేతితో పట్టుకుని షర్ట్ ప్యాంట్ వేసుకుని పోలీసు ఆఫీసర్గఆ కన్పించింది.. దీనికి నెటిజన్లు 'సీత ఇన్ మల్టీ యూనివర్స్ మృణాల్ ఎంటర్ ఇన్ పబ్జీ అనికామెంట్లు పెడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ భామ అక్షయ్‌కుమార్ ఇమ్రాన్ హష్మీ కలిసినటిస్తున్న సెల్ఫీమూవీ నుంచి సాంగ్‌ను విడుదలచేశారు.. ఈ సాంగ్‌లోఅమ్మడు నటించింది.. గ్లామర్‌షో ప్రదర్శించింది.. గతంలో ఎన్నడూ లేని విధంగా మోడ్రన్ లుక్‌లో అదరగొట్టింది.. కాగా, ఈ భామ ప్రస్తుతం నానితో కలిసి ఓ సినిమా చేస్తోంది.



## యంగ్ బ్యూటీకి లక్కీ ఛాన్స్

యంగ్‌బ్యూటీ మళవికా మోహనన్. ఈ మలయాళీ భామ కేరళలోపుట్టి ముంబై పెరిగింది.. మలయాళ,కన్నడ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించి మెప్పించింది.. చాలా కాలం తర్వాత తెలుగులోచిత్రాలు చేసేందుకు ముందుకొచ్చింది.. ఇదిలా ఉంగా ఈ బ్యూటీ తెలుగులో త్వరలో డార్లింగ్ ప్రభాస్‌తో సినిమా చేయబోతోందని టాక్ విన్పిస్తోంది.. మారుతి దీనికి దర్శకత్వం వహించ నున్నారు. ముగ్గురు హీరోయిన్లలోమాళవిక ఒకటిగా ఎంపికైందనే రూమర్స్ విన్పిస్తున్నాయి. అయితే ఈవిషయంపై అధికారికంగా ఎలాంటి క్లారిటీ రాలేదు.. అయితే ఈమెఎంపిక దాదాపుగా ఖరారైనట్టే అని సినీవర్గాల టాక్‌గా ఉంది.. తాజా సమాచారం ప్రకారం వచ్చేవారం రెగ్యులర్ షూటింగ్ జరగనుందని ఇందులోనే ఆమె ఎంట్రీ ఇవ్వనుందని అంటున్నారు. కెరీర్ గురించి విషయాలు పక్కనపెడితే సోషల్‌మీడియాలో ఈ భామ బోల్డ్ ఫొటోలతో కుర్రకారు మదిలో కుంపట్లు రాజేస్తుందనే సంగతి తెలిసిందే. తన గ్లామరస్ ఫొటోలను ఎప్పటికపుడు సోషల్‌మీడియాలో పోస్టేస్తూఫ్యాన్స్‌కు అందాల విందు వడ్డిస్తూ నిత్యం ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంటుంది.




## మధ్యప్రదేశ్‌లో బార్ షాపులు బంద్!



**భోపాల్, ఫిబ్రవరి 20:** మద్యం విక్రయాలు, వినియోగంపై విమర్శలు ఎదుర్కొంటున్న మధ్యప్రదేశ్ ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. నూతన మద్యం విధానానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దీంతో రాష్ట్రంలో త్వరలోనే బార్ షాపులు మూతపడనున్నాయి. మంత్రివర్గ సమావేశంలో కొత్త విధానానికి ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర హోంమంత్రి నరోత్తమ్ మిశ్రా వెల్లడించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో మద్యం వినియోగం తగ్గనుందన్నారు. ఈ కొత్త విధానం కింద రాష్ట్రంలో అన్ని బార్ షాపులు అహ్‌టాలు మూసివేయనున్నట్లు మంత్రి నరోత్తమ్ మిశ్రా తెలిపారు. లిక్కర్ షాపుల్లో మద్యం విక్రయాలు మాత్రమే కొనసాగుతాయని, కూర్చుని మద్యం తాగేందుకు అనుమతినివ్వబోమని వెల్లడించారు. విద్యాసంస్థలు, గర్ల్స్ హాస్టళ్లు, ప్రార్థనా ప్రదేశాలకు 100 మీటర్లలోపు మద్యం దుకాణాలకు అనుమతి లేదన్నారు. ఇక మద్యం తాగి వాహనాలు నడిపే కేసుల్లో మరిన్ని కఠినచర్యలు తీసుకునేలా కొత్త విధానంలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని తగ్గించడంపై ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టిసారించారు. 2010నుంచి రాష్ట్రంలో ఒక్క కొత్త మద్యం దుకాణాన్ని తెరవలేదు. నర్మదా సేవా యాత్ర సమయంలో 64 లిక్కర్ దుకాణాలను మూసివేశాం అని నరోత్తమ్ మిశ్రా తెలిపారు. రాష్ట్రంలో మద్యం వినియోగానికి వ్యతిరేకంగా బిజెపి సీనియర్ నేత ఉమాభారతి కొంతకాలంగా ఆందోళనలు చేస్తోన్న విషయం విదితమే. మద్యం విక్రయాలను క్రమబద్ధీకరించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రమాదానికి ముందే తెగిపోయిన తీగలు

### మోర్బీ ఘటనపై సిట్ నివేదిక



**గాంధీనగర్, ఫిబ్రవరి 20:** గతేడాది గుజరాత్‌లోని మోర్బీ నగరంలో వేలాడే వంతెన కూలి 135 మంది మృతి చెందిన విషయం విదితమే. అయితే వంతెనను వెంటిన ఒక ప్రధాన కేబుల్‌లో దాదాపు సగం తీగలు తుప్పుబట్టి ఉండటం, పాత సస్పెండర్లకు కొత్త వాటితో వెల్డింగ్ చేయడం వంటి ప్రధాన లోపాలు ప్రమాదానికి దారితీసినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. ప్రమాదానికి ముందే ఓ ప్రధాన తీగలోని దాదాపు సగం వైర్లు తెగిపోయినట్లు తెలుస్తోందని పేర్కొంది. గుజరాత్ ప్రభుత్వం నియమించిన ఐదుగురు సభ్యుల సిట్ నివేదికను రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ఇటీవలే మోర్బీ మున్సిపాలిటీకి అందజేసింది. '1887 నాటి వంతెన రెండు ప్రధాన తీగల్లో నదికి ఎగువ వైపు కేబుల్ తెగిపోయి ప్రమాదం జరిగింది. వంతెన ప్రధాన కేబుళ్లు ఏడు ఉప తీగలు, అందులో ప్రతి తీగ మళ్లీ ఏడు ఉక్కువైర్లను కలిగి ఉన్నాయి. ఇలా మొత్తం 49 వైర్లతో కేబుళ్లను రూపొందించారు. అయితే తెగిపోయిన కేబుల్‌లో 22 వైర్లు అప్పటికే తుప్పు పట్టాయి. ప్రమాదానికి ముందే అవి తెగిపోయినట్లు తెలుస్తోంది. మిగతావి ప్రమాద సమయంలో ధ్వంసమయ్యాయి' అని సిట్ తన నివేదికలో పేర్కొంది. వంతెన పునరుద్ధరణ పనుల్లో భాగంగా పాత సస్పెండర్లను కొత్త వాటితో వెల్డింగ్ చేశారనీ, ఇదీ ప్రమాదానికి ఓ కారణమని తేల్చింది. ఈ రకమైన వంతెనల్లో ఒకటే సస్పెండర్‌ను వినియోగిస్తారని తెలిపింది. సిట్ నివేదిక ప్రకారం, కూలిపోయే సమయంలో వంతెనపై దాదాపు 300మంది వ్యక్తులు ఉన్నారు. ఇది వంతెన సామర్థ్యం కంటే చాలా ఎక్కువని పేర్కొంది. పైగా ప్లాట్‌ఫాంపై ఉన్న చెక్క పలకలను అల్యూమినియం ప్యానెళ్లతో మార్చడం కూడా ప్రమాదానికి ఓ కారణమని తెలిపింది. ఆ ప్యానెళ్ల కారణంగా వంతెన బరువు పెరిగిందని చెప్పింది. చెక్క పలకలు, ఉంటే ప్రాణనష్టం తక్కువగా ఉండేదని పేర్కొంది. వంతెన పునఃప్రారంభానికి ముందు నిర్మాణ, సామర్థ్య పరీక్షలు చేయలేదని ప్రస్తావించింది.

# భూకంప శిథిలాల క్రింద ప్రాణాలు..

### 13 రోజుల పాటు ఆ దంపతుల నరకయాతన

**అంకారా, ఫిబ్రవరి 20:** ఫిబ్రవరి 6న టర్కీలో సంభవించిన భూకంపం పెను విధ్వంసం సృష్టించింది. వేల సంఖ్యలో ప్రజల్ని సజీవ సమాధి చేసేసింది. భూకంప ధాటికి మరణించిన మృతుల సంఖ్య రోజు రోజుకు పెరుగుకుంటూ 50వేలకు చేరులో ఉంది. రోజులు గడుస్తున్నా కొద్దీ ప్రాణాలతో బయటపడే అవకాశాలు తగ్గిపోతున్నాయి. అయితే రెస్క్యూమిషన్ సమయంలో అనేక అద్భుతాలు జరుగుతాయి. ఎవరూ నమ్మలేని సంఘటనలు కొన్ని ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. భూకంపం సంభవించిన 13 రోజుల తర్వాత శిథిలాల మధ్య చిక్కుకుపోయిన భార్యాభర్తలు సజీవంగా బయటపడ్డారు. ఈ ఘటనలో తన బిడ్డను కోల్పోయినప్పటికీ దంపతులిద్దరూ ప్రాణాలతో బయటపడడం అందరినీ ఆశ్చర్య



పోయేలా చేసింది. భూకంపం వచ్చిన 13 రోజుల తర్వాత భార్యాభర్తలు సజీవంగా బయటపడ్డారు. మీడియా నివేదికల ప్రకారం, టర్కీ భూకంపం సంభవించిన 13రోజుల తర్వాత భూకంపం సంభవించిన 450గంటల తర్వాత, హెచ్ ప్రావిన్స్ రాజధాని అంటక్యాలో భర్త, భార్య వారి బిడ్డకు శిథిలాల కింద నుంచి తొలగించారు. వారిని సమీర్ మహ్మద్ అకర్ (49), అతని భార్య రక్త (40), వారి 12 యేళ్ల కుమారుడుగా గుర్తించారు. ముగ్గురినీ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, దంపతుల కుమారుడు మృతి చెందాడు. భార్యభర్తలకు వైద్యం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, అంటక్యా నగరంలో ఘనాకు చెందిన 31యేళ్ల సాకర్ ప్లేయర్ మృతదేహంకూడా శిథిలాల కింద గుర్తించారు. ఈ ఆటగాడి పేరు క్రిస్టియన్ అట్సు. అతను ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ క్లబ్‌లు చెల్సియా, న్యూకాజిల్‌లకు ప్రాతినిధ్యంవహించాడు. అపార్ట్‌మెంట్ భనవం శిథిలాలనుంచి సెర్చ్ టీమ్‌లు అట్సు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నాయని అట్సు మేనేజర్ తెలిపారు. ప్రస్తుతం అతనికి సంబంధించిన వస్తువుల సేకరణ కొనసాగుతుందని చెప్పారు.



## థాంక్యూ ఇండియా..టర్కీ అంబాసిడర్ ట్వీట్

**అంకారా, ఫిబ్రవరి 20:** భూకంపంతో అతలాకుతలమైన టర్కీని ఆదుకునేందుకు ముందుకొచ్చింది భారతదేశం. ఆపరేషన్ దోస్త్ పేరుతో సాయాన్ని పంపింది. సహాయక కార్యక్రమాల్లో ఎన్ డిఆర్ఎఫ్, ఇండియన్ ఆర్మీ పాలుపంచుకున్నాయి. ఆపదలో తమకు అండగా నిలిచినందుకు తాజాగా టర్కీ కృతజ్ఞతలు తెలిపింది. భారతదేశం చేసిన విలువైన సహాయం నిజంగా ప్రశంసనీయమని ఇండియాలో టర్కీ అంబాసిడర్ ఫిరాత్ సునేల్ కొనియాడారు. భారత ప్రభుత్వం మాదిరే, విశాల హృదయం ఉన్న భారతీయ ప్రజలు కూడా భూకంప ప్రాంతంలో ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి చేతులు కలిపారు. మీ విలువైన సహాయానికి మేము నిజంగా మీ అందరినీ అభినందిస్తున్నాము' అని సునేల్ ట్వీట్ చేశారు. అలానే ఇండియా నుంచి టర్కీకి వచ్చిన టన్నుల కొద్దీ సమగ్రికి సంబంధించిన విడియోను పోస్టు చేశారు. టర్కీ, సిరియాలో ఫిబ్రవరి 6న సంభవించిన పెను భూకంపం 44వేల మందిని బలి తీసుకుంది. రెండు దేశాల్లో ఊళ్లకు ఊళ్లే నేలమట్టమయ్యాయి. చాలా చోట్ల సహాయక చర్యలను నిలిపి వేశారు. భూకంపం సంభవించగానే తొలుత స్పందించిన దేశాల్లో ఇండియా ఒకటి. కేవలం ఆహారం, సరుకులు పంపడం మాత్రమే కాదు, భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సాయానికి ఎన్ డిఆర్ఎఫ్ బృందాలను, ఆర్మీ సిబ్బందిని పంపింది. ఇండియన్ ఆర్మీ మహిళా జవానును ఓ టర్కీ మహిళ ప్రేమగా ముద్దాడుతున్న ఫోటో ఎన్నో మనసులను కలచివేసింది.

# శివసేన వర్గపోరులో సుప్రీం కీలక తీర్పు

### ముగాంబోకు ఎంతో సంతోషం: ఉద్ధవ్‌థాక్రే



**ముంబై, ఫిబ్రవరి 20:** మహారాష్ట్రలో శివసేన వర్గాల మధ్య జరిగిన పోరులో సుప్రీంకోర్టు తాజాగా కీలక తీర్పు ప్రకటించింది. ఇందులో ఇన్నాళ్లు శివసేన అధినేతగా ఉన్న ఉద్ధవ్ థాక్రేను కాదని, ఎమ్మెల్యేల్ని తనవైపు తిప్పుకుని ముఖ్యమంత్రి అయిన ఏక్ నాథ్ షిండేను అధిపతిగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అంతకంటే ముందే ఎన్నికల సంఘం సైతం షిండేకే శివసేన పేరు, పార్టీ చిహ్నాం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిపై మరోసారి ఉద్ధవ్ మండిపడ్డారు. శివసేన పేరు, గుర్తు కేటాయింపు వివాదంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పోషించిన పాత్రపై మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే సోమవారం మండిపడ్డారు. మొగాంబో ఆశ తీరిందంటూ ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. బాలీవుడ్ సినిమా మిస్టర్ ఇండియాలోని డైలాగ్ మొగాంబో ఖుష్ హువాని ఉద్ధవ్ గుర్తుచేశారు. 1993 ముంబై పేలుళ్ల సమయంలో శివసైనికులు ముంబైని రక్షించినప్పుడు ఇప్పుడు హిందుత్వం గురించి మాట్లాడే వారు ఎక్కడ ఉన్నారు, అడ్రస్ తెలియట్లేదని ఉద్ధవ్ వ్యంగంగా ప్రశ్నించారు. ఇప్పుడు వారు 56 అంగుళాల ఛాతీ (ప్రధాని మోడీ) గురించి గొప్పగా చెప్పుకుంటారని, ఆ 56 అంగుళాల ఛాతీ అప్పుడు ఎక్కడ ఉందని, చెమటలు పట్టాయి అంటూ మోడీని కూడా ఉద్ధవ్ చీల్చి చెండాడారు. ఒకప్పుడు ప్రజలు ర్యాలీల్లో మోడీ మాస్క్‌లు ధరించగా, ఇప్పుడు బాలాసాహెబ్ థాక్రే ముసుగులో ఉన్న ప్రధాని మోడీయేనని, తన తండ్రి వారసత్వం కోసం బిజెపి, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో నెలల తరబడి సాగిన పోరాటాన్ని గుర్తుచేశారు. ఎన్నికల సంఘం తాజాగా షిండేకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని ఉద్ధవ్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.


## కర్నాటకలో మహిళా ఉన్నతాధికారుల మధ్య 'ఫొటో'ల వివాదం

### ఐఎఎస్ అధికారిణి ఫోటోలను ఫేస్‌బుక్‌లో షేర్ చేసిన ఐపిఎస్
### గతంలో ముగ్గురు మగ అధికారులకు తనే షేర్ చేశారని ఐపిఎస్ ఆరోపణ



**బెంగళూర్, ఫిబ్రవరి 20:** కర్నాటకలో ఇద్దరు మహిళా ఉన్నతాధికారుల మధ్య వివాదం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఐఎఎస్ అధికారిణి రోహిణీ సింధూరికి చెందిన వ్యక్తిగత ఫోటోలను.. ఐపిఎస్ అధికారిణి డి.రూపా మౌద్గిల్ ఆదివారం సోషల్ మీడియాలో(ఫేస్‌బుక్‌లో) షేర్ చేశారు. ఆ ఫోటోలను 2021 నుంచి 2022 మధ్య ముగ్గురు పురుష ఐఎఎస్ అధికారులకు సింధూరి షేర్ చేశారని రూపా ఆరోపించారు. సింధూరి అలా తనఫోటోలను షేర్ చేయడం సర్వీస్ నిబంధనలకు విరుద్ధమని రూపా విమర్శించారు. దీనిపై తాను ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, ప్రధాన కార్యదర్శి వందితశర్మకు ఫిర్యాదు చేశానని తెలిపారు.

తనపై రూపా చేసిన ఆరోపణలపై సింధూరి స్పందించారు. తనపై రూపా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని సింధూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నా పరువుకు భంగం కలిగించేందుకు ఆమె నా సోషల్ మీడియా, వాట్సాప్ స్టేటస్ స్క్రీన్‌షాట్లను సేకరించారు. నేను వాటిని కొందరికి పంపినట్లు ఆమె అంటున్నారు. ఆ వ్యక్తులెవరో చెప్పాలని కోరుతున్నాను. మానసిక ఆరోగ్యంఅనేది పెద్ద సమస్య. వైద్యుల సహకారంతో దానిని తగ్గించాల్సి ఉంటుంది. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారు అలాంటి అనారోగ్యం బారిన పడితే..అది మరింత ప్రమాదకరం అని సింధూరి అన్నారు. ఇద్దరు మహిళా అధికారులు ఇలా బహిరంగంగా గొడవకు దిగడంపై కర్నాటకలోని బిజెపి ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 'వారి ప్రవర్తనపై చర్యలు తీసుకుంటాం. వ్యక్తిగతంగా ఎలాంటి విరోధం ఉన్నా..మీడియా ముందు ఇలా ప్రవర్తించడం సరైంది కాదు అని ఆ రాష్ట్ర హోంమంత్రి అరగా జ్ఞానేంద్ర అన్నారు. ఈ వ్యవహారంపై సిఎంతోపాటు డిజిపితో చర్చించానని ఆయనతెలిపారు. ప్రస్తుతం 'రూపా కర్నాటక హస్తకళల అభివృద్ధిసంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా, సింధూరి. దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.




## అమెరికాలో మళ్లీ బెలూన్ కలకలం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** అగ్రదేశం అమెరికా గగనతలంలో అనుమానాస్పద వస్తువుల కదలికలు ఇంకా కొనసాగుతూపే ఉన్నాయి. తాజాగా పైలట్లు తెలుపు రంగులో ఉన్న బెలూన్‌ను చూసినట్లు వార్తలు వచ్చాయి. హవాయిలోని హానొలులు తూర్పు వైపున సోమవారం దీనిని చూసినట్లు వారు తెలిపారు. ఇది 40 వేల నుంచి 50వేల అడుగుల ఎత్తులో ఉండొచ్చని అంచనా. అయితే తాజా ఘటనను ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ లేక యుఎస్ అధికారులు మాత్రం ధ్రువీకరించలేదు. అలాగే ఇది ఎక్కడి నుంచి వచ్చింది? దీని వల్ల ప్రజలకు ఏదైనా ప్రమాదం ఉందా? అని ఇంకా తేలలేదు. అమెరికా గగనతలంలో ఇటీవల చైనాకు చెందిన ఓ గూఢచర్య బెలూన్‌ను కూల్చేసిన తర్వాత వరుసగా అనుమానాస్పద వస్తువులు కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. పౌర విమానాల రాకపోకలకు ముప్పుగా భావించిన అగ్రరాజ్యం, అత్యాధునిక క్షిపణులు ఉపయోగించి వాటిని కూల్చేసింది. కానీ ఆ వస్తువులు ఏంటనే దానిపై ఇంతవరకూ ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా, బెలూన్ వ్యవహారంపై అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ తాజాగా చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్ యీ కి హెచ్చరికలు చేశారు. ఇటువంటి బాధ్యతారాహిత్య చర్యలకు పునరావృతం చేయొద్దని స్పష్టం చేశారు. జర్మనీలో జరుగుతున్న మ్యూనిక్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ ఇద్దరు నేతలు సమావేశమయ్యారు.

# 67.87 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 67.91 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఫిబ్రవరి 20:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సోమవారం నాటికి ప్రపంచవ్యాప్తంగా 67.87కోట్లమందికి కరోనా సోకి వారిలో 67.91 లక్షలమంది చనిపోయారు. మరో 40,901 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.14 కోట్లమందివరకూ ఉంటే మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.58 కోట్లవరకూ కరోనకేసులునమోదుకాగా 20.14 లక్షల మరణాలు సంభవించాయి. మరో 6448 కేసుల్లో విషమపరిస్థితి ఉన్నట్లుతెలుస్తోంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.42 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.07 లక్షలమంది చనిపోయారు. మరో 8032 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.88 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.39 కోట్లవరకూ కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.35 లక్షలమంది చనిపోయారు. మరో 15,594 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.85కోట్లకుపైగా నమోదయితే మరో 1.39కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.79 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,372 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,562 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,996 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39కోట్లవరకూ బాధితులుంటే వారిలో 25,968 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.19 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు.

## అమెరికా, నాటో సైనిక స్థావరాల్ని ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా అభివృద్ధి చేస్తాం!

### అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం

**కాబూల్, ఫిబ్రవరి 20:** గతంలో తీవ్రవాద చర్యలకు పాల్పడిన తాలిబన్లు.. అఫ్ఘానిస్థాన్‌లో అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి మార్గంలో పయణించాలని నిర్ణయించుకున్నట్లుగా అనిపిస్తోంది. తాజాగా అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అలాంటి ఊహాగానాలకు తావిస్తోంది. గతంలో నాటో, అమెరికా దళాలు సైనిక స్థావరాలుగా వాడుకున్న ప్రాంతాలను ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా అభివృద్ధి చేస్తామని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. 'విదేశీ సైనిక స్థావరాలను ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా మార్చాలనే ఉద్దేశంతో వాణిజ్య, పరిశ్రమలశాఖ స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. మొదట కాబూల్ నగరం, ఉత్తర బాల్క్ ప్రావిన్స్‌ల్లోని స్థావరాలను ఆర్థిక మండళ్లుగా మార్చనున్నాం' అని అఫ్ఘానిస్థాన్ ఉపప్రధాని ముల్లా అబ్దుల్‌ఘనీ బరాదర్ తెలిపారు. 2021లో అమెరికా, నాటో దళాలు వెళ్లిపోయిన తర్వాత నుంచి అఫ్ఘానిస్థాన్‌కు ఆర్థిక కష్టాలు తీవ్రమయ్యాయి. విదేశీ ఆర్థిక సాయం నిలిచిపోయింది. మరో వైపు తమ వద్ద ఉన్న అఫ్ఘానిస్థాన్ నిధుల్ని అమెరికా ఫ్రీజ్ చేసింది. దాంతో, తాలిబన్లు ఆదాయ మార్గాల కోసం వెతుకుతున్నారు.

ఆ క్రమంలోనే అమెరికా, నాటో సైనిక స్థావరాలపై ఓ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని గతేడాది డిసెంబర్‌లో ఆ దేశ వాణిజ్యమంత్రి వెల్లడించారు. అంతేగాక అఫ్ఘానిస్థాన్‌లో ఉన్న ట్రిలియన్ డాలర్ల విలువ చేసే సహజ సంపదను వెలికితీయడంపైనా తాలిబన్ ప్రభుత్వం దృష్టి సారించింది. అందుకోసం చైనాతో ఓ ఒప్పం ఔదం కూడా చేసుకుంది. తాము ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేయడంపై దృష్టి పెట్టామని తాలిబన్ ప్రభుత్వం పేర్కొంది. స్వయం సమృద్ధితోపాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలనుకుంటున్నామని తెలిపింది. ఈ నేపథ్యంలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ జరుపుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసింది.



## ఉత్తరకొరియా రెండోసారి క్షిపణి ప్రయోగాలు..

### దక్షిణ కొరియా ఆంక్షలు



**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 20:** ఉత్తర కొరియా కవ్వింపు చర్యలను ఆపడం లేదు. ఖండాంతర క్షిపణిని పరీక్షించిన 48 గంటల్లోపే మరో రెండు స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. ఈ విషయాన్ని సోమవారం దక్షిణ కొరియా సైన్యం ధృవీకరించింది. అమెరికా-దక్షిణ కొరియా సంయుక్త యుద్ధ విన్యాసాలు ముగిసిన మర్నాడే ఈ పరీక్ష జరగడం గమనార్హం. ఉత్తరకొరియా గుర్తు తెలియని క్షిపణిని సోమవారం ఉదయం తూర్పు సముద్రంలోకి ప్రయోగించింది అని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ పేర్కొన్నారు. అది జపాన్ సముద్రంలో పడింది. జపాన్ ప్రధాని పుమియో కిషజదా ట్విట్టర్‌లో ఈ క్షిపణి ప్రయోగాలను ధృవీకరించారు. తమకు ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ప్యాంగ్యాంగ్ ఈ క్షిపణులను ప్రయోగించినట్లు జపాన్ కోస్టు గార్డు పేర్కొంది. శనివారం కూడా ఉత్తరకొరియా ఓ ఖండాంతర క్షిపణి ప్రయోగించింది. ఇది దాదాపు 66 నిమిషాలు గాల్లో ప్రయాణించి జపాన్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో పడింది. దీంతో ఆదివారం అమెరికా-దక్షిణ కొరియా సంయుక్త యుద్ధవిన్యాసాలు నిర్వహించాయి. అమెరికా స్ట్రాటజిక్ బాంబర్, స్టెల్త్‌ల యుద్ధ విమానాలు దీనిలో పాల్గొన్నాయి. ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలకు ప్రతిస్పందనగా మరిన్ని ఆంక్షలు విధిస్తున్నట్లు దక్షిణకొరియా ప్రకటించింది. మొత్తం నలుగురు వ్యక్తులు, ఐదు సంస్థలు వీటి పరిధిలోకి వస్తాయని పేర్కొంది. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా పౌరుడు ఒకరు, సింగపూర్‌కు చెందిన రెండు నౌకాయాన సంస్థలు ఉన్నాయి. వీరు ఉత్తరకొరియా అణు కార్యక్రమానికి సహకరిస్తున్నారని తెలిపింది. ఈ మేరకు దక్షిణ కొరియా విదేశీ వ్యవహారాల శాఖ సోమవారం ప్రకటన జారీచేసింది.

# బీహార్‌లో కీలక రాజకీయ పరిణామం

## జెడియుకు సీనియర్‌నేత ఉపేంద్ర కుష్వాహా రాజీనామా

### రాష్ట్రీయ లోక్ జనతాదళ్ పేరుతో కొత్త పార్టీ ప్రకటన



**పాట్నా, ఫిబ్రవరి 20:** బీహార్ రాజకీయాల్లో సోమవారం కీలక పరిణామం జరిగింది. కొంతకాలంగా బీహార్ సిఎం నితీశ్‌కుమార్ వ్యవహారశైలి పట్ల అసంతృప్తితో ఉన్న జెడియు సీనియర్ నేత ఉపేంద్ర కుష్వాహా ఆ పార్టీకి రాజీనామా చేశారు. మరోసారి సొంత పార్టీని ఏర్పాటు చేస్తున్నానని ప్రకటించారు. తాజాగా రాష్ట్రీయ లోక్ జనతాదళ్ అనే కొత్త పార్టీని ప్రకటించారు. కుష్వాహా గతంలోనూ రాష్ట్రీయ లోక్ సమతా పార్టీని స్థాపించి, ఆ పార్టీని 2021 మార్చిలో జెడియులో విలీనం చేశారన్నది గమనార్హం. 'ఇవాళ్టి నుంచి కొత్త రాజకీయ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నాం. కొద్దిమంది మినహా జెడియులోని ప్రతి ఒక్కరూ ఆందోళనగానే ఉన్నారు. ఎన్నికైన నా సహచర మిత్రులతో చర్చించి రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. మొదట్లో నితీశ్ చాలా మంచిగా ఉండేవారు. కానీ, చివరికి ఆయన ఎంచుకున్న మార్గం ఆయనకే కాకుండా బీహార్‌కు కూడా చేటు చేయనున్నద్ది అంటూ మీడియా ముందు కుష్వాహా వెల్లడించారు. కొత్తగా ఏర్పాటైన పార్టీకి తాను జాతీయ అధ్యక్షునిగా ఉంటానని తెలిపారు. జెడియు ద్వారా తనకు సంక్రమించిన ఎంఎల్‌సి పదవికి కూడా రాజీనామా చేస్తున్నానని ఆయన ప్రకటించారు. కర్పూరీఠాకూర్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తానన్నారు.

ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్‌కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టినప్పటి నుంచి నితీశ్ పట్ల కుష్వాహా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. కుష్వాహాకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వనున్నట్లు ఆయన వర్గీయులు ప్రచారం చేయడం, అలాంటిదేమీలేదని నితీశ్ తేల్చి చెప్పడంతో విభేదాలు తలెత్తినట్లు భావిస్తున్నారు. ఇటీవల ఢిల్లీకి వైద్య పరీక్షల కోసం వెళ్లిన కుష్వాహా అక్కడ కొందరు బిజెపి నేతలతో సమావేశమైన ఫోటో బయటకు వచ్చింది. దాంతో, నితీశ్‌తో ఆయనకు విభేదాలు మరింత ముదిరాయి. పార్టీ క్రమశిక్షణకు ఎవరూ అతీతులు కారని నితీశ్ వ్యాఖ్యానించడం..తనను సమావేశాలకు పిలవడం లేదని కుష్వాహా బహిరంగంగా చెప్పడం ఇటీవలి పరిణామాలు. ఈ నేపథ్యంలోనే కుష్వాహా జెడియుకు రాజీనామా చేసి కొత్త పార్టీని ప్రకటించడం గమనార్హం.

## ఒక్కరోజులో కరోనా కేసులు 119, మృతులు జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,46,85,037

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 119 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,037 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,360 మంది కోలుకోగా 1916 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,761కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,398కి చేరగా, 79,88,870 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,30,375కి చేరింది. అందులో 67,57,546మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,73,427 చేరింది. అందులో 40,32,930మంది కోలుకున్నారు. 40,310 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,772కి చేరింది. అందులో 35,56,679 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ప్రత్యక్షమైన జాక్‌మా!



**చైనా, ఫిబ్రవరి 20:** చైనాకు చెందిన టాప్ బిలియనీర్, అలీబాబా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు జాక్‌మా ఆస్ట్రేలియాలో ప్రత్యక్షమయ్యారు. కొన్ని నెలల క్రితం చైనా నుంచి అదృశ్యమైన ఆయన మెల్‌బోర్న్‌లోని ఒక హోటల్‌లో కనిపించాడని, కొన్ని రోజుల పాటు ఆదేశంలోనే జాక్‌మా గడిపినట్లు చైనాకు చెందిన ఒక మీడియా సంస్థ పేర్కొంది. అయితే దీన్ని బ్లూమ్‌బర్గ్ ధ్రువీకరించడం లేదు. ఆస్ట్రేలియాలో జాక్‌మా జాడపై స్పష్టత లేకనప్పనటికీ, ఆయనకు ఆస్ట్రేలియాతో విడదీయరాని సంబంధం ఉంది. అక్కడి మోర్లీ కుటుంబానికి మా సన్నిహితంగా ఉండేవారు. 1980ప్రాంతంలో న్యూసౌత్ వేల్స్‌లోని న్యూకాజిల్‌ను సందర్శించడానికి ఆయన టీనేజ్‌లో ఉన్నప్పుడు వచ్చారు. ఈ సమయంలో మెంటర్‌గా ఉంటూ జాక్‌మా భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మోర్లీ కృషిచేశారు. అందుకే 2017లో దివంగత కెన్ మోర్లీ పేరు మీద 20 మిలియన్ డాలర్లతో యూనివర్శిటీ స్కాలర్‌షిప్ ఫండ్‌ను జాక్‌మా ఏర్పాటు చేశారు. జాక్‌మా థాయ్‌లాండ్ వెళ్లే ముందు జపాన్‌లోని టోక్యోతో పాటు ఇతర ప్రాంతాల్లో గడిపారు. ముయే థాయ్‌బాక్సింగ్ మ్యాచ్‌లోనూ మా' పాల్గొన్నట్లు కథనాలు వెలువడ్డాయి.

# ర్యాగింగ్ భూతానికి విద్యార్థి బలి

● మా బిడ్డ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి ● విద్యార్థి తల్లిదండ్రుల ఆర్తనాదాలతో దద్దరిల్లిన ఏరియా వైద్యశాల ● భారీగా పోలీస్ బలగాల మోహరింపు

**నెల్లూరు (కావలి రూరల్,) ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ర్యాగింగ్ భూతానికి మరో విద్యార్థి బలైన సంఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ నెల 18వ తేదిన కావలి రైల్వే స్టేషన్ సమీపాన రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. కాగా ఈ మృతదేహం బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తేలపూల ప్రదీప్(20)గా గుర్తించారు. ఈ విద్యార్థి స్వగ్రామం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం శంకరనగరం. విద్యార్థి ప్రదీప్ మృతదేహానికి సోమవారం కావలి ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రదీప్ తల్లిదండ్రులు కుమారి, పెంచలయ్య, బంధువులు భారీ స్థాయిలో కావలి ఏరియా వైద్యశాలకు తరలివచ్చారు. ప్రదీప్ మృతదేహం చూసి బోరున విలపించారు. ఈ సందర్భంగా ప్రదీప్ తల్లిదండ్రులు కుమారి, పెంచలయ్యలు మాట్లాడారు. మా కుమారుడు ప్రదీప్ ఆర్ఆస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడన్నారు. కళాశాల హాస్టల్‌లో వుంటున్న సమయంలో విద్యార్థులు లక్ష్మణ్,ఓబుల్‌రెడ్డిలు ర్యాగింగ్ చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించేవారని తమ కుమారుడు చెప్పేవాడన్నారు. దీంతో తమ కుమారుడు ఇబ్బందులకు గురవడంతో హాస్టల్ మానిపించి కావలిలో వుంటున్న మా చెల్లెలు దగ్గరకు పంపామన్నారు.అక్కడే వుండి పరీక్షలు రాయమని చెప్పడం కూడా జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో హాస్టల్ విద్యార్థుల నుండి ఫోన్ రావడంతో ప్రదీప్ వెళ్లాడన్నారు. అప్పటి నుండి ప్రదీప్ ఫోన్ చేయలేదన్నారు. ఆ తర్వాత మీ కుమారుడు చనిపోయాడని సమాచారం అందిందన్నారు. తమ కుమారుడు చనిపోవడానికి కారణం ర్యాగింగే కారణమని ఆరోపించారు. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులు లక్ష్మణ్, ఓబుల్‌రెడ్డిలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం




ప్రదీప్(ఫైల్),విద్యార్థి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న డిఎస్పీ, కళాశాల ప్రిన్సిపాల్

కుమారుడి ప్రదీప్ మృతదేహాన్ని తీసుకొని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు బయలుదేరారు. అక్కడే వున్న కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి, కావలి రూరల్, ఉదయగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు,రైల్వే పోలీసులు వారిని కట్టడి చేశారు. ఇంత జరిగినా కళాశాల వారు కనీసం విచారించలేదని వాపోయారు. కళాశాల వద్దే తేల్చుకుందామని బయలుదేరితే పోలీసులు అడ్డకోవడమేమటని మండిపడ్డారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కళాశాల కాబట్టే మమ్మల్ని వెళ్ళనీయకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని పోలీసులను ప్రశ్నించారు. కావలి డిఎస్పీ వెంకట రమణకల్పించుకొనికళాశాల ప్రిన్సిపాల్‌ని పిలిపిస్తున్నామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వైద్యశాలకు వచ్చారు. డిఎస్పీ, కళాశాల ప్రిన్సిపాల్ వారితో చర్చించారు. దీంతో వారు శాంతించారు.

**మా కళాశాలలో ర్యాగింగ్ లేదు:** ప్రిన్సిపాల్ తమ కళాశాలలో ర్యాగింగ్ లేదని ఆర్ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వీర నారాయణరెడ్డి తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న ప్రదీప్ మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలిపారు. ప్రతి విద్యార్థుడ్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే బయటకు పంపుతామని తెలిపారు. సిసి కెమెరాలు పనిచేస్తున్నాయన్నారు. అయితే మృతుడి తల్లిదండ్రులు అనుమానిస్తున్న విద్యార్థుల్ని విచారిస్తామన్నారు. ర్యాగింగ్ చేసినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**విచారించి న్యాయం చేస్తాం : కావలి డిఎస్పీ**

విద్యార్థి ప్రదీప్ మృతి కేసు రైల్వే పోలీసుల పరిధిలో వుందని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. ఆ కేసు మా పరిధిలోకి బదిలీ అయితే విచారణ చేపడతామని తెలిపారు. ప్రదీప్‌కు పరిచయం వున్న వారిని విచారిస్తామన్నారు. విచారణలో తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేశారు.



## శ్రీవారి సేవలో నీతిఆయోగ్ సభ్యుడు రమేష్‌చందు

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ నీతిఆయోగ్‌సభ్యుడు రమేష్‌చందు సోమవారం ఉదయం కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఉదయం విఐపిబ్రేక్ దర్శన సమయంలోఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టునుదర్శించుకుని స్వామివారితీర్థప్రసాదాలు అందుకున్నారు.

## కాలుష్యంపై అధ్యయన కమిటీ ఏర్పాటు చేయాలి



కాలుష్యాన్ని సృష్టిస్తున్న కర్మాగారాలపై చర్యలు తీసుకోవాలని స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సామాజిక కార్యకర్త శ్రీనివాసులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రోజు రోజుకు పెరిగిపోతున్న వాయు, జల కాలుష్యం కారణంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతం విపత్తు భూభాగంగా మారిపోయే పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని, భయాందోళనలు కలిగిస్తూ ఉపద్రవంగా మారుతున్న కాలుష్యంపై అధ్యయన కమిటీ ఏర్పాటుచెయ్యాలని ప్రజలు గళం విప్పుతున్నారు. మండల కేంద్రమైన చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసులు ఈమేరకు కాలుష్య సమస్యపై ఎంపిడిఓ టి జయచంద్ర గాంధీ, రెవిన్యూ అధికారి నాగరాజుకు ఫిర్యాదు అందజేశారు. సిమెంట్, రసాయన కర్మాగారాల కారణంగా వాయు కాలుష్యంతోపాటు భూగర్భ జలాలు విషపూరితంగా మారుతున్నాయని, ఇప్పటికే ఆటోనగర్ ప్రాంతంలో బోరు పంపుల నుండి కెమికల్ నీరు వస్తుండటంతో సమీప నివాసిత ప్రాంతవాసులు బోరు పంపులను ఉపయోగించటంలేదని పేర్కొన్నారు. ప్రజలకు, పశు పక్షాదులకు హాని కలిగిస్తూ ఆరోగ్యం, ఆయుష్షు కబళిస్తున్న ఫ్యాక్టరీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఫ్యాక్టరీలపై అధికారులు తక్షణంచర్యలు తీసుకోవాలని కోరారు.జగ్గయ్యపేట ప్రాంతంలో నెలకున్న కాలుష్యంపై ప్రభుత్వం ఒక ప్రత్యేక అధ్యయన, సర్వే కమిటీనిఏర్పాటుచేయాలని జరుగుతున్న నష్టాల గురించి ప్రజలకు బహిర్గతం చెయ్యాలని కోరారు.

## బాలల రక్షణ చట్టాలపై రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

**గుంటూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** బాలల రక్షణకై చట్టబద్ధంగా ఏర్పాటుచేసిన వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులకు రెండు రోజుల బాలల రక్షణకై ఉద్దేశించబడిన చట్టాలు, విధి విధానాలు, నిర్దేశకాలు అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, సందేహాలు, సమన్వయల లోపాలు,



సోమవారం గుంటూరులో శిక్షణా కార్యక్రమాన్నిప్రారంభించిన రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర

రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రామన్ని మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖసంచాలకులు, గుంటూరు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు.. స్థానిక నగరంపాలెంలోని రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో బాలల రక్షణకై పనిచేస్తున్న జిల్లా స్థాయి అధికారులు, జిల్లాస్త్రీ, బాలల సంక్షేమం, సాధికారత అధికారిణిలు, జిల్లా బాలల పరిరక్షణా విభాగం అధికారులు, బాలల సంక్షేమ సమితిలు, బాలల న్యాయమండలి సభ్యులు, ప్రత్యక్ష దత్తత సంస్థల నిర్వాహకులు, వన్‌స్టాప్‌కేంద్రాల నిర్వాహకులు తదితరులుపాల్గొన్నారు. ఈసందర్భంగా వివిధస్థాయి అధికారులు, సిబ్బంది పాత్ర, బాలల న్యా చట్టం, మిషన వాత్సల్య పథకం, పరిహార పథకం, బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, చట్టంతో విబేధింపబడిన బాలల పునరావాసం, బాలల్లోమత్తు పదార్థాల వాడకం నివారణ చర్యలు, అక్రమ రవాణా నిరోధక చర్యలువంటి అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.. ఈ శిక్షణా కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖకుచెందిన జిల్లా అధికారులు, ఆ శాఖకు చెందిన వివిధ కమిటీల చైర్‌పర్సన్లు, సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకత కోసమే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

### ఎపిఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పారదక్శకత కోసమే ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఏపిఇఆర్‌సి) చైర్మన్ జస్టిస్ సివి.నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు.సోమవారం ప్రభుత్వం వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు.స్మార్ట్ మీటర్లకయ్యే ఖర్చు సైతం రైతులపైన భారం పడకుండా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.అలాగే 30 సంవత్సరాల పాటు రైతులకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేసేందుకు 'సెకీ' ద్వారా ఒప్పందం కుదుర్చుకోవడం




సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి.నాగార్జునరెడ్డి

స్థానిక ఏపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార అంశంపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా జస్టిస్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై రైతులకు ఎలాంటి అపోహలు వద్దన్నారు. ముఖ్యంగా రైతుల నుండి ఎటువంటి విద్యుత్ ఛార్జీలను జరిగిందన్నారు.తాజాగా విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడంతో, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 75 కేంద్రాల నుండి వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ అమూల్యమైన సలహాలు,సూచనలు తెలియచేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఏపిఇఆర్‌సి సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి.రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు బహూకరణ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర నూతన వస్త్రాలను బహూకరించారు. చైర్మన్ రాఘవేంద్ర తన సోదరుని వివాహం పురస్కరించుకుని ఈసేవా కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్ ఉదయభాను చేతుల మీదుగా ప్రారంభించారు.

**జగ్గయ్యపేటలో మహిళలకు రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలు:** జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు కబడ్డీ పోటీలను ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వవిప్ ఉదయభాను వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు క్రీడలను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈటోర్నమెంట్స్‌ను ఈనెల 27వ తేదీన రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత ప్రారంభిస్తారన్నారు. పోటీలు సాయంత్రం గం.5ల నుండి రాత్రి గం.9ల వరకు ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరుగుతాయని, మార్చి 1వ తేదీన ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన శాఖ మంత్రి ఆర్‌కె రోజా విచ్చేస్తారని తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా తన దివంగత సోదరుడు సామినేని వెంకట మల్లిఖార్జునప్రసాదు (ఎస్‌విఎం ప్రసాదు) మెమోరియల్ టోర్నమెంట్స్ పేరుతో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 13 మహిళా కబడ్డీజట్లు ఆహ్వానంపై ఈపోటీల్లో పాల్గొంటున్నాయని, క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలను కల్పించామని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.1లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహు మతిగా రూ.50వేలు, చతుర్థబహుమతిగా రూ.25 వేలు వంతున బహూకరించనున్నట్లు తెలిపారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కోచ్ గంటా వెంకటేశ్వర్లు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు బహూకరిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

## కన్నుల పండువగా రథోత్సవం

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా త్రిపురాంతకేశ్వరుని సహిత పార్వతీదేవిలా రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. సోమవారం సాయంత్రం 4గంటల సమయంలో కుమారగిరిపై నుండి త్రిపురాంతకేశ్వరుని పార్వతి దేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ముందుగా ఘంటసాల వద్ద బలిహారణ తదితర పూజా కార్యక్రమంలో వేద పండితులు పూరి చేసి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో రథాన్ని



ముందుకు నడిపించారు. అడుగడుగున భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ శంభో శంకర అంటూ రథాన్ని భక్తజనం పోటీలు పడి ముందుకు లాగారు. రథంపై ఉన్న పూజారులు భక్తులు స్వామివార్లకు పూజలు చేస్తూ ప్రధాన వీధుల్లో ముందుకు సాగించారు. రథం వెంట భక్తజనం కోలాహలంగా పాల్గొన్నారు. కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు విశ్వాసంతో రథాన్ని లాగేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. మూడు రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు రథోత్సవంతో ముగిసింది.

## ఐఫోన్ ఆర్డర్ చేసి డబ్బుల్లేక డెలివరీ బాయ్ హత్య



**బెంగళూరు, ఫిబ్రవరి20:** కర్ణాటకలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఐఫోన్ కోసం ఓ వ్యక్తి డెలివరీ ఏజెంట్ ప్రాణాలు తీశాడు. ఆ తర్వాత మృతదేహాన్ని నాలుగురోజులు బాత్‌రూమ్‌లో దాచిపెట్టాడు. ఫిబ్రవరి 7వ తేదీన చోటుచేసుకున్న ఈ ఘోర ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం కర్ణాటకలోని హసన్ జిల్లాకు చెందిన హేమంత్ దత్త అనే వ్యక్తి తన వద్ద డబ్బు లేకపోయినా ఆన్‌లైన్‌లో రూ.46వేలకు సెకండ్ హ్యాండ్ ఐఫోన్ బుక్ చేసుకున్నాడు. ఫిబ్రవరి 7న డెలివరీ బాయ్ ఫోన్‌ను హేమంత్ ఇంటికి డెలివరి చేశాడు. అయితే డబ్బులు ఇవ్వకముందే సెల్‌ఫోన్ డబ్బాను తెరిచి చూపించాలని కోరాడు. డబ్బులు ఇస్తేనే ఫోన్ డెలివరీ చేస్తానని బాయ్ తేల్చి చెప్పాడు. దీంతో తనవద్ద డబ్బులు లేవని కాసేపు ఇంట్లో కూర్చుంటే తీసుకొస్తానని డెలివరీ ఏజెంట్‌ను నమ్మిం చాడు. ఆ మాటలు నమ్మి ఇంట్లోకి వచ్చిన డెలివరీ బాయ్‌ను హేమంత్ కత్తితో పలుమార్లు విచక్షణా రహితంగా పొడిచాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడు అక్కడిక్కడే మృతిచెందాడు. ఆ తర్వాతహత్యను దాచేందుకు హేమంత్ ప్రయత్నించాడు. నాలుగు రోజులు శవాన్ని ఇంట్లోనే బాత్‌రూం లో దాచిపెట్టాడు. మృతదేహం వాసన రావడంతో గోనెసంచిలో దాచి, బైక్‌పై సమీపంలోని రైల్వే ట్రాక్ వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ పెట్రోల్ పోసి మృతదేహానికి నిప్పంటించాడు. అయితే నాలుగు రోజులుగా డెలివరీ బాయ్ కనిపించకపోవడంతో అతడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా హత్య ఘటన వెలుగులోకి వచ్చింది. కాల్‌డేటా, సిసిటివి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిందితుడు హేమంత్ దత్తను అరెస్టు చేశారు. డెలివరీ బాయ్ మృతదేహాన్ని తీసుకుని నిందితులు బైక్‌పై వెళుతున్న దృశ్యాలు సిసిటివిలో కనిపించినట్లు పోలీసులు తెలిపారు.

## నీతి ఆయోగ్ నూతన సిఇఒగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బివిఆర్ సుబ్రహ్మణ్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** నీతి ఆయోగ్ సిఇఒగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బివిఆర్ సుబ్రహ్మణ్యంను కేంద్రం నియమించింది. క్యాబినెట్ కమిటీ ఆన్ అపాయింట్‌మెంట్స్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. వాణిజ్యశాఖ మాజీ కార్యదర్శియైన సుబ్రహ్మణ్యం నీతిఆయోగ్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించిననాటినుంచి రెండేళ్లపాటు ఆ పదవిలో ఉండనున్నారు. ప్రస్తుతం సిఇఒగా ఉన్న పరమేశ్వరన్ అయ్యర్ ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వెళ్తున్నారు. వాషింగ్టన్‌లోని ప్రపంచ బ్యాంక్ కేంద్ర కార్యాలయంలో మూడేళ్ల పాటు పరమేశ్వరన్ ఆపదవిలో పనిచేయనున్నారు.దాంతో,నీతి ఆయోగ్ సిఇఒ పదవికి సుబ్రహ్మణ్యంను ఎంపిక చేశారు.



## ఎన్‌టిఆర్‌జిల్లా హెచ్‌ఆర్‌పిసిపి అధ్యక్షురాలిగా రాధ ఎన్నిక



హెచ్‌ఆర్‌పిసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన రాధకు నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్ పోలంపల్లి రాధ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ (హెచ్‌ఆర్‌పిసిసిపి) ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగ్గయ్యపేట బిసి సామాజిక భవనం సమీపంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్‌ఆర్‌పిసిపి వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ జికె బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాధ మాట్లాడుతూ తనకు పదవి కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో న్యాయం కోరి వచ్చిన వారికి తన వంతు సహాయం అందిస్తానని, ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఇస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు రాధను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు అంగడాల పూర్ణచంద్రరావు, పెంటి శ్రీనివాసరావు, దేవర కొండ శ్రీనివాస్, వెంకట్, శ్రీనివాసగౌడ్, మున్వొర, అనపర్తి పద్మ, వి నాగమ్మ, వి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ స్థాయి క్రీడాకారిణి మల్లికకు వితరణ:** పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో జాతీయస్థాయిలో పతకాలు సాధించి జమ్ము, కాశ్మీర్‌కు వెళ్తున్న జగ్గయ్యపేట క్రీడాకారిణి పోతన ప్రవల్లికను అభినందిస్తూ శ్రీకృష్ణదేవరాయసేవాసమితి నాయకులు రూ.20 వేల నగదు బహూకరించారు. ఎన్‌కెడి ఆర్ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో కాపు సేవా సమితి అధ్యక్షులు యలమంచి నాగ రాజేంద్రప్రసాదు, ప్రధాన కార్యదర్శి ముత్యాల శేషగిరి రావు (శేషు), నాయకులు కామిశెట్టి అమర్‌నాథ్, జివి మహేష్, పి సత్యశ్రీనివాస రావు, సలాది సూర్యనారాయణ, వట్టెం మనోహర్, చిట్టిపోతుల సత్యనారాయణ, గంధం శేషగిరిరావు, సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## బిసిల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సిఎం జగన్

### ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** వైసీపీ ఎమ్మెల్సీ అభ్యరు ్థల జాబితాలో బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహనరెడ్డి బీసిల ఆత్మగౌరవాన్ని మరోమారు నిలబెట్టారని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాపై చిరంజీవి స్పందిస్తూ దేశచరిత్రలో ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా 18పదవులకు గాను 11స్థానాలను బీసీలకు, 2స్థానాలను ఎస్సీలకు,ఒక స్థానాన్ని ఎస్టీలకు కేటాయించి వెనుకబడిన వర్గాల సంక్షేమంపై తనకు ఉన్న చిత్తశుద్ధి మరోమారు నిరూపిం చుకున్నారని చెప్పారు. అందులో చేనేత వర్గాలకు కూడా సముచిత స్థానం కల్పించడం గొప్ప విషయమన్నారు.ఇది దేశంలోనే సరికొత్త చరిత్రకు నాందిఅన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత బలహీనవర్గాలను అందలం ఎక్కించి బీసీలు తలెత్తుకుని తిరిగేలా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనో ్మహనరెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు.ఇప్పటికే అత్యధిక మంది బీసీలను ఎమ్మెల్యేలుగా ,ఎంపిలుగా,మంత్రులుగా కార్పొరేషన్ చైర్మన్లుగా చేసిన ఘనత సీఎం జగనో ్మహనరెడ్డి కే దక్కుతుందన్నారు.బీసీల పార్టీ అని చెప్పుకునే కొన్ని రాజకీయపార్టీలు బిసి,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటూ ఆయా వర్గాలను దారుణంగా మోసం చేస్తున్నాయని విమర్శించారు.ఎమ్మెల్సీ పదవుల్లో బిసి,ఎస్సీ,ఎస్టీలకు సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్మోహనరెడ్డికి ఆప్కో చైర్మన్ చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధికి అచ్చంపేటను చిరునామా చేస్తున్నాం

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**అచ్చంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మూడు దశాబ్దాలుగా అభివృద్ధిలో ఒక్క అడుగు వేయని అచ్చంపేటను మూడేళ్ళలో అభివృద్ధికి చిరునామాగా మార్చామని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అచ్చంపేటలోని 1వ సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి మూడున్నరేళ్ళ కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అచ్చంపేటలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సంక్షేమ సాయం వివరాలతో కూడిన కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గత 30 ఏళ్ళలో ఇక్కడ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధి తాను మూడున్నరేళ్ళలో చేశానన్నారు. అచ్చంపేటలో రూ.1.5 కోట్లతో సకల సౌకర్యాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించామన్నారు. కేజీబీవీ, జిల్లా పరిషత్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూళ్ళ అభివృద్ధికి రూ.5.30 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. నాడు - నేడు ద్వారా రూ.2.90 కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. ఇవి కాక రెండు సచివాలయ భవనాలు, కమ్యూనిటీ హాల్, వెల్‌నెస్ సెంటర్లు నిర్మిస్తున్నామని చెప్పారు. అచ్చంపేట మండలంలో సత్తెమ్మతల్లి ఆలయ అభివృద్ధికి అటవీశాఖ అనుమతులు తెచ్చి పులు జరిపిస్తున్నామన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా కష్ణానదిపై రూ.60 కోట్లతో బ్రిడ్జిని నిర్మించబోతున్నామన్నారు. ఇప్పటికే అనుమతులు కూడా వచ్చాయని త్వరలోనే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన చేస్తామన్నారు. గత పాలకులు మాటలతో మాయ చేస్తే తాను మాత్రం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలను, తాను ఆచరణలో పెడుతున్నానని చెప్పారు. అర్హులకు సంక్షేమ సాయం అందించడంతో పాటు అభివృద్ధి ఫలాలు అందరికీ అందించాలన్నదే తన లక్ష్యమన్నారు.



**రేపు అచ్చంపేటలో మూడో రోజు గడపగడపకు మన ప్రభుత్వం...**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రేపు అచ్చంపేట 1వ సచివాలయ పరిధిలో మూడో రోజు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించనున్నారు. రేపు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఎమ్మెల్యే శంకరరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సంబంధిత అధికారులు, వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

# ఇన్స్యూరెన్స్‌ను అందజేసిన సంగం డైరీ అధికారులు

**అచ్చంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** పెదపాలెం సంగం డెయిరీలో సోమవారం పాల ఉత్పత్తిదారుడు పాటిబండ్ల శివరామయ్య సహజ మరణం పొందారు. బాధిత కుంబానికి రూ.60 వేలను సంస్థ తరపున అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ తరపున ఇన్స్యూరెన్స్ ఉందన్నారు. సహజ మరణం పొందడంతో శివరామయ్య కుటుంబసభ్యులైన నారాయణకి ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రెంటపాళ్ళ మేనేజర్ టి.గోపి, అధ్యక్షులు పి.వెంకటనారాయణ, కార్యదర్శి చిరుమామిళ్ళ నరసింహారావు, సూపర్‌వైజర్ నరేంద్ర, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



# లారీని ఢీ కొన్న ద్విచక్ర వాహనం ...ఒకరు మృతి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** లారీని ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన మల్లెల గణేష్ (17) సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో పేరేచర్ల నుండి పిడుగురాళ్ల వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ క్రమంలో సత్తెనపల్లి - నరసరావుపేట చెక్‌పోస్ట్ వద్దకు చేరుకుంటున్న క్రమంలో ముందు వెళ్తున్న లారీని ద్విచక్ర వాహనం అతి వేగంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో గణేష్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కోడెల అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు అన్నదానం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** నిరుపేదలు ఎక్కడైతే ఉంటారో అక్కడికి మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ తెలిపారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యువనేత డాక్టర్ కోడెల శివరామ్ నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ సోమవారం సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ ఎదురు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ ఆశయసాధన కోసం నారా చంద్రబాబునాయుడు సంకల్పం కోసం నిరుపేదలు నివసిస్తున్న చోట వారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలో వారి దగ్గరకే వచ్చి ఉచిత భోజనాలు ఏర్పాటు చేసిన తమ అభిమాన నేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలు హర్షణీయమని పట్టణ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తారకరత్నకు ఘన నివాళి అర్పించిన టిడిపి నాయకులు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** నందమూరి తారకరత్న అకాల మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు, తెలుగుదేశం పార్టీకి తీరని లోటని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన సంస్మరణ సభలో తారకరత్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా, అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, పట్టణ పార్టీ మాజీ కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి తదితరులు మాట్లాడుతూ జనవరి 27వతేదీన కుప్పంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న గుండెపోటుకు గురి కావడం జరిగిందన్నారు. 23 రోజుల పాటు ఆయన మృత్యువుతో పోరాడి కన్నుమూసినట్లు తెలిపారు.



# శివనామ స్మరణతో ముందుకు సాగిన రథోత్సవం

**అమరావతి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బాల చాముండిక అమరలింగేశ్వర స్వామి వారి రథోత్సవం కనుల పండుగగా సాగింది. ఓం నమశ్శివాయ అనే నినాదంతో



అమరావతి పురవీధుల్లో రథం ముందుకు సాగింది. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కొబ్బరికాయలు కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు, పోలీస్ సిబ్బంది స్వామివారి రథం వెంట ఉండి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# 23 నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** మారుతీనగర్‌లోని శ్రీకంచికామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ సంఘం ఆద్వర్యంలో ఆలయ 36వ వార్షిక బ్రహో మ్మత్సవాలు జీవద్వజప్రతిష్టా మహోత్సవాలు ఈనెల 23నుంచి మార్చి 3వరకు వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు కార్యదర్శి తంగిరాల శ్రీనివాసరావు తెలిపారు.ప్రతిరోజు ప్రత్యేక పూజలు అర్చనలు,అభిషేకాలు,స్వామి వార్ల కళ్యాణం ఉంటుందన్నారు.మార్చి 3న శ్రీసచ్చిదానంద సరస్వతీ స్వామి పర్యవేక్షణలో ద్వజస్థంభ ప్రతిష్ట యాగపూర్ణాహుతి,మహాకుంభాభిషేకం కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# వైసిపి మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం..

**ఎమ్మెల్యే కె.రక్షణనిధి వెల్లడి**

**ఎ కొండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదు జగనన్న చేతల ప్రభుత్వమని ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిది అన్నారు. ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు అధ్యక్షతన సోమవారం సాయంత్రం, జరిగిన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రక్షణనిది చీఫ్ గెస్ట్‌గా పాల్గొని మాట్లాడుతూ సిఎం జగనన్న ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, అన్ని రంగాల్లో సిఎం జగనన్న ప్రభుత్వం అభివృద్దిలో తీసుకెళుతుందని రక్షణనిధి తెలిపారు. ఈ మండలంలో కిడ్నీ దయాలసిస్ రోగుల కోసం కోట్లాది రూపాయలతో తిరువూరులో దయాలసిస్ సెంటర్ యూనిట్ ఏర్పాటు చేశామని, అలాగే రాష్ట్ర వైధ్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, ప్రిన్సిపల్ సెక్రటరీ




కృష్ణబాబు, కలెక్టర్ ఢిల్లీరావులను కిడ్నీ ప్రభావిత తండా గ్రామాలకు రప్పించి వారితో ముఖాముఖి మాట్లాడి వారికోసం ఎ కొండూరులోనే స్థానికంగా 4 పడకలతో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే విజయవాడ - నూజివీడు, తిరువూరు వెళ్లడానికి రోగుల కోసం ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం కిడ్నీ, డయాలసిస్ రోగుల కోసం ఏ మాత్రం పట్టించుకోకుండా విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమని ప్రస్తుతం రూ.10వేలు పింఛను, మట్టి ఖర్చులకు రూ.10వేలు, అలాగే ఆర్వో ప్లాంట్ల ఏర్పాట్లు, తండా గ్రామాల్లో 2వేల కెపాసిటీ గల సింటెక్ ట్యాంకులను ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా కృష్ణాజలాలు సరఫరా చేసి వారికి శుద్దిజలాలు అందించి ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆ నిధులను గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని సర్పంచ్‌లను కోరారు. సహకార సంఘాల అధ్యక్షులు ఆ సొసైటీల పరిధిలోని సన్న, చిన్నకారు రైతులకు రుణాలు అందించి ఆదుకుంటున్నారని, ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. ఏవో టిప్పుసుల్తాన్ మాట్లాడుతూ వచ్చేనెల మార్చి నుండి మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకెవైసి పూర్తి చేసుకోవాలని టిప్పుసుల్తాన్ రైతులను కోరారు. తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తానని, స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ ఎఇ నాగరాజు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ లోవోల్టేజి సమస్య లేకుండా సింగిల్ ఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్‌డబ్లుఎస్ ఎఇ సిహెచ్ లక్ష్మి, మండల పిహెచ్‌సి డాక్టర్ స్వాతి, ఎంఇవో ఎం.రాజశేఖర్, వైస్ ఎంపిపి'లు గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ, జడ్పీటిసి మెంబర్ బి.గనియా, మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్‌కె అమీన్, ఎంపిటిసి మెంబర్లు, సర్పంచ్‌లు, పిఎసిఎస్ చైరపర్సన్‌లు గుర్రాల వెంకటరావు, ఎ వెంకటరెడ్డి, టి.వెంకటేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు అనధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపిడివో సివిఎస్ నాగేశ్వరరావు సభను ముగించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

**ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు**

**బూరుగుగూడెం(చాట్రాయి)ఫిబ్రవరి20,ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన భాద్యత గృహసారధులు, నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. మండలంలోని బూరుగుగూడెం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను 98శాతం నెరవేర్చారని ఈ విషయం ప్రజల్లోకి వెళ్లాలని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా అందించాల్సిన భాద్యత తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని మరోసారి చూడాలని ఇందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.ప్రస్తుతం గృహనిర్మాణం ముమ్మరంగా జరుగుతోందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు అయిందా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకొని మంజూరు చేయించాలని అవసరం గృహసారధులపై ఉందని చెప్పారు.ప్రతి ఇంటికీ పథకాలు అందించామని దీనికి పార్టీలతో సంబంధం లేదనే విషయాన్ని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పాలని కోరారు.గృహసారధులు, వాలీంటర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షుణ ంగా చెపా ్పల్సిన అవసరం ఉందని చెప్పారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి హామీలు అమలు తెలియచెప్పాల్సిన భాద్యత ఉందని చెప్పారు. డ్వాక్రా మహిళలకు అందిన పథకాలను గురించి వివరించి పార్టీ కార్యక్రమాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. గడగడపు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం కావాలని ఏ గ్రామంలో జరిగినా మండలంలో అందరూ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఎం.పి.పి. లంకా నిర్మల, మాజీ ఎం.పి.పి. దేశిరెడ్డి హైమావతి, దామెర ప్రసాద్ బాబు, కారంగుల శ్రీనివాసరావు,పామర్తి నాగేశ్వరరావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, మిద్దె బాలకృష్ణ,మిద్దె శివాజీ, పుచ్చకాయల సుబ్బారెడ్డి, పర్సా చెన్నారావు పాల్గొన్నారు.

# ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

**గుంటూరు నగరపాలకసంస్థ, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :**

నగరపాలక సంస్థలో కార్మికులకు అండగా ఉంటామని,కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.ఇటీవల మరణించిన ప్రజారోగ్య విభాగ కార్మికురాలి భర్తకు ఎక్స్‌గ్రేషియా చెక్‌ను సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో కమిషనర్ అందించారు.ఈ సందర భ ంగా కమీషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు నగరపాలక సంస్థ అండగా ఉంటుందన్నారు.ప్రజారోగ్య విభాగంలో అవుట్ సోర్సి ంగ్ విధానంలో విధులు నిర్వహించే బత్తుల సుగుణ ఇటీవల మరణించారని,తన భర్త రవిచంద్రకు ఎక్స్‌గ్రేషియా రూ.2లక్షల చెక్‌ను అందించామని తెలిపారు.అలాగే నగరపాలక సంస్థ నుండి అందాల్సిన పరిహారాలు,పి.ఎఫ్ కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగ సూపరింటెండెంట్లను ఆదేశించామని తెలిపారు.

# హిందూ ఫార్మసీ కళాశాల్లో అంతర్ కళాశాలల ఆటల పోటీలు

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో అంతర్ కళాశాల స్పర్థ 4వ హెచ్‌కాప్ స్పోర్ట్ ్స మీట్-2023 ఫిబ్రవరి 25,25తేదీల్లో జరగనున్న ట్లు కళాశాల చైర మ్మన్ జూపూడి రంగరాజు,సెక్రటరీ డాక్టర్ ఎస్.మధు సూదనరావు తెలియజేశారు. పోటీలకు గుంటూరు, కృష్ణా,ప్రకాశం మరియు బాపట్ల జిల్లాల్లోని వివిధ ఫార్మసీ కళాశాలల విద్యార్థులు 500మంది పాల్గొననున్నట్లు,24న జరిగే ప్రారంభోత్సవానికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు.కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్సన్ ముఖ్య అతిధిగా ప్రారంభానికి విచ్చేయుచున్నారు.25న ముగింపు కార్యక్రమానికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ముఖ్యఅతిధిగా విచ్చేయుచున్నారు.కబడ్డీ,వాలీబాల్,త్రోబల్,షాట్‌పుట్ లాంటి ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతితో పాటు,మెడల్స్ మరియు సర్టిఫికేట్స్ ముఖ్యఅతిధి అందజేయనున్నారు.స్పోర్ట్ ్స మీట్‌కు గోడపత్రికను కళాశాల యాజమాన్యం ఆవిష్కరించారు.



# ఎమ్మెల్సీ సీట్ల కేటాయింపులో బిసీలకు 60శాతం కేటాయించడం చారిత్రాత్మకం

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** పాలన వ్యవస్థలో కీలకమైన చట్టసభల్లో దేశంలోనే తొలిసారిగా 60శాతం ఎమ్మెల్సీ సీట్లు బీసీలకు కేటాయించడం చారిత్రాత్మకమైన రాజకీయ విధాన నిర్ణయం అని ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.ఓబిసి సంఘ కార్యాలయంలో వరప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ బిసి,ఎసీ ్స,ఎస్టీ,మైనార్టీకు శాసనమండలి సీట్ల కేటాయింపులో 70శాతం అవకాశం కల్పించడం సాహసోపేతమైన రాజకీయ నిర్ణయమని గతంలోనూ రాజ్యసభలో సైతం బీసీలకు 50శాతం సీట్లు కేటాయించడం సామాజిక న్యాయస్ఫూర్తిని ప్రతిభింబిసు ్తందని దీనికి సీఎం జగన్మోహనరెడ్డి కి జాతీయ ఓబిసి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.నేటివరకు చట్టసభలో అడుగుపెట్టినటువంటి ఎంబిసీ,వడ్డెర సామాజిక వర్గానికి చెందిన చంద్రగిరి ఏసురత్నంకు ఎమ్మెల్సీ కేటాయించడం హర్షణీయమని వరప్రసాద్ పేర్కొన్నారు.ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యేటువంటి బీసీ వర్గానికి చెందినటువంటి ప్రజాప్రతినిధులు బిసి వర్గాల యొక్క సమస్యల పరిష్కారానికి బీసీల ఆకాంక్షలు,హక్కుల కోసం శాసనమండలిలో వైసీపీ విధాన నిర్ణయాలకు అభిప్రాయాలకు తగిన రీతిలో శక్తివంచన లేకుండా రాష్ట్రంలోని 51.4శాతం బీసీల సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని నూతనంగా ఎంపికైన బిసి అభ్యర్థులకు శాసనమండలి ఎమ్మెల్సీ అభ్యర్థులందరికీ ఓబిసి సంక్షేమ సంఘం తరపున అభినందనలు తెలియజేస్తున ్నట్లు వరప్రసాద్ తెలిపారు.



# నరాలు కండరాల సంబంధిత వ్యాధులపై అవగాహన కలిగిఉండాలి

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :**

జీవితాన్ని నరకప్రాయంగా మార్చివేసే కండరాలు,నరాల సంబంధిత వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని బిపి,మధుమేహం అదుపులో లేకుంటే మాత్రం ఆవా ్యధులు విస్తరిస్తాయని ఆరోగ్యసభలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ పవన్‌కుమార్ అన్నారు. అవగాహనలో జరిగిన ఆరోగ్యసభకు సంస్థ సీనియర్ సభ్యులు కె.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ బ్రెయిన్ కి రక ్తప్రసరణ సరిగా లేకపోతే బ్రెయిన్ స్ట్రోక్ సమస్య ఉత్పన్నం అవుతుందని మూతివంకర పోవడం,చేతులు మరియు కాళ్ళు చచ్చుబడి పోవడం ఉన్నట్లుండి మాట నంగిగా రావడం స్ట్రోక్ లక్షణాలన్నారు.ఆహారనియంత్రణలోనే మంచి ఆరోగ్యం సాధ్యమని మన ఇష్టానుసారం ఆహారం తీసుకుంటే ఆ ఆహారం కొలెస్ట్రాల్ గా మారి రక్తనాళాల్లో పేరుకుపోయి రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు.ఆరోగ్యసభ అనంతరం బెస్ట్ న్యూరాలజిస్ట్ పురస్కారం పొందిన డాక్టర్ పవనకుమార్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.




# అవగాహన...లో బుర్రకథా పితామహుడు నాజర్ జయంతి సభ

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** ప్రాచీన జానపద కళారూపమైన బుర్రకథకు కొత్తజీవం పోసి,మెరుగులుదిద్ది,ప్రతే ్యక ఆహార్యాంతో తగిన హవాబావాలతో ఎన్నో ప్రదర్శనలిచ్చిన నాజర్ బుర్రకథా పితామహుడిగా చిరస్మరణీయుడని అవగాహన సంస్థ నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు, రచయితలు నివా ళులర్పించారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జాతీయ కార్యదర్శి గని మాట్లాడుతూ బుర్రకథా ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించిన బుర్రకథా పితామహుడు నాజర్ నటుడు,ప్రజారచయిత,గాయకుడని,ఆయన కళాసేవకు గుర్తింపు 1985లో భారతప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి సత్కరించిందన్నారు.నాటక రచయిత కావూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈగండ పెండేరాలు,ఊరేగింపులు, సన్మానాలు,పద్మశ్రీలు అన్నీ కలిపి నాకు జనం వేసే ఒక్క ఈలతో సాటికాదని తనకళను ప్రజాప్రయోజనానికే అంకితం చేసిన ప్రజాకళాకారుడు నాజర్ అన్నారు.కార్యక్రమంలో రచయిత బండికల్లు జమదగ్ని,మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి,సాహితీవేత్త ప్రసాదరావు,తదితరులు నివాళులర్పించారు.



# 22,23తేదీల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం

**గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్స్ పనుల కోసం ఈనెల 22,23తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.నగరంలోని లక్ష్మీపురం,స్థంభాలగరువు,గుజ్జనగుండ్ల,ఏటి అగ్రహారం,మార్కెట్‌యార్డు,హౌసింగ్‌బోర్డు కాలనీ,కోర్టు కాంపౌండ్,కెవిపికాలనీ,వికాస్ నగర్,శ్యామలానగర్,హనుమయ్యనగర్,నెహ్రునగర్, రాజీవ్ గాంధీనగర్,బొంగరాల బీడు,వసంతరాయపురం,శారదాకాలనీ రిజర్వాయర్ల ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం నుండి గురువారం సాయంత్రం వరకు పూర్తిగా తాగునీటి సరఫరా నిలిపివేయబడుతుందని,శుక్రవారం 24వ తేది ఉదయం నుండి తాగునీటి సరఫరా యధావిధిగా జరుగుతుందని,నగర ప్రజలు సదరు అంశాన్ని గమనించి తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సహకరించాలని కోరారు.

# సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకలు రజ్జబ్ పర్వదినాలు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

"ఇస్లాం హిజరీ" క్యాలెండర్ ప్రకారం రజ్జబ్ నెలలో జరిగే (ఖీర్-పూరీ) నియాజ్ షరీఫ్‌ను గొల్లపూడి గ్రామంలోని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఖీర్-పూరీ ప్రసాదం, అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైలవరం మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమామహేశ్వరరావు, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఫిరోజ్, ఖలీల్, సల్మాన్ గొల్లపూడి మస్జిద్ గురువు యజ్దాని, గుఫ్రాన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. ఉమా మాట్లాడుతూ సంస్కృతుల, సాంప్రదాయాలకు రజ్జబ్ పండుగ ప్రతీక అని, ప్రతి ఒక్కరు హిందూ, ముస్లీం, క్రైస్తవ, జైన్, సిక్కు సోదరులు అన్నదమ్ముల్లా మెలుగుతూ సెక్యులర్ భావజాలం కలిగి ఉండటం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తియేనని ఉమా అన్నారు. మానవసేవే - మాధవ సేవగా ఫైజాన్ సోదరులు పనిచేయడం కులమతాలకతీతంగా ఈ నియాజ్ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించడం చాలా గొప్ప విషయమని ఉమా పేర్కొన్నారు.






# ఐపిఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులు!

## ఉత్తమ కెప్టెన్ రోహిత్‌శర్మ

## ఉత్తమ బ్యాటర్ కింగ్‌కోహ్లీ

**న్యూఢిల్లీ:** తొలి ఐపిఎల్ వేలం 2008 ఫిబ్రవరి 20న జరిగి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్టార్‌స్పోర్ట్స్ ఇఎస్‌పిఎస్ క్రిక్ ఇన్ఫో భాగస్వామ్యంలో ఐపిఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులను ప్రకటించింది. మొత్తం ఆరువిభాగాల్లో విజేతలను ప్రకటించిన స్టార్‌స్పోర్ట్స్ క్రిక్ ఇన్ఫో ఐపిఎల్‌చరిత్రలో ఉత్తమ కెప్టెన్‌గా ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌వర్మను ప్రకటించింది. 2013:22 మధ్యలో ముంబై ఇండియన్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపినందున ఆతడిని ఈప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికచేసారు. కెప్టెన్‌గా రోహిత్ 143 మ్యాచ్‌ల్లో 79సార్లు ముంబయి ఇండయన్స్‌ను విజేతగా నిలిపాడు. ఈ విభాగంలో గౌతమ్, గంభీర్, ఎంఎస్‌ధోని, లేట్‌షన్త్రవార్న్ నామినేట్ అయినా హిట్‌మ్యాన్‌నే అవార్డు వరించింది. ఉత్తమ బ్యాటర్ కేటగిరీలో ఎబి డివిలియర్స్, క్రిస్‌గేల్, డేవిడ్ వార్నర్, సురేశ్‌రైనా నామినేట్‌కాగా ఎబిడిని అవార్డువరించింది. మిస్టర్ 360 డిగ్రీస్‌ప్లేయర్ 2008:21 మధ్యకాలంలో 184 మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు 40 అర్ధశతకాలు సాయంతో 39.71సగటున 5162 పరుగులుచేసాడు. ఎబిడి 2016 సీజన్‌లో ఆర్సీబి తరపున 168.97 స్ట్రైక్‌రేట్‌తో 687 పరుగులు చేసాడు.

ఉత్తమ బ్యాటింగ్ కేటగిరీలో విరాట్‌కోహ్లీ, క్రిస్‌గేల్, డేవిడ్‌వార్నర్, జోస్‌బట్లర్‌పోటీపడగా కోహ్లీ విజేతగా నిలిచాడు. 2016 సీజన్‌లో ఆర్సీబి తరపున 152.03 స్ట్రైక్‌ర్రేట్‌తో 973 పరుగులుచేసాడు ఉత్తమప్రభావవంతమైన క్రికెటర్‌కేటగిరీలో సునీల్ నరైన్ ఆండ్రీ రస్సెల్, షేన్ వాట్సన్, రషీద్‌ఖాన్‌లు నామినేట్‌కాగా ఆండ్రీ రస్సెల్‌ను అవార్డు వరించింది. ఉత్తమ బౌలర్‌కేటగిరీలో రషీద్‌ఖాన్, జస్ప్రీత్‌బుమ్రా, సునీల్ నరైన్; యుజ్వేంద్రచాహల్‌లు నామినేట్‌కాగా బుమ్రా విజేతగా నిలిచాడు. ఇక ఐపిఎల్ సీజన్‌లో ఉత్తమప్రదర్శన కేటగిరతలో సునీల్‌నరైన్ 2012లోను, రషీద్‌ఖాన్ 2018లోను, జోఫ్రా ఆర్చర్ 2020లోను, యుజ్వేంద్రచాహల్ 2022లోను నామినేట్‌కాగా చాహల్‌ను ఈ అవార్డువరించింది.

# శుభ్‌మన్ ఇన్.. రాహుల్ ఔట్!


## కెఎస్ భరత్ డౌట్! ఆసీస్‌తో మూడో టెస్ట్ ఆడే భారత జట్టు

**హైదరాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో రసవత్తరపోరుకు సిద్ధమవుతోంది. వరుసగా రెండు టెస్టుల్లో గెలిచి 2,0తో ఆధిక్యంలో నిలిచిన టీమిండియా డబ్ల్యూటిసి ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. మార్చి 1న ఇండోర్ వేదికగా ప్రారంభమయ్యే మూడో టెస్ట్‌లోనూ గెలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు భారత్ చేతిలో ఘోర పరాజయాలు చూసిన ఆసీస్ విజయం కోసం తండ్లాడుతోంది. భారత స్పిన్‌ను సమర్ధవంగా ఎదుర్కొనడంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. రెండు టెస్ట్‌ల్లో జరిగిన తప్పులపై రివ్యూ చేస్తున్న ఆసీస్ మేనేజ్‌మెంట్ ఇండోర్‌లో ఇండియాకు షాకివ్వాలనుకుంటోంది.



# మూడో టెస్టులో రాహుల్‌కు నో ఛాన్స్

## తేల్చేసిన మాజీ లెజెండ్!



**ముంబయి:** ఆసీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో కెఎల్ రాహుల్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. అతని బ్యాటింగ్ చూసిన వాళ్లంతా విమర్శలు చేస్తున్నారు. అతన్ని జట్టులో నుంచి తొలగించి ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఇవ్వాలని అంటున్నారు. అయితే రాహుల్ ఈ జట్టులో వైస్ కెప్టెన్ కావడంతో అతన్ని తొలగించడం అసాధ్యంగా కనిపించింది. ఇప్పుడు సెలెక్టర్లు కూడా చివరి రెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో అతన్ని వైస్ కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించారు. దీంతో ఈ చర్చ మరింత జోరుగా కొనసాగుతోంది. కెఎల్ రాహుల్ విషయంపై టీమిండియా మాజీ లెజెండ్ హర్భజన్‌సింగ్ తన అభిప్రాయం వెల్లడించారు. ఆసీస్‌తో జరిగే మూడో వన్డేలో రాహుల్ దాదాపుగా ఆడడని తేల్చేశాడు. ఇప్పుడు అతను వైస్ కెప్టెన్ కూడా కాదు కదా. జట్టు ప్రకటన సమయంలో రాహుల్‌ను వైస్‌కెప్టెన్‌గా ప్రకటించలేదు. దీనికి కారణం నాకు కనిపిస్తోంది ఒకటే తర్వాతి మ్యాచ్‌లో గిల్‌ను ఆడించడానికి. వన్డేలు, టీ20లు అన్నింట్లో గిల్ తన ఫామ్ చూపించుకున్నాడు. తన సత్తాతో గిల్ ఇప్పుడు సూపర్ హీరో అయిపోయాడు. అందుకైనా అతనికి అవకాశం ఇస్తారని నేను అనుకుంటున్నా అని భజ్జీ తేల్చేశాడు. ఇక రాహుల్ విషయానికొస్తే ఢిల్లీలో రెండో ఇన్నింగ్స్‌లో అతను అవుటైన తీరు చూస్తుంటే కాలం కూడా అతనికి అనుకూలంగా లేదని స్పష్టం అవుతోందని భజ్జీ చెప్పాడు. రాహుల్ మంచి క్వాలిటీ ఆటగాడని, ఒక గొప్ప ఆటగాడని ఒప్పుకున్న భజ్జీ కానీ రాహుల్ గణాంకాలు ఇంకా మెరుగ్గా ఉంటే బాగుండేదన్నాడు. అలాగే రాహుల్ కొంత కాలం అంతర్జాతీయ మ్యాచులకు దూరంగా ఉండాలని, దేశవాళీలు ఆడి తన ఆటకు మెరుగులు దిద్దుకోవాలని భజ్జీ సూచించాడు. అదే సమయంలో రాహుల్ చాల సత్తా ఉన్న ఆటగాడని, ప్రపంచ క్రికెట్‌లోని టాప్ బ్యాటర్లలో ఒకడని కొనియాడారు. అయితే ప్రస్తుతం అతనికి కొంత సమయం కావాలని చెప్పాడు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ బ్యాటర్లలో రాహుల్ ఒకడని నేను నమ్ముతా. అందుకే చెప్తున్నా రాహుల్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకుని దేశవాళీలు ఆడితే మంచిది. ఆ మ్యాచుల్లో రాణించి మళ్లీ కాన్ఫిడెన్స్ పొందిన తర్వాత అతన్ని మళ్లీ తీసుకోవాలి. అతనో క్వాలిటీ ప్లేయర్ అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు అని భజ్జీ తేల్చేశాడు.



## సిరీస్‌మధ్యలోనే స్వదేశానికి ఆసీస్‌కెప్టెన్

**న్యూఢిల్లీ:** భారత పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ అత్యవసరంగా స్వదేశానికి బయలుదేరి వెళ్లాడు. కుటుంబసభ్యుల అనారోగ్యం కారణంగానే కమిన్స్ స్వదేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారమే సిడ్నీ బయలుదేరి వెళ్లిన కమిన్స్ మూడోటెస్టు ప్రారంభంలోగా భారత్ వచ్చే అవకాశం ఉంది. సిడ్నీలో ఉన్నప్పటికీ కమిన్స్ ఆటగాళ్లతో టచ్‌లో ఉంటాడని, ఇండో టెస్టుకోసం ప్లానింగ్‌లోనూ భాగంగా ఉంటాడని ఆసీస్‌కోచ్‌మెక్ డొనాల్డ్ తెలిపాడు. మరోవైపు పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయంకారణంగా భారతపర్యటనకు దూరం అయ్యాడు. హేజిల్‌వుడ్ కూడా రీహాబిలిటేషన్‌కోసం ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లాడని ఆ జట్టుకోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. హేజిల్‌వుడ్ ఇటీవల శిక్షణ సెషన్‌లో పాల్గొన్నా తొలిరెండు టెస్టుల్లో ఆడలేదు. ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్, మిచెల్‌స్టార్క్ ఆస్ట్రేలియా జట్టులోచేరే అవకాశం ఉంది. మూడో టెస్టునాటిక ఇగ్రీన్ నూరుశాతం ఫిట్‌నెస్ సాధిస్తాడని కోచ్‌తెలిపాడు. గ్రీన్, స్టార్క్ ఇద్దరి వేలికీ గాయాలైన సంగతి తెలిసిందే. ఒక వేళ కమిన్స్ మూడో టెస్టు ప్రారంభంలోగా భారత్ తిరిగి రాకపోతే వైస్‌కెప్టెన్ స్టీవ్‌స్మిత్ జట్టును నడిపే ఛాన్స్ ఉంది. కమిన్స్ కెప్టెన్సీ చేపట్టాక అందుబాటులోలేని రెండు సందర్భాల్లో స్మిత్ జట్టుకు నాయకత్వం వహించాడు. భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు ఇండోర్ వేదికగా మార్చి ఒకటిన ప్రారంభం అవుతుంది.

# రొనాల్డో సీక్రెట్స్ బయటపెట్టిన జోస్ బ్లీసా



**న్యూఢిల్లీ:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోకు అభిమాన గణం ఎక్కువే. ఆరడుగుల అందగాడు ఏం తింటాడు, ఫిట్‌నెస్ ఎలా మెయింటెన్ చేస్తున్నడన్న సీక్రెట్స్ తెలుసుకోవాలని అతన్ని ప్రేమించే అభిమానులకు కుతూహలం ఉండటం సహజం. అంతేకాదు మ్యాచ్‌లో కనిపించిన ప్రతిసారి రొనాల్డో చేతులకు రెండు రింగులు కనిపిస్తాయి. అందులో ఒకటి ఫిట్‌నెస్ రింగ్ అయితే మరొకటి బ్రేస్‌లెట్. బ్రేస్‌లెట్ అనేది తన పర్సనల్ కాబట్టి దాని గురించి మాట్లాడుకోనవసరంలేదు. కానీ రొనాల్డో ఫుట్ సీక్రెట్ ఏంటి, ఫిట్‌నెస్ రింగ్ ఎందుకు ధరించాడనే దానిని ఒక వ్యక్తి బట్టబయలు చేశాడు. ఆ వ్యక్తి ఎవరో కాదు ప్రస్తుతం రొనాల్డో ప్రాతినిథ్యం వహిస్తున్న అల్ నసర్ క్లబ్ న్యూట్రిషనిస్ట్ జోస్ బ్లీసా. ఒక ఇంటర్వ్యూలో రొనాల్డో ఫుట్ సీక్రెట్స్‌తో పాటు అతని ఫిట్‌నెస్ రింగ్ రహస్యాన్ని పంచుకున్నాడు. రొనాల్డో తన ఫుడ్‌లో కొవ్వు తక్కువగా ఉండే పదార్థాలకు ఎక్కువ చోటిస్తాడు. అతను పాటించే స్ట్రిక్ట్ డైట్ ఫిట్‌గా ఉంచేందుకు దోహదపడుతుంది. తినే ఆహారాన్ని బట్టి ఆ రోజు ఎన్ని కేలరీలు కరిగించాలనేది రొనాల్డో ముందుగానే నిర్ణయించుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే తనను తాను ప్రిపేర్ చేసుకుంటాడు. ప్రస్తుతం రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నసర్ క్లబ్‌లోని ఆటగాళ్లంతా రొనాల్డో కఠినమైన డైట్‌ను ఫాలో అవుతున్నారు. దీనివల్ల ఆటగాళ్లలో 90 శాతం మార్పు కనిపిస్తోంది. కొవ్వు తక్కువున్న పదార్థాలను తీసుకుంటూ ఆటగాళ్లు గంటల తరబడి ఎక్సర్‌సైజులు చేస్తూ తమ ఫిట్‌నెస్‌ను రోజురోజుకు మరింత మెరుగుపరుచుకుంటున్నారు. ఇక రొనాల్డో చేతులకు రెండు రింగులు ఉంటాయి. ఒకటి బ్రేస్‌లెట్, మరొకటి ఫిట్‌నెస్ రింగ్. ఈ ఫిట్‌నెస్ రింగ్ రొనాల్డో ఎంతసేపు నిద్రపోతున్నాడు. ఎంతసేపు ఫిజికల్ యాక్టివిటీస్‌లో చురుగ్గా ఉన్నాడనేది లెక్కిస్తుంది. అతను పడుకున్నా, కదలికలు ఉన్నా ఫిట్‌నెస్ రింగ్ పని చేస్తూనే ఉంటుంది. అంతేకాదు హార్ట్‌బీట్‌తోపాటు శ్వాసరేటును, శరీర ఉష్ణోగ్రతను, కదలికలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. ఇక బ్రేస్‌లెట్ అతని పర్సనల్ విషయం. దాని గురించి ఆరా తీయలేదు. ఇక రొనాల్డో గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. పోర్చుగల్ జట్టును విజేతగా నిలపడంలో విఫలమైన రొనాల్డో కేవలం ఒకే ఒక్క గోల్ కొట్టి దారుణ ప్రదర్శన చేశాడు. ఆటుపై మాంచెస్టర్ యునైటెడ్ క్లబ్‌తో జరిగిన వివాదం తెగదెంపులకు దారి తీసింది. అయితే రొనాల్డో క్రేజ్ మాత్రం ఏం తగ్గలేదు. అల్‌నసర్ ఫుట్‌బాల్ క్లబ్‌తో రొనాల్డో రెండేళ్ల కాలానికి భారీ ఒప్పందం చేసుకున్నాడు.

# భారత్‌లో మెరుగైన మొబైల్ స్పీడ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశంలో 5జి సేవలు విస్తృతం కావడంతో మొబైల్ స్పీడ్‌లో భారత్ మెరుగుపడింది. ప్రపంచవ్యాప్తంగా సగటు మొబైల్ వేగంలో మన దేశం జనవరిలో 10 స్థానాలు ఎగబాకింది. డిసెంబర్‌లో 79వ స్థానంలో ఉన్న భారత్ జనవరిలో 69వ స్థానానికి చేరుకున్నట్లు ఊక్లా నివేదిక పేర్కొంది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ స్పీడ్‌లోనూ భారత్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. డిసెంబర్‌లో 81వ స్థానంలో ఉండగా, జనవరిలో 79వ స్థానానికి చేరుకుందని నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్, కనెక్టివిటీ ఇన్‌సైట్స్ ప్రొవైడర్ ఊక్లా నివేదించింది. ఫిక్స్‌డ్ మొబైల్ స్పీడ్ సగటు డిసెంబర్‌లో 49.14 ఎంబిపిఎస్ ఉండగా జనవరిలో 50.02 ఎంబిపిఎస్‌కి స్వల్పంగా పెరిగింది. కాగా ఓవరాల్ మొబైల్ స్పీడ్ సగటులో భారత్ నవంబర్‌లో 105వ స్థానంలో ఉండేది. ఈ ఓవరాల్ మొబైల్ స్పీడ్ సగటు గత డిసెంబర్‌లో 25.29 ఎంబిపిఎస్ ఉండగా, జనవరిలో 29.85 ఎంబిపిఎస్‌కు మెరుగుపడింది. జనవరి స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచ ఓవరాల్ సగటు మొబైల్ స్పీడ్ చార్ట్‌లో యుఎఇ అగ్రస్థానంలో ఉంది. ఇదే సమయంలో పపువా న్యూగినియా ర్యాంకు ఏకంగా 24 స్థానాలు మెరుగుపడడం విశేషం. ఇక ఫిక్స్‌డ్ మొబైల్ స్పీడ్ సగటులో సింగపూర్ మొదటిస్థానంలో ఉండగా సైప్రస్ 20 స్థానాలను మెరుగుపరుచుకుంది.



# అదానీకి రుణాలు కొనసాగుతాయి: బిఒబి చీఫ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ సంస్థ నివేదిక అనంతరం అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లకు గట్టి షాక్ తగిలింది. స్టాక్ మార్కెట్లలో ఆ గ్రూప్ షేర్లు పేక మేడల్లా కుప్పకూలాయి. ఇప్పటికే స్టాక్ మార్కెట్లో ఆ కంపెనీల షేర్లు ఒడుదుడుకులకు లోనవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూపునకు రుణాలు ఇచ్చిన బ్యాంకుల గురించీ చర్చ జరిగింది ఏయే బ్యాంకు ఆ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ బయటపెట్టాయి.



ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్‌నకు రుణాలు కొనసాగుతాయంటూ బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజర్ డైరెక్టర్ సంజీవ్ చద్దా అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇచ్చే అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పూచీకత్తు ప్రమాణాలు సక్రమంగా పాటిస్తే రుణాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అదానీ గ్రూప్ షేర్లలో ఒడుదుడుకులను తాను పట్టించుకోనని పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ మాత్రం వెల్లడించలేదు. ముంబైలోని అతిపెద్ద మురికివాడ అయిన ధారావి పునరుద్ధరణ ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం విదితమే. రూ.5వేల కోట్లకు ఈ ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ దక్కించుకుంది. ఈ ప్రాజెక్టు కోసం అదానీ గ్రూప్‌నకు బ్యాంకు ఆఫ్ బరోడా రుణం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోందని చద్దా తెలిపారు. కొన్ని పరిమితులకు లోబడే రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. హిండెన్‌బెర్గ్ షాక్‌తో ఇప్పటికే 500 మిలియన్ డాలర్ల రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అదానీ గ్రూప్ సిద్ధమైన వేళ చద్దా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ప్రపంచ కుబేరుల్లో టాప్-3కి చేరిన గౌతమ్ అదానీ సంపద భారీగా క్షీణించింది. ఓ నెల క్రితం 120 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్న అదానీ సంపద విలువ ఇప్పుడు 50 బిలియన్ డాలర్ల దిగువకు చేరింది. దీంతో ఈ సూచీలో 25వ స్థానానికి చేరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 83.6 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు.

# వాణిజ్యం

## పాక్‌లో ఆటోమొబైల్ పరిశ్రమలు మూసివేత!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 20:** ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతుండగా, ఇప్పుడు పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి. దీంతో వేలమంది ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ముడి పదార్థాలు దిగుమతి చేసుకోలేక పలు కంపెనీలు ఇప్పటికే పాకిస్థాన్‌లో కార్యకలాపాలు నిలిపివేశాయి. సుజుకీ మోటార్ కార్పొరేషన్ మరికొన్ని రోజుల పాటు కార్యకలాపాలు నిలిపివేస్తున్నటు ప్రకటించింది. తాజాగా టైర్లు, ట్యూబ్‌లు తయారు చేసే ఘంధారా టైర్, రబ్బర్ కంపెనీ తమ ప్లాంట్‌ను మూసివేస్తున్నట్లు చెప్పింది. ముడిసరుకు దిగుమతికి ఇబ్బందులు, వాణిజ్య బ్యాంకుల నుంచి కన్‌సైట్‌మెంట్ క్లియరెన్స్



పొందడానికి అడ్డంకులు ఎదురవుతున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ రెండు కంపెనీలు కేవలం ఉదాహరణలే. ఫెర్టిలైజర్స్, స్టీల్, టెక్స్‌టైల్స్ రంగాలకు చెందిన అనేక పరిశ్రమలు పాకిస్థాన్‌లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. పాకిస్థాన్ విదేశీ కరెన్సీ నిల్వలు 3.19 బిలియన్ డాలర్లే ఉండడంతో దిగుమతులకు నిధులు సమకూర్చలేక పోతుంది. నౌకాశ్రయాల్లో వేలాది కంటైనర్ల సరఫరా నిలిచిపోయింది. పరిశ్రమల ఉత్పత్తి ఆగిపోయింది. వేల మంది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. పరిశ్రమలు మూతపడితే నిరుద్యోగం పెరిగి ఆర్థిక వృద్ధిపై మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని పాక్‌నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయిలో పరిశ్రమలు మూతపడడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. సుజుకీతోపాటు హోండామోటార్, టొయోటా మోటార్ కూడా కొద్ది వారాల క్రితమే కార్యకలాపాలు నిలిపివేశాయి. దీంతో పాకిస్థాన్‌లో కార్ల సేల్స్ జనవరిలో 65శాతం క్షీణించాయి.




# వైశ్యాబ్యాంకు వడ్డీరేట్లు పెంపు

**ముంబై, ఫిబ్రవరి 20:** ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంకు (కెవిబి) తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ మొత్తం డిపాజిట్లపై వడ్డీని పెంచామని, సవరించిన రేట్లు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. కెవిబి అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, సాధారణ ఖాతాదారులకు 7 రోజుల నుంచి 6యేళ్ల కాలవ్యవధి కలిగిన డిపాజట్లపై వడ్డీ 4 శాతం నుంచి 6.25 శాతం వరకు లభిస్తుంది. కొన్ని ఎంపిక చేసిన కాలవ్యవధులపై గరిష్టంగా 7.50 శాతం వడ్డీని బ్యాంకు ఇస్తుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాలవ్యవధులపై అదనంగా 0.50 శాతం ఎక్కువ వడ్డీ వర్తిస్తుంది. 7-30 రోజుల డిపాజిట్లపై 4శాతం వడ్డీ, 31-90 రోజులకు 5.25శాతం వడ్డీ, 91-180 రోజులకు 6 శాతం, 181-270 రోజులకు 6.25 శాతం, 271 రోజుల నుంచి యేడాది డిపాజిట్లపై 6.50శాతం, యేడాది నుంచి 443 రోజుల డిపాజిట్లపై 7శాతం వడ్డీని బ్యాంకు ఇస్తుంది. అత్యధికంగా 444 రోజుల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లకు 7.50శాతం వడ్డీ ఇవ్వనుంది. 445-554 రోజుల డిపాజిట్లకు 7శాతం, 555 రోజుల డిపాజిట్లకు 7.25శాతం, 556 రోజుల నుంచి 3యేళ్లకు 7శాతం, 3-6 యేళ్లకు 6.25శాతం వడ్డీని బ్యాంకు ఇవ్వనుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలోనే నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో కొనసాగిన సూచీలు, మధ్యాహ్నం కాస్త నష్టాల నుంచి కోలుకున్నప్పటికీ, ప్రధాన సూచీలు కీలక మద్దతు స్థాయిలకు దిగువనే ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీరేట్లు పెంచుతుందన్న భయాలు ఇన్వెస్టర్ల అప్రమత్తతకు కారణమయ్యాయి. దీంతోదేశీయంగా ఆటో, ఐటిరంగాలు మినహా మిగిలిన రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు నేలచూపులు చూశాయి. సోమవారం చివరికి సెన్సెక్స్ 311 పాయింట్లు క్షీణించి 60,692 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 100 పాయింట్లు క్షీణించి 17,845పాయింట్ల వద్ద ముగిసింది. దివీస్ ల్యాబ్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా, హిండాల్కో, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, బిపిసిఎల్, బ్రిటానియా, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకుయుపిఎల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆటో, ఐటి షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9పైసలు పుంజుకొని రూ.82.73గా ఉంది.



# ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు షాక్..

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 20:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల మాతృసంస్థ మెటా సంచనల నిర్ణయంతో ముందుకు వచ్చింది. ట్విట్టర్ మాదిరిగానో ప్రీమియం వెరిఫికేషన్ సేవను ప్రకటించింది. సోషల్ మీడియా దిగ్గజం ప్రీమియం సేవలను ప్రారంభించడంతో ఇకపై యూజర్లకు భారం పెరగనుందని తెలుస్తోంది. అయితే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు బ్లూ టిక్ వెరిఫైడ్ అకౌంట్ పొందాలంటు ఇంటర్నెట్ బ్రౌజర్ యూజర్లు 11.99 డాలర్లు అంటే రూ.993 చెల్లించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఐఒఎస్ యూజర్ల కోసం రుసుము 14.99 డాలర్లు అంటే రూ.1,241గా మెటా నిర్ణయించింది. మెటా తన ప్రీమియం వెరిఫికేషన్ సేవలను ప్రస్తుతం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో అందుబాటులోకి తెచ్చింది. త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో ఈ సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ నుంచి దీనికి సంబంధించి ఇప్పటికే ఒక సందేశం వెలువడింది. మైక్రో-బ్లాగింగ్ ప్లాట్ ఫామ్ ట్విట్టర్ ఇప్పటికే రెవెన్యూ పెంచుకునేందుకు సబ్‌స్క్రిప్షన్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. క్రియేటర్లు, బిజినెస్‌లు, దాని కమ్యూనిటీతో సహా ప్రతి ఒక్కరి కోసం విలువైన సబ్‌స్క్రిప్షన్‌ను రూపొందించాలనుకుంటున్నట్లు మెటా పేర్కొంది. పాత పద్ధతి ద్వారా ధృవీకరించబడిన వినియోగ దారులు వారి బ్యాడ్జ్‌ని కలిగి ఉంటారని మెటా స్పష్టం చేసింది. ఈ వారం మెటా వెరిఫైడ్‌ని ప్రారంభించింది. ఇందుకోసం స్థానిక ప్రభుత్వ ఐడితో యూజర్లు తమ ఖాతాను ధృవీకరించుకునేందుకు వెసులుబాటు కల్పించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14